**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** కాళహస్తీశ్వరాల యంలోని చెంగల్వరాయస్వామి ఆలయం,విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడి కృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి చిలుక వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా రాజేష్ గురుకుల్, సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు. ఆదివారం రాత్రి తెప్పోత్సవానికి తీర్చి దిద్దిన శూలం అలంకారంలో తీర్చిదిద్దారు.ఉదయం ఆలయంలోని అలంకారమండపంలో స్వామిఅమ్మవార్లను చక్కగా అలంకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరై హారతులివ్వగా ఉత్సవమూర్తులను బోయిలు మో సుకొని వచ్చి వాహనాల మండపంవద్ద చిలుక వాహనంపై స్వామిఅమ్మవార్ల ప్రతిష్టించారు. ఆలయాధికారి దఫేదార్ వెంటరాగా ఉత్సవం మేళ తాళాలతో ముందుకు సాగింది. శుక్రవారం కావటంతో స్థానిక భక్తులతోపాటు తమిళనాడు, కర్ణాట కలనుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. ఉత్స వం తేరువీధి, నెహ్రూ వీధి, సినిమావీధి, బా బు అగ్రహారం, నగరి వీధి,బజారువీధుల మీదుగాసాగిఆలయా నికి చేరింది. బిక్షాల గాలిగోపురం వద్ద నాయీ బ్రాహ్మణుల సంగీత నీరాజనం భక్తుల్ని అకట్టుకుంది.

## మాజీ మంత్రి శిద్దాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 'బాలినేని'



**ఒంగోలు, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మం త్రి, వైకాపానేత శిద్ధా రాఘవరావును మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శుక్రవారం శిద్ధా నివాసానికి వచ్చిన బాలినేని ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిద్ధా పుష్పగుచ్ఛంతో బాలినేనికి స్వాగతం పలికారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకే వెంకటరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, మార్కాపురం మునిసిపల్ ఛైర్మన్ చిల్లంచెర్ల బాల మురళీ కృష్ణ, డిప్యూటీ మేయర్ వేమూరి శ్రీనివాసరావు, తాత ప్రసాద్, గొర్రెపాటి శ్రీనివాసరావు, కటారి శంకర్, కార్పొరేటర్ ఆదిపూడి శాండిల్య, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.


రేఖా నెం.282/2023, జి1 dt.26-07-2023 కలక్టరు వారి కార్యాలయం, శ్రీకాకుళం

**ఫారమ్ నెం. VII**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములను ప్రజా ప్రయోజనమునకై అనగా శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరా నిమిత్తం పైప్ లైన్ వేయుటకు కొరకు (వాటర్ గ్రీడ్ ప్రోజెక్టు) బాలిగాం గ్రామము, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా లోని ఎ.0.12 సెంట్లు భూమి కావలయునని భావించినందున, 2013వ సంవత్సరము 30 వ చట్టంలో 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట శ్రీకాకుళం జిల్లా కలక్టరు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు కార్యానిర్వాహక ఇంజినీరు, స్పేషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్, శ్రీకాకుళం వారు రిక్విజిషన్ యిచ్చియున్నారు మరియు అవసరమైనటువంటి నిధులను నష్టపరిహారము నిమిత్తము జమచేసియున్నారు. 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ రూఢి ప్రకటన చేయబడినది. (సెంట్రల్ ఎక్టు.30 ఆఫ్ 2013).

**రూఢీ ప్రకటన**

శ్రీకాకుళం జిల్లా కలక్టరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి (సెంట్రల్ ఎక్టు.30 ఆఫ్ 2013) ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం ఎ.0.12 సెంట్లు లను ప్రజా ప్రయోజనమునకై అనగా శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరా నిమిత్తం పైప్ లైన్ వేయుటకు కొరకు (వాటర్ గ్రీడ్ ప్రోజెక్టు).

ఆ భూమి ప్లాను ప్రత్యేక ఉప కలెక్టరు, భూసేకరణ వంశధార ప్రోజెక్టు, యూనిట్-4 వారి కార్యాలయం, శ్రీకాకుళం నందు ఉంచడమైనది. దానిని కార్యాలయపు పనిదినములలో పని వేళలయందు ఏ సమయమునందు అయినను తనిఖీ చేసుకొనవచ్చును.

**షెడ్యూల్**

జిల్లా : శ్రీకాకుళం మండలం : మందస గ్రామం : బాలిగాం

| క్రమ సంఖ్యా | సర్వే నెం./ సబ్.డి.నెం. | వర్గీకరణ | మొత్తం విస్తీర్ణం ఎకరాలలో | భూసేకరణ కొరకుతీసు కొన్న విస్తీర్ణం ఎకరాలలో | సంబంధిత ఆసామీ పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉత్తరం | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు మరియు ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 33-1ఎ2 | పల్లం | 0.13 | 0.02 | మార్పు భారతమ్మ భర్త భుజంగరావు | 2ఎ1 | 66 | 29 | 1ఎ2 | |
| 2 | 33-3ఎ2 | పల్లం | 0.25 | 0.03 | మార్పు భారతమ్మ భర్త భుజంగరావు | 100 | 278 | 3ఎ1 | 53 | |
| 3 | 65-2ఎ2 | పల్లం | 0.22 | 0.02 | గున్న బాబూరావు తండ్రి లేటు వరధరాజులు | 2ఎ1 | 72 | 71 | 2బి | |
| 4 | 66-11ఎ2 | పల్లం | 0.17 | 0.01 | గున్న చిన్న క్రిష్ణ తండ్రి లేటు వరధరాజులు | 11ఎ1 | 11బి | 12ఎ1 | 63 | |
| 5 | 66-12ఎ2 | పల్లం | 0.18 | 0.01 | గున్న బాబూరావు తండ్రి లేటు వరధరాజులు | 11ఎ2 | 12ఎ1 | 11ఎ1 | 11బి | |
| 6 | 71-3ఎ2 | పల్లం | 0.65 | 0.03 | గున్న బాబూరావు తండ్రి లేటు వరధరాజులు, గున్న రమేష్ తండ్రి లేటు వరధరాజులు | 65 | 3సి | 3ఎ1 | 3బి | |
| మొత్తం | | | | 0.12 | | | | | | |

సం/- శ్రీకేష్ బి.లాఠకర్, ఐ.ఏ.యస్.
జిల్లా కలెక్టర్ శ్రీకాకుళం



**SRIKAKULAM MUNICIPAL CORPORATION**

IFB Number/Tender Notice Number: 113/SMC/2023-24/Dt: 11-08-2023

| | |
|---|---|
| Download Start Date & time | 11/08/2023 11:30 AM |
| Bid Submission closing Date & time | 28/08/2023 04:30 PM |

Visit - www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner,
Srikakulam Municipal Corporation

12-8Pg4 :Layout 1 1/1/02 6:35 AM Page 1



వార్త

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.

-లాంగ్‌ఫెలో

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

'అవినీతి అధికారులను వదిలిపెట్టం, ఎంతటి వారైనా కఠిన శిక్షల నుంచి తప్పించుకోలేరు, అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడమే మా ధ్యేయం' అంటూ ఎన్నిరకాలుగా అభినయాలతో చెప్పొచ్చో అన్నిరకాలుగా విన్యాసాలు చేయడం పాలకులకు అలవాటుగా మారిపోయింది. ఇప్పటి ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు మాత్రమే అలా మాట్లాడుతున్నారని చెప్పడం లేదు. ఏనాటి నుంచో మాటల హెచ్చరికలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు, మంత్రులు అవినీతిపై తిరుగులేని పోరాటం చేస్తున్నట్లు ఉక్కుపాదంతో అణచివేస్తున్న ఉత్తరకుమార ప్రగల్భాలు పలికిన వారే. వారు ఎంతగా అరచి గీపెడుతున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో అవినీతి దేశవ్యాప్తంగా అంతగా పెరిగిపోతున్నది. ఎక్కడ అభివృద్ధి ఉంటుందో అక్కడ అవినీతి ఉంటుంది. ఈ రెండింటికి అవినాభావ సంబంధంఉంది. కానీ అభివృద్ధి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంది. అందుకే అవినీతిని నియంత్రించకుండా అభివృద్ధిని సాధించడం పూర్తిగా ఆశించిన ఫలితాలు రావనేది జగమెరిగిన సత్యాలు. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలతో పథకాలు, ప్రాజెక్టులు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేకొద్దీ ఇందుగలడు అందు లేడని సందేహం వలదు చక్రి సర్వోపగతుండు ఎందెందు వెతికి చూసినా అందందెగలడన్నట్లు సర్వాంతరయామిగా విస్తరించిపోతున్నది. పాలకుల్లో రోజురోజుకు పెరిగిపోతున్న ఆశ్రితపక్షపాతం, అసమర్థత, నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. నిత్యం లక్ష్మిప్రసన్నంతో కళకళలాడే కొన్ని ప్రభుత్వ విభాగాల్లో కొందరు బాహాటంగా డిమాండ్ చేసి వసూలు చేసుకుంటున్నారు. పబ్లిక్‌గా జరుగుతున్న ఈదోపిడీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఇది శృతిమించిపోతున్నది. దేనికైనా హద్దుఅదుపు ఉండాలి. దారులుకొట్టి బతికే బంధిపోట్లు సైతం దోపిడీ తర్వాత దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. కొందరు అవినీతి అధికారులు ఆ వ్యవధి కూడా ఇవ్వడం లేదు. అయితే అవినీతిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం లేదని చెప్పడంలేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేస్తున్నారు. దాడులు చేయిస్తున్నారు. అరెస్టులు చేయించి జైళ్లకు పంపుతున్నారు. కొద్దోగొప్పో శిక్షలు వేయించగలుగుతున్నారు. శిక్షలశాతం ఇటీవల కాలం కొంత పెరిగినా అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. చార్జ్‌షీట్లు వేయడంలో ఏళ్లతరబడి జాప్యం కొన్ని కేసుల్లో అనుమతులు రాకపోవడం, మరికొన్ని కేసులను ఉపసంహరించడంతో ఎసిబి అంటే అవినీతి అధికారుల్లో భయభక్తులు సన్నగిల్లాయి. రాజకీయ అండ ఉంటే తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమా అంతకంతకు పెరుగుతుండడమే అవినీతి విస్తరించడానికి ఒక కారణంగా చెప్పొచ్చు. అవినీతి అధికారులపై ఎక్కడ దాడిచేసినా కోట్లకు కోట్లరూపాయలు ఆదాయానికి మించిన ఆస్తులు పట్టుబడుతున్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు విభాగంలో పనిచేస్తున్న నాలుగోతరగతి ఉద్యోగిపై దాడిచేస్తే వందకోట్ల రూపాయలకుపైగా ఆస్తులు పట్టుబడ్డాయి. అవినీతి రకరకాలుగా ఉంటుంది. ఇచ్చేవారికి, తీసుకునేవారికి తప్పమూడోవారికి తెలిసే అవకాశం లేదు. అంతా రహస్యంగానే జరుగుతాయి. వాటిని కూడా ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకోగలుగుతున్నారు. మరో అవినీతి ఉంది. పబ్లిక్‌గా అందరూ చూస్తుండగాడిమాండ్ చేసి వసూలు చేసుకునేది. దీనివల్లనే ప్రభుత్వానికి ఎక్కువ అప్రతిష్టవస్తున్నది. కొన్ని ఎమ్మార్వో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, రవాణాశాఖ, పోలీసు శాఖ ఇలా ప్రజలకు నిత్యం అవసరమయ్యే ప్రభుత్వ విభాగాల్లో ఈ అవినీతి పెరిగితే ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి. దీనిని ఎంతో లోతుగా దర్యాప్తు చేసి వలపన్ని పట్టుకోవాల్సిన అవసరం లేదు. ఒక్కొక్కపనికి ఒక్కొక్క రేటు పెట్టి వసూలు చేసుకుంటున్నారు. దీనిని పట్టుకోవడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అయినా దీనిని కూడా నియంత్రించలేకపోతున్నారు. దీనికితోడు దర్యాప్తు ఏజెన్సీలపై రాజకీయ జోక్యం బాగా పెరిగిపోయింది. ఎవరి ఇళ్లపై దాడులు చేయాలి? ఎవరి మీద కేసులు పెట్టాలి? తదితర విషయాలు కొన్ని సందర్భాల్లో రాజకీయ నేతలే నిర్దేశించే పరిస్థితులు దాపురించాయి. చివరకు అటు సిబిఐ కానీ, ఇటు ఎసిబికానీ రాజకీయ నాయకుల కనుసన్నల్లో పెరిగే జాబితాలో చేరిపోయాయనే విమర్శను కొట్టివేయలేం. కొన్ని రాష్ట్రాల్లో ఎవరైనా అధికారులు చిత్తశుద్ధితో నెలలతరబడి పరిశోధించి అవినీతికి పాల్పడే అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నా కోట్లాది రూపాయల అక్రమార్జితులపై దాడులుచేసి బయటకు తీసినా ఒక్క కలంపోటుతో కేసును ఉపసంహరిస్తున్నారు. ఇందుకు తాము ఎంతడబ్బు ఖర్చుచేసింది, కేసు విచారణలేకుండా విత్‌డ్రా చేయించుకొని గట్టెక్కినవారు కథలు కథలుగా చెప్పుకుంటుంటే నిజాయితీపరులైన అధికారులు విస్తుపోతున్నారు. ఆ డబ్బేదో తామే తీసుకుంటే సరిపోయేదనే భావన కొందరి అధికారుల్లో పెరిగిపోతున్నది. ఏదిఏమైనా ఒకనాడు ఎసిబి, సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థల్లో ఉన్న విశ్వాసం రానురాను తగ్గిపోతున్నది. ఎన్నో లక్ష్యాలను ఛేదించిపెద్ద పెద్ద కుంభకోణాలు బయటపెట్టిన సిబిఐ కూడారాజకీయ ఒత్తిడిలకు తలొగ్గుతుందనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతి నిర్మూలన విషయంలో త్రికరణశుద్ధిగా వ్యవహరించాలి. ఈవిభాగాల్లో సమర్థులైన అధికారులను నియమించాలి. అప్పుడే పేదలసంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాలకులు వెచ్చిస్తున్న లక్షలాదికోట్ల ప్రజాధనం ఉపయోగపడుతుంది. కొంతమేరకైనా ఆశించిన ఫలితాలు లభిస్తాయి.

ప్రకృతి వలె మాటలు కూడా మనలోని అంతరాత్మను సగం బహిర్గతపరచి, సగం దాచిపెడతాయి.



టెనిసన్

మాట మానవత్వానికి ప్రతీక, నిశ్శబ్దత దైవత్వానికి సంకేతం.



థామస్ కార్లైల్

# ప్రజావాక్కు

## చట్టాల్లో మార్పులు తేవాలి

రెండువేల పంతొమ్మిది నాటి పరువు నష్టం కేసులో కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుచేస్తూ, ఆయనకు రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తూ గుజరాత్ లోని సూరత్ కోర్టు విధించిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ముదావహం. ఈకేసులో హైకోర్టు తీర్పును తప్పుపట్టడంతోపాటు ఆయన లోక్‌సభ సభ్యత్వం ఆఘమేఘాల మీద రద్దు చేస్తూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ తీసుకున్న నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. కాగా ప్రజాజీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని, వారు మాట్లాడే విధానం వారు ప్రాతినిధ్యం వహించేప్రజలపైనా ప్రభావం చూపుతుందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలునేటి రాజకీయనాయకులకు సరిగ్గా వర్తిస్తాయి. ఈ మధ్యకాలంలోనేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడడం, అభ్యంతకరమైన పదజాలంతో మాటల తూటాలు పేల్చడం సర్వసాధారణమైపోయింది. అంతేకాక కొంతమంది తమ పదజాలంతో ప్రజలలో కుల, మత వైషమ్యాలు పెరిగేలా కూడా చేస్తున్నారు. ఇటువంటి పదజాలాన్ని వాడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు మార్చాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కృత్రిమ మేధస్సును ఆహ్వానిద్దాం

కృత్రిమ మేధ గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దీనివలన విద్య, వైద్యం, ఆరోగ్యం, ఆటోమేషన్, పరిశోధన, రోబోటిక్ సర్జరీ, అంతరిక్ష రంగంలో మానవ తప్పిదాలు తగ్గించడంవంటి లాభాలున్నాయి. ఇందులో ఇది రూపొందించడానికి అధిక ఖర్చు, సృజనాత్మక లోపం, ఒక్కోసారి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం, నిరుద్యోగం పెరగడం, మనిషిని సోమరిగా తయారు చేయడం, నీతి నియమాలు లోపించడం వంటి నష్టాలు కూడాఉన్నాయి. కొత్తలో నష్టాలు చూసి బెదిరిపోవడం ఏ రంగంలోనైనా సహజమే. అందువలన నష్టాలు తగ్గిస్తూ, లాభాలు పొందే విధంగా దేనినైనా మార్చుకోవడం మన చేతిలోనే ఉంటుంది. కావున కృత్రిమ మేధను ఆహ్వానిద్దాం.

-జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## మహిళా రైతులను గుర్తించాలి

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమపథకాలలో మహిళలకుప్రాధాన్యం కల్పించాలి. రుణాలు, వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలు చేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## పేదలకు అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసన సభ ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్నివర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్ని పార్టీల వారు దీన్ని ఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

-మిథునం, హైదరాబాద్

## ప్రజాదరణ ఉంటే చాలు

ఇందిరాగాంధీ విధానాలను వ్యతిరేకించి అప్పట్లో ఎంతో మంది నాయకులు పార్టీని వీడిపోయారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సార్లు చీలి పోయింది. దాన్నుంచి మరెన్నో కాంగ్రెస్ పార్టీలు పుట్టుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీరామారావు చంద్రబాబు హయాంలో కూడా ఇలానే జరిగింది. కాంగ్రెస్ పార్టీలోనే తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలను, ఆటుపోట్లను, ఒడిదుడుకులను ఎదుర్కొంది. పరాజయాలను చవిచూసింది. అయినా తన ఉనికిని కోల్పోలేదు. అలానే ఉంది. ఈరెండు పార్టీలే కాదు ప్రజాదరణ ఉన్న ఏ రాజకీయ పార్టీ అయినా ఎంత కాలమైనా అలాగే ఉంటాయి. ఎంత మంది నాయకులు పోయినా ఇలాంటి పార్టీలకు నష్టం జరగదు.

-ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

## ఎరువులపై సబ్సిడీ పెంచాలి

పోషక విలువలు గల ఎరువులపై ఇస్తున సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట ఆశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయం వలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు, వర్షాభావ పరిస్థితుల వలనరైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడంవల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇసిని ఉత్సవ విగ్రహం చేయొద్దు!

**ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లుపట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. కేంద్ర పెద్దలు కూడా మనసుపెట్టి ఆలోచించాలి. రేపు ఈ ప్రభుత్వం ఉండొచ్చు, ఉండకపోవచ్చు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదులుగా కేంద్రమంత్రిని నియమించే ఆలోచన ఏమాత్రం సమంజసంకాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన పాత్ర పోషించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన గురుతర బాధ్యత మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌పై ఉంచారు. అలాంటి ఎన్నికల కమిషన్(ఇసి)ను నిర్వీర్యం చేసేందుకు ఒకవ్యూహం ప్రకారం ప్రయత్నాలు ఏనాటినుంచో జరుగుతున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు ఇసి తమ చెప్పుచేతల్లో పనిచేసే విధంగా ఉండాలనే ధ్యేయంతో ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉన్నారు. అందుకే చాలా కాలంపాటు అసలు ఎన్నికల కమిషన్ ఉనికినే ప్రజలు గుర్తించలేదని చెప్పొచ్చు. మధ్యలో కొంతకాలం పాటు ఇసికి ఎక్కడలేని ప్రాధాన్యత లభించింది. ఆ తర్వాత రానురాను క్రమేపీ తగ్గుతూ వస్తున్నది. ఇప్పుడు తాజాగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుతో మరింత దిగజారుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సిఇసి) ఎన్నికల కమిషనర్ (ఇసి) నియామకాల ఎంపిక కమిటీలో భారత న్యాయమూర్తి (సిజెఐ) స్థానంలో కేంద్రమంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ బిల్లును రాజ్యసభలో గురువారం కేంద్ర పెద్దలు ప్రవేశపెట్టారు. ఎన్నికల సంఘం నియామకాల్లో ప్రభుత్వ జోక్యం, పెత్తనాన్ని పెంచి ఇసిని కీలుబొమ్మలా చేసేందుకు ఈ బిల్లును తెచ్చారనే విమర్శలను కొట్టివేయలేం. ఎన్నికల కమిషనర్ల నియామకాల్లో పార్లమెంటు చట్టం చేసేవరకు ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్షనేత, సిజెఐ కలిసి ఈ నియామకాలు చేయాలని సుప్రీంకోర్టు మొన్న మార్చిలో తీర్పుఇచ్చింది. ఈ తీర్పు రాక ముందు ఈ నియామకాలను కేంద్ర ప్రభుత్వం సిఫారసు మేరకు రాష్ట్రపతి చేసేవారు. న్యాయశాఖ మంత్రి ప్రవేశపెట్టిన ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, షరతులు పదవీకాలం బిల్లు -2023' ప్రకారం కమిటీకి ప్రధాని నేతృత్వంలో సంఘం ఏర్పాటవుతుంది. దీనిలో లోక్‌సభ విపక్ష నేత, ప్రధాని నియమించే ఒక కేబినెట్ మంత్రి సభ్యులుగా ఉంటారు. ఈబిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఒకవేళ పార్లమెంటు ఆమోదించినా సుప్రీంకోర్టు కొట్టివేసే అవకాశం ఉందని న్యాయవాద నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లోనేకాక మేధావుల్లో, ప్రజాస్వామ్యవాదుల్లో చర్చజరుగుతున్నది. ఇప్పటికే భారత్‌లో ఎన్నికలు ఒక ప్రహసనంగా మారిపోయాయి. బడితగల వారిదే బర్రె అన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కిఅయినా అధికారం దక్కించుకోవాలనే ఆరాటపడే వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం, పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండాపోతున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో అవీఇవి కాకపోతే భయపెట్టో, బ్రతిమిలాడో, ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు సకలప్రయత్నాలు చేస్తున్నారు. ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని రాజకీయపార్టీలు అదే పంథాలో నడుస్తున్నాయి. అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమతమ ఆస్తులను కాపాడుకునేందుకు కొందరు, విస్తరించేందుకు కొందరు, సంఘంలో గౌరవ ప్రతిష్టలు ఉంటాయనే భావనతో మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పదవుల కొనుగోళ్లకు కోట్లాదిరూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటివారికి కొన్ని సందర్భాల్లో పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థిక, అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితులు కన్పించడంలేదు. ఒక పక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చేపార్టీనేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడుమాత్రం ఆయా ప్రాంతాల్లో వారికి ఉన్న కులబలమెంత? ఏమేరకు సమీకరించగలుగుతారు? ఆర్థికస్తోమత ఏమిటి? అంగబలమెంత? తదితర వివరాలు సమగ్రంగా సేకరించి వాటి ఆధారంగా టిక్కెట్లు ఇస్తున్నారు. ఇక కప్పదాట్లకు అదుపే లేకుండాపోతున్నది. అధికారం, పదవులే లక్ష్యంగా ఫిరాయింపులు జరిగిపోతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తెలంగాణలో ఏకంగా స్వామిజీలుకూడా పాల్గొన్నట్లు ఆరోపణలు ప్రజాస్వామ్యవాదులే విస్తుపోతున్నారు. ఫలితంగా రాజకీయ రూపురేఖలు మారిపోతున్నాయి. పెట్టుబడి, రాబడి, తిరిగి పెట్టుబడి ఒక విషవలయంగా మారిపోయింది. ఈ ఆరాటపోరాటంలో కొందరు నేతలు చేయని అక్రమాలు అంటూ ఉండడం లేదు. తొక్కని అడ్డదారులు లేవు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎంత పెద్దఎత్తున డబ్బులు వెదజల్లుతున్నారో, మద్యం ఎలాపారిస్తున్నారో అందరికి తెలిసిందే. ఇటీవల తెలంగాణ మునుగోడులో జరిగిన మునుగోడు ఉపఎన్నికలో ఎన్నివందల కోట్లు వెచ్చించారో బహిరంగ రహస్యమే. మరో మూడు నెలల్లో జరగబోవు ఐదురాష్ట్రాల ఎన్నికలు, ఆ తర్వాత 2024లో జరగబోవు సాధారణ ఎన్నికల కోసం ఇప్పటి నుండే మందు, సామాగ్రి సమకూర్చుకుంటున్నారనే వార్తలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటువేసే వాతా వరణం ప్రజలకు కల్పించలేరా? మద్యం, డబ్బు, పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నాయి? తదితర ప్రశ్నలన్నింటికిజవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి. అధికారులున్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని చట్టాలకు మరింత పదును పెట్టాలని డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే ఉన్నచట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? వాస్తవంగాచూస్తే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్రప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేశారు. 1952నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలోనే పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. ఎన్నికల్లో ఎలాప్రచారంచేయాలి, ఎంత డబ్బు ఖర్చుపెట్టాలి, సభలు సమావేశాలు ఏసమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్నివాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళి రూపొందించారు. అయితే ఆ నియమావళి దాదాపుచాలాకాలం పాటు ఫైళ్లలోనే నిద్రపుచ్చారు. ఆదిలో ఏకసభ్యకమిషన్‌గా ఏర్పడింది. కానీ ఒకవ్యూహం ప్రకారం దాన్ని త్రిసభ్య కమిషన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. ఇలా మార్చడానికి ఎన్నో కారణాలున్నాయి. అప్పుడు కమిషనర్‌గా ఉన్న శేషన్ ఆనాటి ప్రభుత్వ పెద్దలమాట వినకపోవడం, ఇతర సమస్యలు ఉండడంతో దాన్ని త్రిసభ్యకమిషన్‌గా మార్చారు. వాస్తవంగా చెప్పాలంటే చంద్రశేఖర్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు టిఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎలక్షన్ కమిషన్‌కు గతంలో ఎప్పుడూలేని ప్రాధాన్యత, గుర్తింపు లభించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి ఉందని సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చూపించారు. 1990 డిసెంబర్ నుంచి 1996డిసెంబర్ వరకు సిఇసి పదవిలో ఉన్న టిఎన్‌శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు తీసుకువచ్చారు. ఇసి స్వయంప్రతిపత్తి, సమగ్రతనునిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలు పట్టించారు. కొందరు నాయకులకు అయితే పగటిపూటనే కలలు తెప్పించారు. చివరకు కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడలమీద రాయాలన్నా వెనకాముందు ఆలోచించే పరిస్థితులు తెప్పించారు. తప్పుచేస్తే ఏమూలనుంచి కనిపెట్టి చర్యలకు ఒడిగడతారోననే భయం అభ్యర్థుల్లోనే కాదు వారిని బలపరుస్తున్న అనుచరుల్లో కూడా నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడఏమాత్రం వ్యవహరించినా చర్యలుతీసుకోవడానికి ఆనాడు ఇదే అధికారగణం ఏమాత్రం వెనుకంజవేయలేదు. అందుకేఏకసభ్య కమిషన్‌గా ఉన్న ఇసి కాస్త త్రిసభ్యకమిషన్‌గా రూపాంతరం చెందిందనే వాదనలను తోసిపుచ్చలేం. గతయేడాది ఎన్నికల కమిషనర్ల ఎంపికకు కొలీజియం అనే వ్యవస్థ నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను విచారిస్తూ శేషన్ నిజాయితీని, నిర్భయత్వాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్ ప్రస్తావించారు. రాజకీయ ఒత్తిడిలకులొంగకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా శేషన్ నడుచుకున్నారని, అటువంటి ప్రధానఎన్నికల కమిషనర్‌మళ్లీ రావాలని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లుపట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనవ్యక్తమవుతున్నది. కేంద్రపెద్దలు కూడా మనసు పెట్టి ఆలోచించాలి. రేపు ఈ ప్రభుత్వం ఉండొచ్చు, ఉండకపోవచ్చు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదులుగా కేంద్రమంత్రిని నియమించే ఆలోచన ఏమాత్రం సమంజసంకాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికలకమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంతప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాజకీయాలకు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అదిసాధ్యమవుతుంది. ●

## ఒక్క మాట

# మెడికల్ టూరిజంలో ముందంజ వేస్తున్న భారత్!

బి. మధుపాళి

నిన్న మొన్నటి వరకు కూడా దేశ రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, ఏదైనా పెద్ద జబ్బు చేస్తే వైద్యం కోసం విదేశాలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు మనదేశం వైద్యరంగంలో ఎంతో పురోగతి సాధించడంతోపాటు నిపుణులైన బెస్ట్ ఎలిజిబుల్ డాక్టర్లు అందుబాటులో ఉండడం, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అధునాతనమైన వైద్య పరికరాలు, సదుపాయా లు, ఇంగ్లీష్ మాట్లాడే స్టాఫ్ మన దగ్గర ఎక్కువగా ఉండటం, పైగా వైద్యానికి తక్కువ ఖర్చు అవుతుండటం వంటి ఇత్యాది కారణాలతో ఇప్పుడు మనదేశానికి వైద్యులు సైతం వైద్యం చేయిం చుకునేందుకు క్యూ కడుతుండటం ఎంతయినా యావత్ భారత దేశ ప్రజానీకానికే ఓ గర్వకారణమైన విషయం. అలాగే విదేశాల నుంచి వచ్చే వారు ప్రధానంగా తుంటి మార్పిడి, ఎముక మజ్జ మార్పిడి, కంటి శాస్త్ర చికిత్సల కోసం యేటా 200 మందికిపైగా విదేశీ రోగులు ముఖ్యంగా మొదటి ప్రాధాన్యతగా ఉన్న 'హెల్త్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా పిలువబడే చెన్నైకి రావడం, ఆ తర్వాత అత్యున్నత అర్హతలు కలిగిన వైద్య నిపుణులు, వైద్య పరిశోధన బృందాలకు బెంగళూరు నిలయంగా మారడంతోపాటు అక్కడికి సైతం విదేశీయులు ఆహ్లాదకరమైన వైద్యం కోసం ప్రపం చంలోని ఎక్కడెక్కడ నుంచో ఈ నగరానికి విచ్చేస్తుండటాన్ని బట్టి ఈ రెండు నగరాలు ఎంతగా వైద్యరంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. ఇంకా హీల్ ఇండియాలో మన తెలుగు ప్రజల ప్రముఖ నగరం హైదరాబాద్ సైతం కీలక స్థానమే. ఎందుకంటే హైదరాబాద్‌కు సులువైన రవాణా సౌకర్యం ఉండటం, అదీగాక అన్ని రకాల అధునాతనమైన వైద్యసదుపాయాలు ఉండటం, వైద్యం అందించడంలో చెయ్యి తిరిగిన, ఆరితేరిన డాక్టర్లు ఉండటం, పైగా విదేశీ విద్యార్థులు పలు భాషలు మాట్లాడే ఫెసిలిటేటర్స్ కూడా ఎక్కువగా ఈ నగరంలో ఉండటంతో విదేశీయులు వైద్యం కోసం ఈ నగరానికి సైతం రావడానికి మొగ్గు చూపుతున్నారు. ఇష్టపడు



తున్నారు అనే మాట సత్యదూరం కాదు.. ఇంకా చెప్పుకుంటూ పోతే కేరళ రాష్ట్రం విషయానికి వస్తే అలెప్పీ 'మెడికల్ టూరిజం హాట్‌స్పాట్'గా గుర్తింపు పొందడం, ఆయుర్వేద చికిత్సల కోసం విదేశీ రోగులు ఈ నగరానికి రావడానికి అమితాశక్తిని చూపుతున్నారు. పైగా ఇక్కడి చికిత్స పచ్చని ప్రకృతి మధ్య రిసార్టు వంటి కాటేజెస్‌లో సాగుతుండటం వారిని ఎంతగానో ఆకట్టుకుంటున్నది. అలాగే తమిళనాడులోని చెన్నై తర్వాత వైద్యానికి ప్రసిద్ధి చెందింది కోయంబత్తూర్, ఇక్కడ వైద్యఖర్చులు కూడా తక్కువగా ఉండటం, పైగా ఈనగరంలో అల్లోపతితోపాటు సిద్ధ, ఆయుర్వేద, యునాని, హోమియోపతి, ఈఎన్‌టి, వెల్‌నెస్ వంటి చికిత్సలకోసం విదేశీరోగులు ఇక్కడకు వస్తున్నారు అంటే ఈ నగరం సైతం వైద్యరంగంలో ఎంతటి ప్రత్యేకతను, గుర్తింపును చాటుకుంటున్నదో మనమంతా అవగాహనకు రావొచ్చు. తర్వాత స్థానాల్లో ఉత్తర భారత్ లోని ఢిల్లీ, ముంబాయి వంటి నగరాలున్నాయి. ఏదిఏమైనా భారతదేశంలో మెడికల్ టూరిజం ఇలా దినదిన వర్ధమానంగా ఒక వెలుగు వెలుగుతుండడంతో మనదేశంలోని యూనివర్సిటీల్లో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులుసైతం దీనివల్ల జీవనోపాధి పొందుతున్నారు. ఎలాగంటే వైద్యంకోసం ఈ దేశానికి వచ్చే విదేశీయులకు వసతి, భోజనసౌకర్యాల నుంచి ఆస్పత్రుల చుట్టూతిప్పటం, వైద్యపరీక్షలకు వెంటఉండటం, ఆ విదేశీ పేషెంట్‌లకు, డాక్టర్లకు మధ్య దుబాసీలుగా వ్యవహరించడం వంటి సేవలను అందిస్తూ దాని ద్వారావచ్చే డబ్బు విదేశీవిద్యార్థుల ఖర్చులకు ఉపయోగపడడంతో అది వాళ్లకు ఓగొప్ప ఉపాధి మార్గంగా మారడంఅనేది నిజంగా ఓ ఆసక్తికరమైన పరిణామం. ఏమైనా ఈ మెడికల్ టూరి జం ఎంతోమందికి ఉపాధినిస్తూ, సంపదను సృష్టిస్తూ, మన భారతదేశ ఆర్థికవ్యవస్థ వృద్ధికి తోడ్పడటమే కాకుండా వైద్యంలో ఉన్నత ప్రమాణాలు సాధించేలా చేస్తూ మన దేశ వైద్యసేవలను అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లడం అనేది నిజంగా ఒక గొప్పవిశేషం. పైగా ఈఅద్భుతమైన పరిణామం మన భారత దేశకీర్తి, ప్రతిష్టలను అంతర్జాతీయస్థాయిలో మరింతగాఉజ్వలంగా ఇనుమ డింపచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ●

# దేశీయ పరిజ్ఞానంతో అంకుర సంస్థల అభివృద్ధి

డా.ముట్నూరు ఉపేంద్ర శర్మ

భారత పారిశ్రామిక విధానం చాలా సంవత్సరాల నుండి మార్పు చెందుతూ వస్తున్న నేపథ్యంలో కాలానికి తగినట్టుగా అవసరాలను బట్టి అందులో మార్పులు చేశారు. స్వతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో దేశప్రగతికి, భవితకు అనువైన పటిష్ట పారిశ్రామిక పునాది వేయడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. 1991 పారిశ్రామిక విధానం ద్వారా నియంత్రణ ఆర్థిక విధానం నుండి సరళీకృత ఆర్థిక వ్యవస్థవైపు పయనానికి వీలుగా మార్పులు ప్రవేశపెట్టారు. కాలక్రమేణా ఆయారంగాల్లో ప్రభుత్వం పోటీతత్వాన్ని, సమర్థతను ప్రోత్సహించే సంధానకర్త పాత్ర పోషించాలన్న భావన వచ్చింది. రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రముఖ పాత్ర వహించిన దేశీయ పరిశ్రమలు స్వావలంబన సాధించేదాకా దిగుమతులపై అధిక పన్నులను విధించే పద్ధతిని ప్రవేశపెట్టడం ఇందులో కీలకాంశం. తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థ 'సమున్నత శిఖరాలకు' చేరేదాకా ప్రభుత్వ నాయకత్వం వహించాలి. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం తన పాత్రను తగ్గించుకోవాలనే యోచన, వివిధరంగాల్లో మార్కెట్ శక్తులకు వెసులుబాటు తదితరాలపై కొవిడ్ 19 మహమ్మారి వ్యవహారంలో పునరాలోచన చేయాల్సి ఉంది. వైద్యసరఫరాలు, పరికరాలు, ఔషధాల కోసం మాత్రమేగాక ఎలక్ట్రానిక్, యంత్రాలు, రసాయనాల వంటి ఇతర రంగాల ఉత్పత్తుల కోసం మనదేశం కొన్ని ఇతర దేశాలపై ఆధారపడవలసి వస్తోంది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన విధానంలో లోపాలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. అందుకే స్వయం సమృద్ధి లేదా స్వావలంబన భారం ఉద్యమాన్ని ప్రభుత్వం ప్రకటించింది. దిగుమతులపై ప్రత్యేకించి కీలక వస్తు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం కోసం అనేక చర్యలు ప్రోత్సాహకాల ద్వారా ఆర్థిక శక్తిసామర్థ్యాల పునర్నిర్మాణమే ఈ ఉద్యమ ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచం కోసం భారత్‌లో తయారీ దిశగా తులనాత్మక సానుకూలత కల్పన కోసం కొన్ని రంగాలపై దృష్టి పెట్టాలి. తద్వారా కాలక్రమేణా ఈ రంగాలకు సంబంధించి భారత్ అంతర్జాతీయ విపణిలో ప్రధానపాత్ర పోషించగలదు. ప్రపంచం కోసం భారత్‌లో తయారీ నినాదం సాకారం కావాలంటే ప్రపంచస్థాయి నాణ్యతా ప్రమాణాలు అవసరం.



అలాగే ఉత్పత్తి, నాణ్యత పోటీకి కీలకచోదకాలు. అయితే చాలా ఏళ్లుగా భారత్‌లో నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నియంత్రణ, పర్యావరణవ్యవస్థ, ప్రపంచ ధోరణులకు తగిన మార్పులు చేసుకోలేదు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌ని అందిపుచ్చుకోవడంలో భారత్ ఎగుమ తికి సవాల్‌గా మారింది. అయితే మౌలిక సదుపాయాలను మెరు గుపరచడం, రవాణా ఖర్చులు తగ్గించుకుంటే పొదుపుతోపాటు ఉత్పత్తి ఖర్చు తగ్గింపులో తోడ్పడుతుంది. అలాగే నియంత్రణల ప్రభావాన్ని అంచనా వేయడానికి సంస్థాగత విధానం ఒకటి ఉండాలి. కొత్త నిబంధనల అమలు బరువును తగ్గించాలి. అంచ నాలకు అందుబాటులో గల విధాన వ్యవస్థ వ్యాపార అభివృద్ధికి అనువైన వాతావరణం సమకూరుస్తుంది. మనదేశంలో పారిశ్రా మిక ప్రగతి వేగం పొందాలి అంటే సాంకేతిక ఉన్నతీకరణ దిశగా దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించాలి. అంతేకాకుండా జాతీయ, అంతర్జాతీయ ఆవిష్కర్తల నుంచి సాంకేతిక పరిజ్ఞాన బదలీ సౌకర్యం కల్పించడం కూడా అవసరం. దేశీయ తయారీకి ఉత్తేజం కల్పించాలనే ఉద్దేశ్యంతో 15 ప్రధాన తయారీ రంగాలపై ఆయా మంత్రిత్వశాఖలతో సంప్రదింపులు చేసి భారత్‌లో తయారీ 2.0 కార్యక్రమంపై దృష్టి పెట్టింది. వస్త్రాలు, ఆహార తయారీ, ఆభరణాలు, ఔషధాలు, రసాయనాలు ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ వంటివి జాబితాలో ఉన్నాయి. దిగుమతుల పెరుగుదల, నాసిరకం వస్తు దిగుమతుల సమస్య పరిష్కారం కోసం, దేశీయ తయారీకి మద్దతు ఇవ్వడం కోసం ప్రభుత్వం ఇటీవల దిగుమతిపై కొన్ని రకాల పరిమితులు విధించింది. అవి పామోలివ్, టైర్లు, టీవీ సెట్లవంటి వాటికి టాక్స్‌లేకుండా చేసింది. దిగుమతులపై పర్యవేక్షణ పెట్టింది. అలాగే మరి దేశీయ తయారీ, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం మెరుగుదలకు ఉత్తేజమిస్తూ విదేశీ పెట్టుబడులకు ప్రోత్సహం కల్పించాలి. అవసరం అయిన మేరకు వెసులుబాటు కల్పించాలి. విదేశీ ప్రతినిధులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించాలి. అలాగే రవాణా ఖర్చులు తగ్గించుకోవాలి. పరిశ్రమలు ప్రోత్సహం కోసం మన కేంద్రప్రభుత్వం 100 లక్షల కోట్ల రూపాయల పథకాలకు సంబంధించిన జాతీయ మౌలిక సదుపాయాల కల్పన పథకసమూహాన్ని రూపొందించింది. అయితే కొవిడ్ అనంతరం అంకుర సంస్థల రంగం అభివృద్ధి

# నేను రాజకీయ సన్యాసం చేస్తా, మీకు ఆ ధైర్యం ఉందా? : డికె సవాల్

**బెంగళూరు, ఆగస్టు 11:** నేను ఎవరినైనా కమీషన్ అడిగి ఉంటే ఈ రోజే రాజకీయాల నుంచి తప్పుకుంటానని, రాజకీయాల గురించి మాట్లాడను, రాజకీయాల్లో ఉండను అంటూ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ప్రతిపక్ష పార్టీలకు సవాలు విసిరారు. ఈ విషయమై శుక్రవారం బెంగళూరులోని సదాశివ నగర్‌లో డికె శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ నా మీద వచ్చిన ఆరోపణలు నిరూపించకపోతే మాజీ సిఎం బసవరాజ్ బొమ్మయ్, మాజీ డిసిఎం ఆర్. అశోక్‌లు రాజకీయ సన్యాసం చేస్తారా అని ప్రశ్నించారు. నేను ఉన్న స్థానాన్ని, సీనియారిటీని గౌరవిస్తానని, అశోక్ ఏం మాట్లాడాలో నాకు బాగా తెలుసని, నాకంటూ ఓ వ్యక్తిత్వం ఉందని డికె శివకుమార్ చెప్పారు. కాంట్రాక్టర్ల బిల్లులపై మాజీ సిఎం బసవరాజ్ బొమ్మయ్, ఆర్ అశోక్‌తో సహా ప్రతిపక్ష నేతలు నా గురించి మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంట్రాక్టర్ బిల్లు ఎందుకు చెల్లించలేదు? అని కర్ణాటక డిసిఎం డికె శివకుమార్ బిజెపి నాయకులను ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయ్‌కి గానీ, ఆర్ అశోక్‌కు గానీ కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించకుండా ఎవరు అడ్డుకున్నారు? వాళ్ల దగ్గర డబ్బులు లేవా? అప్పట్లో మీ



పదవులు సరైనవి కావా? ఈ ప్రశ్నకు ముందు బిజెపి నేతలు సమాధానం చెప్పాలని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ డిమాండ్ చేశారు. మిగిలిన వాటికి నేను కాంట్రాక్టర్లకు సమాధానం ఇస్తాను. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కొందరు ఫిర్యాదులు చేశారు. అసలు పనులు జరిగాయా లేదో పరిశీలించడానికి అవకాశం ఇవ్వాలి కదా, కాంట్రాక్టు పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని బిజెపి నేతలు కూడా సభను అభ్యర్థించారు. అందుకే విచారణ కమిటీని ఏర్పాటు చేశాం. పనులు పూర్తయ్యాయా లేదో పరిశీలించాలని కమిటీని ఆదేశించామని డికె శివకుమార్ అన్నారు. మూడు, నాలుగేళ్లుగా బిల్లు చెల్లించక మౌనంగా ఉన్న వారు ఇప్పుడు విచారణ పూర్తయ్యే వరకు ఎందుకు వేచి ఉండరు? ఈ నాయకులు ఎందుకు తొందరపడుతున్నారు? దీని వెనుక ఏదైనా రహస్యం ఉందా? అని డికె శివకుమార్ బిజెపి నాయకులను ప్రశ్నించారు. మేము 10 నుంచి 15శాతం కమీషన్ అడిగామని బిజెపి నాయకులు ఆరోపించారు. ఈ కమీషన్ ఎవరు అడిగారు? డికె శివకుమార్ అడిగారా? సిఎం సిద్ధరామయ్య అడిగారా? మంత్రులు, శాసనసభ్యులు అడిగారా? సంబంధి అధికారులు అడిగారా? అని చెప్పమని డికె శివకుమార్ బిజెపి నాయకులను నిలదీశారు. కేవలం రెండు చోట్ల మాత్రమే విచారణ జరగలేదు. ఇది ప్రతి చోటా జరుగుతుంది. పని చేస్తే బిల్లు చెల్లిస్తారు అని డికె శివకుమార్ అన్నారు.



# అణచివేత సందేశాన్ని పంపడానికే ఆకతాయిల లైంగిక హింస!

## మణిపూర్ పరిస్థితిపై సుప్రీంకోర్టు ఆవేదన

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** మణిపూర్‌లో మహిళలపై చోటుచేసుకుంటున్న హింసాత్మక దాడులపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఓ వర్గంలో అణచివేత సందేశాన్ని పంపేందుకు ఆకతాయిలు, మూకలు లైంగిక దాడులను ఉపయోగిస్తారని తెలిపింది. ఇటువంటి వాటికి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేసింది. బాధితుల పునరావాసం, పరిహారం చెల్లింపు, కూల్చిన గృహాలు, ప్రార్థనా మందిరాల పునరుద్ధరణ తదితర చర్యలతోపాటు మే 4 తర్వాత మణిపూర్‌లో మహిళలపై జరిగిన లైంగిక దాడుల స్వభావంపైనా విచారణ జరిపేందుకు ముగ్గురు మహిళా మాజీ న్యాయమూర్తులతో ఏర్పాటు చేసిన కమిటీని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. మహిళలపై లైంగిక హింస, హింసాత్మక ఘటనలు ఆమోదయోగ్యం కాదు. రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, స్వతంత్రత, గౌరవాన్ని ఇవి తీవ్రంగా ఉల్లంఘిస్తాయి అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. గుంపులో ఉండటం వల్ల శిక్ష నుంచి తప్పించుకోవచ్చని భావించడంతో పాటు ఇతర కారణాల వల్ల ఆకతాయిలు మహిళలపై హింసకు పాల్పడుతుంటారు. వర్గ దాడుల సమయంలో అల్లరిమూకలు ఎదుటి వర్గాలకు అణచివేత సందేశాన్ని పంపేందుకు లైంగిక హింసను వాడతారు. మహిళలపై ఇటువంటి దాడులు చేయడం అత్యంత దారుణం. ఇటువంటి వాటిని నివారించడం బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని చీఫ్ జస్టిస్ డివైచంద్రచూడ్‌తో పాటు జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఆగస్టు 7న ఇచ్చిన ఈ తీర్పు ప్రతి తాజాగా అందుబాటులోకి వచ్చింది. దర్యాప్తు పూర్తిచేయడానికి నిందితులు అవకాశమని పోలీసులు నిందితులను త్వరితగతిన గుర్తించి, అరెస్టు చేయడం ఎంతో కీలకమని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆలస్యమైతే ఆధారాలను లేకుండా చేయడం, సాక్షులను బెదిరించడం, అక్కడి నుంచి తప్పించుకుపోయే ప్రమాదం ఉందని తెలిపింది. ఇక ఇటువంటి వర్గపోరు భారీస్థాయిలో అస్థిరతకు దారితీస్తుందని వాటికి అడ్డుకట్ట వేయడం చట్టబద్ధ పాలన బాధ్యత అని స్పష్టం చేసింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా భరోసా కల్పించేందుకు ఇందులోజోక్యం చేసుకుంటున్నట్టు సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే మణిపూర్‌లో బాధితుల పునరావాసం, పరిహారం చెల్లింపు, కూల్చిన గృహాలు, ప్రార్థనా మందిరాల పునరుద్ధరణ తదితర చర్యలను పర్యవేక్షించేందుకు ముగ్గురు హైకోర్టు మహిళా మాజీ జడ్జీలతో కూడిన కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కమిటీకి జమ్మూకాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వం వహిస్తుండగా బాంబే హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ శాలినీ పి.జోషి, ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ ఆశా మేనన్ సభ్యులుగా ఉంటారు.

# డ్రోన్ల భయంతో రెండు రష్యా విమానాశ్రయాలు మూసివేత!

**మాస్కో, ఆగస్టు 11:** మాస్కోపై ఇటీవల ఉక్రెయిన్ ఎడతెరిపి లేకుండా చేస్తున్న డ్రోన్ దాడులు రష్యాలో భయాన్ని పెంచినట్లున్నాయి. తాజాగా మాస్కోలోని రెండు విమానాశ్రయాలను కొద్దిసేపు మూసివేశారు. ఈ విషయాన్ని ఆర్ఐఎ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. వ్నుకోవ్ విమానాశ్రయ పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ల కదలికలను గుర్తించడంతో డిపార్చర్స్, అరైవల్స్‌లను సస్పెండ్ చేశారు. ఎయిర్‌పోర్టు నియంత్రణకు సంబంధించిన కారణాలతో తాత్కాలికంగా ఆంక్షలు విధించాం. దీంతో వ్నుకోవ్ విమానాశ్రయంలో ల్యాండింగ్‌లు, టేకాఫ్‌లు నిలిచిపోయాయి. కొన్ని విమానాలను మాస్కోలోని ఇతర ఎయిర్‌పోర్టులకు మళ్లించాము అని పేర్కొంది. దీంతోపాటు ఇక్కడకు 150 కిలోమీటర్ల దూరంలోని కల్గా ఎయిర్‌పోర్టును కూడా కొద్దిసేపు మూసివేశారు. అనంతరం కొద్దిసేపటి రష్యా రక్షణ శాఖ ఓ డ్రోన్‌ను కూల్చివేసినట్లు ప్రకటించింది. విమానాశ్రయంపై దాడి చేయడానికి కీవ్ చేసిన యత్నాన్ని భగ్నం చేశాం. ఈ క్రమంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లలేదు అని పేర్కొంది. ఆ తర్వాత వ్నుకోవ్, కల్గా విమానాశ్రయాల్లో రాకపోకలను పునరుద్ధరించారు. రష్యా రాజధాని మాస్కోలోని ఓ కర్మాగారంలో నిన్న భారీ పేలుడు సంభవించింది. 56 మందికి గాయాలయ్యాయి. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఇటీవల మాస్కోపై డ్రోన్లు దాడి చేసినపుడు కూడా ఇలాంటి పొగే వ్యాపించిన సంగతి తెలిసిందే.

# వాకింగ్ చేస్తుండగా, బిజెపి నేత దారుణ హత్య

**లక్నో, ఆగస్టు 11:** ఉత్తరప్రదేశ్‌లో ఓ బిజెపి నేతలను ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. అందరూ చూస్తుండగానే తుపాకీతో కాల్చి అక్కడి నుంచి పరారయ్యారు. గురువారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. మొరాదాబాద్ ప్రాంతంలెఓ తన నివాసం ముందు బిజెపి నేత అనూజ్ చౌదరి తన సోదరుడితో కలిసి వాకింగ్ చేస్తుండగా, ముఖానికి మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఆయన్ను అనుసరించి వెనుక నుంచి కాల్చారు కిందపడిపోగానే మరో రెండు సార్లు కాల్చి పరారయ్యారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానిక సిసి టివి కెమెరాల్లో రికార్డయ్యాయి. వీటి ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకునేందుకు ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇది రాజకీయ హత్యేనని మృతుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన అనూజ్ చౌదరి స్థానిక రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. గతంలో తనకు ప్రాణహానీ ఉంని సంభాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బిజెపి అగ్రనేతలతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అప్పట్లో ఆయనకు భద్రత కల్పించారు. అయితే ఆ తర్వాత ప్రత్యర్థులతో అనూజ్‌కు రాజీ కుదర్చడంతో ఆ భద్రతను ఉపసంహరించుకున్నారు.



# సిక్కు పోలీసులపై న్యూయార్క్‌లో ఆంక్షలు!

**న్యూయార్క్, ఆగస్టు 11:** అమెరికాలోని న్యూయార్క్ రాష్ట్రంలో ఓ సిక్కు పోలీసుపై ఆంక్షలు విధించారు. అడ్మినిస్ట్రేషన్‌లో సీనియర్ అధికారి హోదాలో ఉంటూ గెడ్డం పెంచకూడదని ఉత్తర్వులు జారీచేశారు. ఈ అంశంపై అమెరికా చట్టసభ సభ్యులు స్పందించి, దీనిని మతపరమైన వివక్షగా అభివర్ణించారు. న్యూయార్క్ రాష్ట్రంలో ట్రూపర్ చరణ్‌జోత్ తివాన గతేడాది మార్చిలో తన వివాహం నిమిత్తం తమ ఆచారం ప్రకారం గెడ్డం పెంచుకొనేందుకు ఉన్నతాధికారులను అనుమతి కోరాడు. కానీ అతడి అభ్యర్థనను అధికారులు తిరస్కరించారు. అత్యవసర సమయాల్లో గ్యాస్ మాస్క్ ధరించాల్సి వచ్చినప్పుడు అతడికి గెడ్డం అడ్డంకిగా మారుతుందని కారణంగా పేర్కొన్నారు. ఈ విషయం భారత దౌత్య బృంద ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. దీంతో వారు న్యూయార్క్ స్టేట్ గవర్నర్ వద్దకు దీన్ని తీసుకెళ్లారు. మరోవైపు భారత దౌత్యవేత్త తరణ్‌జీత్ సింగ్ సంధూ, బైడెన్ కార్యవర్గంలోని సీనియర్ అధికారుల దృష్టికి తెచ్చారు. ఇప్పటికే దీనిపై న్యూయార్క్ స్టేట్ పోలీస్, గవర్నర్ కార్యాలయం పనిచేస్తున్నాయని భారత్ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ సభ్యుడు డేవిడ్ వెప్రిన్ మాట్లాడుతూ తివాన అభ్యర్థన తిరస్కరించడం, పోలీసుల్లో పెరుగుతున్న మతపరమైన వివక్షే అని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై ఆయన ఎక్స్ వేదికపై స్పందిస్తూ, తాను రిలీజియస్ గార్బ్ లాను స్పాన్సర్ చేశానని, రాష్ట్ర చట్టం ప్రకారం తివానకు అనుమతులు ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర చట్టానికి వ్యతిరేకమన్నారు. అంతేకాకుండా ఈ ఘటనపై సిక్కు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సార్జెంట్ గుర్వేందర్ సింగ్ స్పందిస్తూ, ఈ అధికారి తన మతాచారాలను పాటించినందుకు విధుల నుంచి తప్పిస్తే, మనకు రాష్ట్రంలో తగినంత మంది పోలీసు అధికారులు కూడ ఉండరు అని తెలిపారు. తాజాగా న్యూయార్క్ పోలీసుల ప్రతినిధి ఈ ఘటనపై స్పందిస్తూ, ఇటీవలే నిబంధనల్లో మార్పులు చేశామని వివరణ ఇచ్చారు. తాజా అంశంతో న్యూయార్క్ స్టేట్ పోలీస్ యూనిఫామ్ కమిటీ తలపాగా ఇతర అంశాలను పరిశీలిస్తోందని పేర్కొన్నారు. 2016లో సిక్కు అధికారులు యూనిఫామ్‌లో భాగంగా గెడ్డం పెంచుకోవడంతో పాటు తలపాగా ధరించేందుకు న్యూయార్క్ పోలీసు శాఖ అనుమతించింది.

# ఫోర్జరీ ఆరోపణలు, ఆప్ ఎంపిపై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** నలుగురు ఎంపిల సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి రాఘవ్ చద్దాను రాజ్యసభ నుంచి సస్పెండ్ చేశారు. దీనిపై సభా హక్కుల కమిటీ దర్యాప్తు చేసి, నివేదిక ఇచ్చేంత వరకు ఆయన పై సస్పెన్షన్ వేటు కొనసాగుతుందని రాజ్యసభ స్పష్టం చేసింది. తమ అనుమతి లేకుండా తమను ఢిల్లీ బిల్లు ప్రతిపాదిత కమిటీలో చేర్చారంటూ ఆ నలుగురు రాజ్యసభ ఎంపిలు ఫిర్యాదు చేయడంతో ప్రత్యేక హక్కుల ఉల్లంఘన కింద ఆయనపై చర్యలు తీసుకున్నారు. రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ వేటు వేయాలంటూ రాజ్యసభ పక్షనేత పీయూష్ గోయల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభ్యుడి అనైతిక ప్రవర్తనను తీవ్రంగా తప్పుబట్టారు. నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించినట్లు చెప్పిన ఆయన దీనిపై సభా హక్కుల కమిటీ నివేదిక ఇచ్చే వరకు అతడిని సస్పెండ్ చేయాలని కోరారు. దీనికి అధికార పక్షం సభ్యులు మద్దతు పలికారు. దీంతో అతడిని సస్పెండ్ చేసినట్లు రాజ్యసభ చైర్ ప్రకటించింది. తనపై వస్తున్న ఫోర్జరీ ఆరోపణలను అంతకుముందు రాఘవ్ చద్దా తీవ్రంగా ఖండించారు. కమిటీలో భాగం కావాలని వారిని తాను ఆహ్వానించానని సంతకం ఫోర్జరీ జరగలేదు కాబట్టే పార్లమెంటరీ బులెటిన్‌లో దీని గురించి ప్రస్తావించలేదని అన్నారు. ప్రతిపక్షాల నోరు మూయించేందుకు బిజెపి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేశారని ఆప్ ఎంపిలు సంజయ్‌సింగ్, సుశీల్‌కుమార్ రింకూలను సస్పెండ్ చేశారని దుయ్యబట్టారు. మాట్లాడుతుండగా



ప్రతిపక్షాల మైక్‌ను ఆఫ్ చేశారన్నారు. ప్రస్తుతం బిజెపి తనను టార్గెట్ చేసిందని తనకు ప్రివిలేజ్ కమిటీ వారంలో రెండు నోటీసులు పంపిందని రాఘవ్ తెలిపారు. నిజాలు మాట్లాడకుండా తనను ఆపేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలించవని అన్నారు. అనుమతి లేకుండా తమ పేర్లను ఢిల్లీ బిల్లు ప్రతిపాదిత కమిటీలో చేర్చారని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు ఎంపిలు ఫిర్యాదు చేయడంతో ఈ వివాదం మొదలైన విషయం తెలిసిందే.

అనంతరం బిజూ జనతాదళ్, ఎఐఎడిఎంకె, బిజెపిలకు చెందిన ఎంపిలు సస్మిత్ పాత్ర, తంబిదురై, ఫాంగ్‌నాన్ తాము కూడా సంతకాల చేయలేదని తెలిపారు. జులై 20 నుంచి మొదలైన రాజ్యసభ వర్షాకాల సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ మేరకు చైర్మన్ దన్‌ఖడ్ వెల్లడించారు. రాఘవ్ చద్దాను సస్పెండ్ చేసిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

# కొనసాగుతున్న హవాయి కార్చిచ్చు బీభత్సం, 53కు చేరిన మృతుల సంఖ్య

**వాషింగ్టన్, ఆగస్టు 11:** అమెరికాలోని హవాయి దీవిలో ఏర్పడిన కార్చిచ్చు పెను నష్టాన్ని మిగిల్చింది. లహైనా రిసార్టు నగరంలో ఈ ప్రకృతి విపత్తు సృష్టించిన భీభత్సం కారణంగా మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 53 మంది ప్రాణాలు కోల్పోయినట్లు హవాయి గవర్నర్ జోష్ గ్రీన్ వెల్లడించారు. అనుమానమేలేదు. లహైనా బాంబు పడినట్లుగా ఉంది. ఎటు చూసినా అంతా భస్మీపటలమైన నిర్మాణాలే కనిపిస్తున్నాయి అంటూ గ్రీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్చిచ్చు కారణంగా 1000కి పైగా నిర్మాణాలు ధ్వంజమయ్యాయి. అనేక కార్లు, వాహనాలు కాలిబూడిదయ్యాయి. హారికేన్ ప్రభావంతో బలమైన గాలులు వీయడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. చూస్తుండగానే నివాసాలను చుట్టుముట్టాయి. వీధుల్లో దట్టమైన పొగ అలముకుంది. ప్రజలు భయంతో పరుగులు పెట్టారు. కొందరు పొగ, మంటల బారి నుంచి తప్పించుకునేందుకు పసిఫిక్ మహాసముద్రంలోకి దూకారు. రంగంలోకి దిగిన అధికారులు, సహాయక సిబ్బంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇంకా కొందరు శిథిలాల కింద చిక్కుకోగా వారి కోసం గాలిస్తున్నారు. ఇప్పటివరకు 53 మృతదేహాలను గుర్తించగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు భావిస్తున్నారు. కార్చిచ్చును ఆర్పేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా కొన్ని చోట్ల మంటలు వేగంగా వ్యాపిస్తున్నట్లు హవాయి ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. ఇంకా ఆస్తి నష్టాన్ని అంచనావేయలేదు. కానీ నగరంలో చాలా వరకు నిర్మాణాలు కాలి బూడిదయ్యాయి. హవాయిలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో లహైనా కూడా ఒకటి. దీంతో హోటళ్లు, రిసార్టులసంఖ్య కూడా ఎక్కువే. ఇప్పుడవన్నీ ధ్వంసమయ్యాయని చెబుతున్నారు.



# మినీట్రక్కు,భారీ వాహనం ఢీ పదిమంది మృతి, ఐదుగురికి తీవ్రగాయాలు

**అహ్మదాబాద్, ఆగస్టు 11:** గుజరాత్‌లోని బావ్లా బాగోద్రా హైవేపై జరిగిన ప్రమాదంలో పది మంది అక్కడికక్కడే చనిపోయారు. ఒకమినీట్రక్కు అటుగా వెళుతున్న భారీ ట్రక్కును ఢీకన్న కారణంగా ఈప్రమాదంజరిగింది. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక పోలీసులు ప్రమాదస్థలికి చేరుకుని వివరాలను సేకరించారు.మృతులను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఛోటిలా నుంచి తిరిగి వస్తుండగా ఈప్రమాదంజరిగింది. మృతిచెందినవారిలో ఐదుగురు మహిళలు, ఇద్దరు పురుషులు, ముగ్గురుచిన్నారులు ఉన్నారు. అహ్మదాబాద్ఎస్పి అమిత్‌కుమార్ వాసావా మాట్లాడుతూ రాత్రి 12 గంటలకు ఛోటిలా దర్శన్‌నుంచి తిరిగివస్తున్న కుటుంబం ఉన్న వాహనాన్ని ఒక మినీ ట్రక్కు ఢీకొట్టిందని తెలిపారు. ఐదుగురు గాయపడినవారిని బగోదరా ఆసుపత్రికి తరలించామని, ఇతర ప్రయాణీకులు సురక్షితమేనని తెలిపారు. మృతదేహాలను ఆసుపత్రులకు తరలించామని, అన్నీ పూర్తిచేసిన తర్వాత మృతుల కుటుంబాలకు అందచేస్తామని ఎస్పీ తెలిపారు.

# ఈక్వెడార్‌లో అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి హత్య

**క్విటో, ఆగస్టు11:** దాదాపు రెండేళ్లుగా హింసతో అట్టుడుకుతున్న దక్షిణ అమెరికా దేశం ఈక్వెడార్‌లో పరిస్థితులు తాజాగా మరింత దిగజారాయి. అక్కడ దుండగులు ఏకంగా దేశాధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న ఫెర్నాండో విలవిసెన్సియో అనే నాయకుడిని కాల్చి చంపారు. దేశ రాజధాని క్విటోలో రాజకీయ ప్రచార ర్యాలీ కొనసాగుతుండగా ఈ ఘోరం చోటు చేసుకుంది. అనంతరం బల గాలు జరిపిన కాల్పుల్లో ఓ అనుమానితుడు గాయపడి, కస్టడీలో ఉండగా మరణించాడు. మరో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. అధ్యక్ష ఎన్నికలకు రెండు వారాలకంటే తక్కువ సమయమే ఉన్న వేళ ఫెర్నాండో హత్యకు గురవడం కలకలం సృష్టిస్తోంది. దేశంలో సంక్షోభం మరింత ముదిరే అవకాశాలను పెంచుతోంది. ఫెర్నాండో హత్య నేపథ్యంలో ఈక్వెడార్‌లో అత్యయిక స్థితి విధిస్తున్నట్లు దేశాధ్యక్షుడు గిలెర్మో లాసో ప్రకటించారు. తాను అధికార పీఠమెక్కితే అవినీతి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కొరడా ఝుళిపిస్తానని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫెర్నాండో ఇటీవల పదేపదే చెప్పారు. ఆయన్ను చంపేస్తామంటూ కొన్ని ముఠాల నుంచి బెదిరింపులు కూడా వచ్చాయి. ఫెర్నాండో మరణంతో ప్రస్తుతం అధ్యక్ష ఎన్నికల బరిలో ఏడుగురు అభ్యర్థులే మిగిలారు.



# మోడీజీ! అద్వానీ లేఖను గుర్తుచేసుకోండి.. ఎన్నికల సంఘ నియామకాలపై జైరామ్‌రమేష్ ట్వీట్



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఎన్నికల సంఘంలో నియామకాలు బదలీలకు సంబంధించి ఆనాడు బిజెపి పార్లమెంటరీ పార్టీ నాయకునిగా ఎల్కే అధ్వాని నాటిప్రధాని మన్మోహన్‌సింగ్‌కు రాసిన లేఖను కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ విడుదలచేసారు. ప్రస్తుతం ఎన్నికల సంఘంలోని చీఫ్ కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకం, బదలీలు, ఇతర అంశాలకు సంబంధించిన సెర్చ్ కమిటీలో సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తిని మినహాయిస్తూ సవరణ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టడంపై జైరామ్‌రమేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి అత్యున్నతస్థాయి నియామకాలకు ఉన్నతస్థాయి కొల్లిజియం ఏర్పాటుకావాల్సి ఉందేనని ఆనాడు అధ్వాని తన లేఖలో వివరించారు. ఇపుడు ప్రతిపాదించిన బిల్లులో కేవలం రాష్ట్రపతి మాత్రమే ఎన్నికల సంఘం కమిషనర్లు, చీఫ్‌ను నియమిస్తారని నిర్ణయించారు. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని సిఫారసుచేసిన కేంద్రమంత్రి ఈకమిటీలో ఉంటారు. స్వతంత్ర ప్రతిపత్తికలిగిన ఎన్నికల సంఘం విదినిర్వాహణలో వీరి నియామకాల్లో కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం పెరుగుతున్నదని ఆనాడు అధ్వాని వివరించారు. జైరామ్‌రమేష్ ఈ లేఖను ట్వీట్‌చేస్తూ ఆనాడు అధ్వాని ప్రతిపాదనకూడా ఇపుడు మోడీ ప్రభుత్వం ఉల్లంఘించిందని, అంతేకాకుండా ఐదుగురుసభ్యులరాజ్యాంగ ధర్మాసనం తీర్పునుసైతం అతిక్రమించిందని ఆయన గుర్తుచేసారు. 2024 ఫిబ్రవరి 14న ఎన్నికల కమిషనర్ అనూప్‌చంద్రపాండే రిటైర్‌కానున్నారు. అప్పటికి ఆయనకు 65 ఏళ్లు వస్తాయి. దీనితో ఎన్నికల సంఘంలో ఖాళీ ఏర్పడుతుంది. వచ్చే ఏడాదే లోక్‌సభకు ఎన్నికలు కూడా జరుగుతాయి. ఇపుడు ప్రవేశపెట్టిన బిల్లుఎన్నికల సంఘాన్ని ప్రభుత్వ నియంత్రణలో ఉంచుకునేందుకే ప్రవేశపెట్టారని రమేష్ ఆరోపించారు.

# అధిర్‌రంజన్ సస్పెన్షన్ అప్రజాస్వామికం

## రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నాయకుడు ఆధిర్‌రంజన్‌చౌదరిని అనుచిత కారణాలపై సస్పెండ్‌చేసారనిరాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే వాదించారు. సభలో చౌదరి నీరవ్‌మోడీ అనే పేరును ఉదహరించారని, నీరవ్ అంటే హిందీలో శాంతి అనే అర్థం స్ఫురిస్తుందని అన్నారు. ముందురోజు ఆధిర్‌రంజన్‌చౌదరి లోక్‌సభనుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. ప్రధానిపై విమర్శల దాడితోపాటు ఇతర మంత్రులను కూడా విమర్శలతో కించపరిచారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఆధిర్‌రంజన్‌పై వేసిన క్రమశిక్షణ వేటును అప్రజాస్వామికమని, నమ్మదగినదిగాలేదని అన్నారు. తాను వినియోగించినపదాలు ఎక్కడా ప్రధానిమోడీని కించపరచలేదని అన్నారు. ఎవ్వరినీ నొప్పించలేదని అన్నారు.



తానేమీ తప్పుగా మాట్లాడలేదన్నారు. మోడీజీ మణిపూర్ సంఘటనపై నీరవ్‌గా కూర్చున్నారని అన్నానని, దాని అర్థం మౌనంగా ఉన్నారనేనని అంతేకానీ తాను ప్రధానిని కించపరిచేందుకు అనలేదన్నారు. ప్రధానికూడా తాను ఆయన్ను అవమానించానని ఎక్కడా ఫీల్‌కాలేదని అన్నారు. ఆయన దర్బారీలే కావాలని ఈప్రతిపాదన తెచ్చారని, సభా హక్కుల కమిటీకి నివేదించారని, అప్పటిరకూ తనను సస్పెండ్‌చేసారని ఆధిర్ చెప్పారు. రాజ్యసభలో ఈప్రస్తావన తెచ్చిన మల్లిఖార్జున్‌ఖర్గే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని చైర్మన్ జగదీప్‌ధంకర్‌కు విజ్ఞప్తిచేసారు. చౌదరిని సస్పెండ్‌చేయడంవల్ల ఆయన ఉన్న అనేక పార్లమెంటరీ కమిటీలనుంచి కూడా తొలగిస్తారని చెప్పారు.

# చైనా ఓ ఆర్థిక టైమ్‌బాంబ్: జో బైడెన్ తీవ్ర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, ఆగస్టు 11:** జనాభా, ఆర్థిక సమస్యలు చైనాను పేలడానికి సిద్ధంగా ఉన్న టైమ్ బాంబులా మార్చేశాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ పరిస్థితి మిగిలిన ప్రపంచాన్ని భయపెడుతోందన్నారు. గురువారం యూటాలోని పార్క్‌సిటీలో విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనాలో వృద్ధి మందగించిందని, దీనికి తోడు అక్కడ పనిచేసేవారి కంటే రిటైరైపోయేవారి సంఖ్యే అధికంగా ఉండడం సమస్యాత్మకంగా మారిందని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. ‘అత్యధిక నిరుద్యోగ రేటు కొనసాగుతోంది. దీంతో వారు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. అది ఏ మాత్రం మంచిది కాదు. సాధారణంగా చెడ్డవారికి సమస్యలుంటే, వారు మరింత చెడు పనులే చేస్తారు’ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజింగ్ చర్యలను వాషింగ్టన్ జాగ్రత్తగా గమనిస్తోందని, దాంతో పోరును కోరుకోవడం లేదని బైడెన్ వెల్లడించారు. బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టును ఆయన ఓ రుణ ఉచ్చుగా అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు కింద రుణం పొందాలనుకునే దేశాలు చైనా షరతులను కచ్చితంగా ఆమోదించాల్సి ఉంటుందన్నారు. అమెరికా సంస్థలు చైనాలో టెక్నాలజీ సంస్థల్లో



పెట్టుబడులు పెట్టడంపై ఆంక్షలు విధిస్తూ ఈ వారం బైడెన్ సర్కార్ ఉత్తర్వులు జారీచేసింది. చైనాతో సంబంధాలను కొంత మెరుగుపర్చుకొనేందుకు విఫలయత్నం చేసిన తర్వాతే ఈ ఉత్తర్వులు జారీ కావడం విశేషం. ఇప్పటి వరకు చైనాపై జోబైడెన్ చేసిన అత్యంత తీవ్రమైన వ్యాఖ్యలు ఇవేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# వాకింగ్ చేస్తుండగా, బిజెపి నేత దారుణ హత్య

లక్నో, ఆగస్టు 11: ఉత్తర ప్రదేశ్‌లో ఓ బిజెపి నేతలను ముగ్గు రు గుర్తు తెలియని వ్యక్తు లు దారుణంగా హత్య చేశారు. అందరూ చూస్తుం డగానే తుపాకీతో కాల్చి అక్కడి నుంచి పరారయ్యారు. గురు వారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. మొరాదా బాద్ ప్రాంతంలెఓ తన నివాసం ముందు బిజెపి నేత అనూజ్ చౌదరి తన సోదరుడితో కలిసి వాకింగ్ చేస్తుండగా, ముఖానికి మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఆయన్ను అనుసరించి వెనుక నుంచి కాల్చారు కిందపడిపోగానే మరో రెండు సార్లు కాల్చి పరారయ్యారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తర లించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానిక సిసి టివి కెమెరాల్లో రికార్డయ్యాయి. వీటి ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకునేందుకు ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇది రాజకీయ హత్యేనని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన అనూజ్ చౌదరి స్థానిక రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. గతంలో తనకు ప్రాణహానీ ఉంని సంభాల్ పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. బిజెపి అగ్రనేతలతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అప్పట్లో ఆయనకు భద్రత కల్పించారు.

# మాజీ మంత్రి నవాబ్‌మాలిక్‌కు బెయిల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** మహారాష్ట్ర మాజీ మంత్రి నవాబ్‌మాల్లిక్‌కు మనీలాండరింగ్‌కేసులో సుప్రీంకోర్టు వైద్యకారణాల రీత్యా బెయిల్‌మంజూరుచేసింది. ఎన్సీపీ సీనియర్ నాయకుడు అయిన మాల్లిక్‌ను ఇడి అధికారులు 2022 ఫిబ్రవరిలో అరెస్టుచేసారు. ఉగ్రనేత దావూద్ ఇబ్రహీంతో అయనకు సంబంధాలున్నాయని హవాలా లావాదేఈలున్నాయని ఈడీ అధికారులు కేసులునమోదుచేసారు. ఎన్సిబి జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడేపై నవాబ్ మాల్లిక్ ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. సర్వీసులో ఆయన అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలుచేసారు. మంబయి కోస్తాతీరంలో 2021 అక్టోబరులో నిలిచిన ఉన్న క్రూయిజ్ ఓడపై దాడులునిర్వహించి షారూక్‌ఖాన్‌కుమారుడిని అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ఆసమయంలోమాలిక్ అల్లుడు సమీర్‌ఖాన్‌ను కూడా ఎన్సీబీ అధికారులు అరెస్టులుచేసారు.ఈ ఏడాది జులైలో బాంబే హైకోర్టు ఆతనికేసును విచారణచేస్తూ ఆయనకు వైద్యకారణాలరీత్యా ప్రత్యేక వైదక్యసాయం అందించాల్సి ఉందని, ఆయన జీవించే హక్కును ఎవ్వరూ తొక్కిపెట్టలేరని అభిప్రాయపడింది. అయినా కూడా హైకోర్టు ఆయనకు బెయిల్ నిరాకరించింది. ఆయనకు తీవ్రస్థాయి రుగ్మతలేవీలేవని అందుకు బెయిల్ అవసరంలేదని చెప్పింది. మాల్లిక్ లీగల్ బృందం ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, ఆయనకు మూడో దశ కిడ్నీ వ్యాధులు ఉన్నాయని నివేదికలతో సహా అందచేసారు. అయినా కూడా హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాల్లిక్‌కు బెయిల్ మంజూరయింది.

# ట్రాఫిక్ అదుపునకు ఇంద్రకీలాద్రి రోడ్లకు బారికేడ్లు


చైర్మన్‌కు అన్నదాన విరాళం అందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 11, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి రోడ్లకు ట్రాఫిక్ అదుపునకు ఇరువైపులా భారికేట్లను దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో తయారు చసి ఎస్ఆర్ మీడియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సత్యారెడ్డి ద్వారా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఆ క్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ పర్యవేక్షణలో పాల్గొని ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

– నిత్యాన్నదానానికి విరాళం :

దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎస్ జైన్ కుటుంబ సభ్యులు రు.1,00,000/-ల విరాళాన్ని ఆలయ చైర్మన్, కర్నాటి రాంబాబుకు అందజేశారు. దాతలకు అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనా నంతరం అమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

– శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థ శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెహెచ్ మునియప్ప రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, దేవదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ రాగా, ఆలయ అధికారులు వారలను ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి కృషి

## జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సైనికుల సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సేవ చేయడానికి తాము నిరంతరం సిద్ధంగా వున్నామని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ



అమరవీరుల స్థూపంను ప్రారంభించి నివాళులు అర్పించి సెల్యూట్ చేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ చరణ్, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు.

చరణ్, రాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. చిత్తూరు ప్రైవేటు బస్టాండ్‌కు సమీపంలో శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, వెంకటేగౌడలు, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డిలతో కలిసి అమర వీరుల స్థూపంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ అమర వీరులు దేశానికి చేసిన సేవలను మననం చేసుకొని వారి కుటుంబాల సంక్షేమంకు కృషి చేస్తూ నిరంతరం ముందడుగు వేస్తున్నామన్నారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమంది అమర వీరులు వున్నారని, అలాగే ఇప్పటికీ దేశ సేవలో వున్న వారు జిల్లాలో భారీ సంఖ్యలో వున్నారని, ఇందుకు స్మారక చిహ్నం ఏర్పాటు కార్యక్రమానికి తాను హాజరు కావడం ఆనందంగా వుందన్నారు. సైనికుల త్యాగ నిరతి దేశానికి గర్వకారణమన్నారు. యుద్ధాలు, టెర్రరిస్టుల చేతుల్లో అనుకోకుండా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు వారి సేవ కోసం నిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి వారు స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలనుకొంటే వారికి ప్రభుత్వం సహకరించి స్థలం ఇస్తుందన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం సందర్భంగా దేశ సేవలో కొల్పోయిన వారిని స్మరించుకోవడం జరుగుతోందన్నారు. జిల్లా కేంద్రం చిత్తూరులో ఇలాంటి గొప్ప కార్యక్రమంను ఏర్పాటు చేయడం సంతోషంగా వుందన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ యుద్ధాలు, ఇతర దేశాల నుండి వచ్చే ముప్పును ఎప్పటికప్పుడు కనుక్కొని మనల్ని క్షేమంగా వుంచుతున్న సైనికులు, మాజీ సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు.

సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు ఎదైనా సమస్య వస్తే దానిని పోలీసు శాఖ ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించడానికి సిద్ధంగా వుందన్నారు. విశిష్ట సేవా గ్రహీత, చిత్తూరు జిల్లా మాజీ సైనికుల సంఘం డైరెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఇటీవల విధి నిర్వహణలో వున్న ముగ్గురు సైనికులు మృతి చెందారని, ప్రభుత్వం సకాలంలో స్పందించి వారి కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని,

మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించడానికి సైతం ప్రభుత్వం తగిన శ్రద్ద వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యుటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా మాజీ సైనిక సంక్షేమ అధికారి విజయశంకర్‌రెడ్డి, కార్పొటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడిన వీఆర్వో



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ప్రకాశం జిల్లా కనిగిరి మండలం ఏరువారిపల్లె విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కాసు వేణుగోపాల్‌రెడ్డి ఒక రైతు వద్ద లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం కనిగిరి కపిలా లాడ్జి వద్ద శుక్రవారం చోటు చేసుకోంది. ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామానికి చెందిన వీరంరెడ్డి చిన్న లక్ష్మిరెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి వాళ్ళ పెదనాన్న రామిరెడ్డి వార్లకు 5.72 ఎకరాలు భూమి కలదన్నారు. ఆ భూమి నిమిత్తమై 2.73 ఎకరాల సెంట్లు ప్రకారం విడివిడిగా భాగపంపకాల కొరకు పట్టాదారు పాస్‌పుస్తకాలు కావాలని వారు తీర్మాణం చేసుకోవడం జరిగింది. ఈ విషయమై వీఆర్వో కాసు వేణుగోపాల్‌రెడ్డిని గోసులవీడు సచివాలయ వాలంటీరుగా పనిచేస్తున్న వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి కలవడం జరిగిందన్నారు. అందు నిమిత్తమై వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి భాస్కర్‌రెడ్డిని రూ.31 వేలు లంచం కావాలని కోరడం జరిగిందన్నారు. ఈ నెల 9న ఏసీబీ వారికి వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డిపై లంచం అడిగినట్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వారి ఫిర్యాదు నిమత్తం శుక్రవారం వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి వద్ద కపిలా లాడ్జి సమీపంలో రూ.21వేలు లంచం తీసుకుంటున్న వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డిని అటాక్ చేసి అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శ్రీనివాసరావు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వెంటనే వారి డిపార్టుమెంటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అపర్ణ వారు వేణుగోపాల్‌రెడ్డి ఊరికి వెళ్లి వారి ఇంట్లో బీరువాలో తనిఖీ చేయగా పది ఈపాస్ పుస్తకాలు బీరువాలో ఉన్నట్లు తెలియజేయడం జరిగింది. తహశీల్దార్‌ను పాస్ పుస్తకాల గురించి అడుగగా సంబంధిత రైతులకు ఇవ్వమని కొన్ని నెలల కిందటే పాస్ చేశామని, అవి వీఆర్వో దగ్గర ఉంచుకొని కాలయాపన చేయడం జరిగిందన్నారు. వీఆర్వో జేబులో అదనంగా రూ.32,300లు ఉండటం కొసమెరుపు.

# ఎస్పీ బాల సుబ్రమ్మాణ్యం పేరుతో స్కూల్‌ని ప్రారంభించిన ఎఎన్‌యు


సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్‌ను సన్మానిస్తున్న ఏఎన్యూ విసి ప్రొఫెసర్ రాజశేఖర్,అధికారులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 11, ప్రభాతవార్త : వరి సిటీలో శుక్రవారం ఘనంగా పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్యవిగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది.విశ్వవిద్యాలయంలో గాన గంధర్వ పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ ఫెరా ఫ్రర్మింగ్,ఫైన్ ఆర్ట్స్ ప్రారంభించారు.కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ప్రముఖ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాధవపెద్ది మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎస్పీబాల సుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ ఫెర్ఫార్మింగ్,ఫైన్ ఆర్ట్స్ ప్రారంభించడం ఎంతో శుభపరిణామమని,ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం వంటి మహానీయుని కాంస్య విగ్రహం ఆవిష్కరించడం ఎంతో సంతోషాని చ్చిందన్నారు.ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ కృషి,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు.ఎస్పీ బాలు నుండి నేటి విద్యార్థులు సంస్కారాన్ని,ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నడవడికను నేర్చుకోవాలని సూచించారు.చదువు సంస్కారాన్ని నేర్పుతుందని ఎలా జీవించాలో తెలియజేస్తుందని విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని తెలిపారు.విద్యార్థులు చదువుకున్న చదువు కేవలం డబ్బు సంపాదనకే కాక ఇలాంటి సంగీత సాహిత్య,అభిలాషలతో కూడిన చదువు మనస్సు నింపుతుందని తెలిపారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఐ అండ్ పిఆర్ కమీషనర్ విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తంచేశారు.ప్రతి మనిషికి సంతృప్తిని ఇచ్చేవి సంగీత సాహిత్య లలిత కళలని అలాంటివి నేర్చుకునేల విశ్వవిద్యాలయం కళాశాలను ఏర్పాటుచేయడం సర్వదా హర్షణీయం అని కొనియాడారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ ఎస్పీ బాలు గొప్పతనాన్ని,గాన గంధర్వ పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ ఫర్ఫార్మింగ్,ఫైన్ ఆర్ట్స్ ఆవశ్యకతను వివరించారు.కార్యక్రమానికి ఫర్ఫార్మింగ్ ఫైన్ ఆర్ట్స్ విభాగ సంచాలకులుగా పాత్రికేయ విద్యా విభాగాధిపతి ఆచార్య జి.అనిత అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,విశ్వవిద్యాలయ ప్రవార్యులు,ఆచార్యులు,బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# వ్యవసాయ కళాశాలలో నా భూమి - నా దేశం

## -వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి

**తిరుపతిరూరల్, ఆగష్టు11 ప్రభాతవార్త:** వ్యవసాయ విద్యార్థులు దేశాన్ని ప్రేమించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం వ్యవసాయ కళాశాలలో నా భూమి – నా దేశం కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి పది రకాల పండ్ల జాతి మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, అమర వీరుల ప్రాణ త్యాగాలను కొనియాడారు.

# శ్రీకాళహస్తిలో పంచాయతీలన్నీ వైఎస్సార్సీ ఖాతాలోకి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గతంలో మిగిలిన గ్రామ సర్పంచ్‌లు, వార్డులసభ్యుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ చతికిల పడింది.నామినేషన్లు కూడా సక్రమంగా నింపలేక చివరకు రోడ్డు మీద కూర్చొని ధర్నాలు చేసే దుస్థితికి దిగజారింది.దాంతో వార్డు సభ్యులు సర్పంచ్ పదవులన్నీ అధికార వైకాపా ఖాతాలో పడింది. ఎన్నికల్లో అధికార పార్టీ వ్యూహాలు తెలిసినప్పటికి అందుబాటులో ఉండాల్సిన శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు లేకపోవటంతో ద్వితీయశ్రేణి నాయకులను అధికార పార్టీ నాయకులు,అధికారులు,పోలీసులు ఊపేసారు. ఎన్నికలంటే నామినేషన్ల పర్వం నుంచి ప్రారంభమౌతుంది.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం పెనుమల్లాం, శ్రీకాళహస్తి మండలంలోని పంచాయతీలు అన్ని వైకాపా ఖాతాలో పడ్డాయి.

ఎన్నికలు జరిగిఉంటే ఎవరి సత్తా ఏమిటో తెలిసేది?!

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పంచాయతీల్లో మిగిలిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా గురువారం నామినేషన్ల పర్వం జరగాల్సి ఉంది. అయితే ఇక్కడ సజావుగా ఎన్నికలు జరిగి ఉంటే ఏ పార్టీ సత్తా ఏమిటి? ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారు? అనే అంశాలు తేటతెల్లమయ్యేది. కానీ తెలుగుదేశం పార్టీ నాయకత్వ లోపంతో అన్ని అదికార పార్టీ ఖాతాలోకి పోయాయి.ఏర్పేడు,శ్రీకాళహస్తి మండలంలోని కొన్ని పంచాయతీలకు జరగాల్సిన ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగిన నామినేషన్ల పర్వం ప్రహసనంగా మారింది. అధికార పార్టీ తమ సత్తాచాటుకొని ఎన్నికలు జరగాల్సిన చోట ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిల్చుకున్నారు.దాంతో దాదాపు ఆ స్థానాలు వైకాపా ఖాతాలో ఏకగ్రీవాలే.ఏర్పేడు మండలంలోని పెనుమల్లం పంచాయతీకి సర్పంచ్ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకు నోటిఫికేషన్ జారి చేసారు. గురువారం నామినేషన్ల సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది.గిరిజన మహిళలకు రిజర్వ్ కాబడిన ఈ సీటుకు తెలుగుదేశం అభ్యర్థి నామినేషన్‌ను చించివేసారని దేశం నాయకులు ఆందోళనకు దిగారు.ఇక్కడ అధికారులు అందించిన సమాచారం మేరకు రెండు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. కాగా శ్రీకాళహస్తి మండలంలోని జగ్గరాజుపల్లి, బొక్కసం పాళెంలలో రెండు వార్డులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి రఫీఖాన్ తెలిపారు.బొక్కసం పాళెం వార్డుకు దుర్గం


తొట్టంబేడు మండలంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ దృశ్యం

నాగమ్మ,జగ్గరాజుపల్లికి ఎస్‌సి ఉమెన్ యానాది బుజ్జమ్మలు ఏకగ్రీవం అయినట్లు తెలిసింది.

పరిశీలనలో తొట్టంబేడు దేశం అభ్యర్థులు గల్లంతు:

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని పెన్నల పాడు పంచాయతీ సర్పంచ్‌కు ఎన్నికలు జరగాల్సి ఉండగా నామినేషన్ల పర్వం వరకు సాగింది. అయితే శుక్రవారం పరిశీలన సందర్భంగా అధికార పార్టీ తమ సత్తాచాటింది. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నామినేషన్లు సక్రమంగా లేదని తిరస్కరించారు.కారణాలు ఇలా ఉన్నాయి. తెలుగుదేశం తరఫున ఇద్దరు టి.విజయ(కొన్నలి),ఎం.సరోజ(పెన్నల పాడు)లు నామినేషన్లు దాఖలు చేసారు. అయితే నిష్ణాతులున్నపార్టీలో నామినేషన్లు కూడా సక్రమంగా నింపుకోలేని దుస్థితి చోటు చేసుకుంది.ఇది కూడా పరిశీలించుకునే స్థితిలో తెలుగుదేశం పార్టీ లేదా? అనే విమర్శలు చోటు చేసుకున్నాయి.విజయ ఓటర్ కార్డులో ఓ రకం సంతకం నామినేషన్ ఫారంలో మరో రకం సంతకం ఉండటంతో తిరస్కరించారు.

అంతేకాక సాక్షి సంతకాలు ఫోర్జరి అని ఫిర్యాదులు అందాయి. మరో అభ్యర్థి రాజమ్మ నో డ్యూస్ సర్టిఫికేట్లు పొందుపరచలేదని అధికారులు తిరస్కరించారు. అంటే తెలుగుదేశం పార్టీలో నామినేషన్లు కూడా సక్రమంగా పూర్తి చేయలేని స్థితిలో ఉన్నారా? అని పరిశీలకులు చర్చించుకుంటున్నారు.ఇక్కడ అధికార పార్టీ వారు రెండు నామినేషన్లు దాఖలు చేయగా మోహనమ్మ అనే మహిళ సమర్పించిన నామినేషన్లలో ఖాళీలను వదలి పెట్టారు.

# ప్రజాక్షేత్రంలో చంద్రబాబు అలుపెరుగని పోరాటం

## జలపోరాటంతో వెల్లివిరిసిన ప్రజాచైతన్యం - టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నిరంతరం ప్రజాక్షేత్రంలో నవ్యాంధ్ర విధ్వంసానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పోరాట పటిమను చూసి ప్రజలు విస్మయంచెందుతున్నారని, పదిరోజుల జలపోరాటంతో ప్రజాచైతన్యం వెల్లివిరిసిందని ఆంధ్రప్రదేశ్ తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు వేసే ప్రతి అడుగు యజ్ఞసమానమే అన్నారు. నిత్యకృషీవలుడు, నిరంతర పోరాటయోధుడు అని అన్నారు.. జగనాంధకారం త్వరలో వీడిపోతుందని ప్రజలకు చంద్రబాబు భరోసా నిచ్చారన్నారు. తమ నేత చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నా లేకున్నా విరామం లేకుండా కష్టపడతారని, గత 40ఏళ్లకు పైగా ఆయన రాజకీయ జీవితాన్ని గమనించిన వారందరికీ తెలుసు అని అన్నారు. వయసు మీరుతున్నా, గత రెండేళ్లుగా జగన్‌రెడ్డి దెబ్బకు విధ్వంసమైన నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు చేస్తున్న శ్రమ ప్రజలకు, రాజకీయ నాయకులకు కూడ విస్మయానికి గురిచేస్తోందన్నారు.. అందరి నోళ్లల్లో ఒకటే ప్రశ్న అని, ఈ వయసులో చంద్రబాబుకు అంత శక్తి, అంత ఉత్సాహం ఎలా వస్తున్నాయని అంటున్నారని అన్నారు. ఏ వ్యక్తికైనా సామాజికహితం కోసం బలమైన దీక్ష ఉన్నపుడు ఆ వ్యక్తి సహజశక్తి పదిరెట్లు పెరుగుతుందని నిపుణుల అభిప్రాయం అన్నారు. ఈ సూత్రం 72ఏళ్ల యువకుడు చంద్రబాబుకు పూర్తి అన్వయిస్తుందని వారంటున్నారని పేర్కొన్నారు.

చంద్రబాబు దీక్ష-వికసిత నవ్యాంధ్ర:

రేయింబవళ్లు శ్రమించి నూతన నవ్యాంధ్ర కోసం పక్కా ప్రణాళికలు రూపొందించి కొద్దికాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటపై పరుగులెత్తించారని అన్నారు. అయితే 2019 ఎన్నికల్లో ప్రజల ఆలోచన వేరుగా ఉండటంతో నవ్యాంధ్ర గాడి తప్పిందన్నారు. దీంతో తాను కల చెదిరిపోవటంతో చంద్రబాబు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని అన్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్షనాయకుడిగా రెట్టించిన పట్టుదల, శక్తితో రోడ్డెక్కి ప్రజలను చైతన్యంతులను చేసి నవ్యాంధ్ర విధ్వంసాన్ని అడ్డుకోవటానికి నిరంతరం చంద్రబాబు శ్రమిస్తున్నారని అన్నారు. కాగా , ప్రజావ్యతిరేకత పెల్లుబుకి తనకు అధికారగంధం తప్పదని భావించిన జగన్‌రెడ్డి ఇంకా దిగజారి చంద్రబాబుపై దాడుల తీవ్రతను ఉధృతం చేశారన్నారు.

జలం కోసం.. జనం కోసం..

రాష్ట్రంలో దాదాపు 70శాతం మంది ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి ఇప్పటికీ జీవిస్తున్నారని అన్నారు. రైతు బాగుంటేనే పేదలు, కూలీలు సుఖంగా ఉంటారనేది సర్వవిధితం అన్నారు.. దీనికి సాగునీటి లభ్యత అత్యవసరం అనానరు. ఈ కనీస జ్ఞానం కూడా లేని సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ విధ్వంసం చేశారన్నారు. వ్యవసాయరంగం కోలుకోలేకపోతే నవ్యాంధ్ర ప్రగతి పూర్తిగా కుదేలవుతుందని ఆందోళన చెందిన చంద్రబాబు జగన్ విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావటం కోసం నాలుగంచెల ప్రణాళిక రూపొందించారని అన్నారు.. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై ఈ నెల మొదటిన యుద్ధభేరి యాత్ర ప్రారంభించక ముందు కేంద్రపార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాల్లో పూసగుచ్చినట్టు వివరించారని తెలిపారు. 10 రోజుల యుద్ధభేరియాత్రలో 20 జిల్లాల్లో 3వేల కి.మీ ప్రయాణంచేసి, 15 ప్రాజెక్టులు సందర్శించి, 35 ప్రెజెంటేషన్లు,, రోడ్‌షోలు, బహిరంగసభల ద్వారా సమస్యను క్షేత్రస్థాయికి తీసుకెళ్లటంలో చంద్రబాబు విజయం సాధించారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 69 ప్రధాన నదులను పోలవరం కేంద్రంగా అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు నీరు ఏవిధంగా అందించవచ్చునో చంద్రబాబు వివరింగా తెలిపారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు సాంకేతిక అంశాలను వివరించినపుడు నిపుణులు, పాత్రికేయులు, సామాన్యులు కూడ ఆశ్చర్యపోయారని, ఒక ఇరిగేషన్ ఇంజనీర్‌కూడ చెప్పలేని విధంగా అందరికీ అర్థమయ్యేలా చంద్రబాబు చెప్పినతీరు అందరినీ ఆకట్టుకుందన్నారు. నవ్యాంధ్ర ఉన్నతికోసం వయసుని కూడ లెక్కచేయకుండా ఆ విధంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న చంద్రబాబుని అడ్డుకోవటానికి ఆయనపైనా కుట్రపూరితంగా హత్యాయత్నం కేసులు పెట్టి నీచస్థాయికి సిఎం జగన్‌రెడ్డి దిగజారారని పేర్కొన్నారు. చంద్రబాబు పులిచింతల ప్రదర్శన భారీగా విజయవంతం కావటంతో బెంబేలెత్తిన జగన్ శిబిరం అంగళ్లు, పుంగనూరు వద్ద ఆయన్ని అంతంచేయాలని చూసి వీలుకాక, తిరిగి ఆయనపైనే హత్యాయత్నం కేసుపెట్టారన్నారు. ఈ కేసులు ఏ శిక్షాస్మృతి ప్రకారం నమోదు చేశారో న్యాయకోవిధులు ఎవరికీ అర్థంకావటం లేదన్నారు.

# రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న బిజెపి

## ఆ పార్టీ చేతిలో వైఎస్సార్సీ, టిడిపిలు కీలు బొమ్మలు: తులసిరెడ్డి

**కడప, ఆగస్టు 11 ప్రభాతవార్త :** రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం చేసిందని, వైకాపా, టిడిపిలులు రావు, కేతువులాగా దాపురించాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మిడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన చెన్నూరులో శుక్రవారం సమన్వయ కమిటి సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బిజెపి రాష్ట్రానికి సంజీవి లాంటి ప్రత్యేక హోదును తిలోదకలిచ్చిందన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌కు స్వస్తి పలికిందని దుగరాజు పట్నం ఓడ రేవు ఊసు లేదన్నారు. రాయలసీమ ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పోలవరం ప్రశ్నర్థకమైందని విశాఖ రైల్వేజోన్ జాడ లేదని ఆంధ్రుల ఆత్మాభిమానికి ప్రతీకగా ఉన్న విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెడుతుందని ఆంధ్రా బ్యాంకును కాలగర్భంలో కలిపిన ఘనత బిజెపిదేనన్నారు. 67 సంవత్సరాల కాలంలో 13 మంది ప్రధాన మంత్రుల నేతృత్వంలో దేశం కోసం 46 లక్షల కోట్లు అప్పు చేస్తే కేవలం 8 సంవత్సరాల కాలంలో దేశంలో ఎటువంటి అభివృద్ధి చేయకపోగా మోడీ ప్రభుత్వం ఒక కోటి 9 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. బిజెపి దేశాన్ని అమ్మకానికి పెట్టిందని అందులో ప్రభుత్వ రంగ సంస్థలను, విమాన, నౌకాశ్రయాలు, రైల్వే స్టేషన్లను అమ్మేస్తున్నదన్నారు. నానాటికి నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. పెట్రోలు, డీజల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టిడిపి, జనసేనలు రాష్ట్రానికి ఏ అభివృద్ధి పథకాలు సాదించేందుకు ముందుకు పోలేదన్నారు. బిజెపి చేతిలో కీలు బొమ్మలన్నారు. కావున ప్రజలు జరుగుతున్న పరిణామాలను గమనించి ఆయా పార్టీలకు తమదైన ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలన్నారు. ఇలాగే కొనసాగితే అటు దేశంలోను ఇటు రాష్ట్రంలోనూ కరువులు విలయతాండవం చేస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆగిపోయిన పథకాలన్నిటిని పూర్తి చేస్తామన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం రూపుదిద్దు కుంటుందన్నారు. ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ, రూ.500లకు గ్యాస్ ఇస్తామన్నారు.

# టిటిడి చైర్మన్ పదవికి బిసిలు పనికిరారా?

## కీలక పదవులు మీ సామాజిక వర్గానికేనా? -టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 11 ప్రభాతవార్త:** బిసిలే తమ పార్టీకి బలమని,వారి అండదండలతోనే తాను ముఖ్యమంత్రి అయ్యానని చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి..టిటిడి చైర్మన్ పదవిని ఎందుకు బిసిలకు కేటాయించలేదో చెప్పాలని,ఆ పదవికి బిసిలు పనికిరారని మీరు భావిస్తున్నారా?అని టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం ప్రశ్నించారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో టిటిడి చైర్మన్‌గా బిసిలు పనికిరారా అంటూ బిసి నేతలతో కలిసి ప్లకార్డులు ప్రదర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో 14 ఏళ్ల టిడిపి అధికారంలో ఉండగా టిటిడి చైర్మన్లుగా బిసిలైన కాగిత వెంకట్రావు,పుట్టా సుధాకర్‌యాదవ్,చదలవాడ కృష్ణమూర్తిలను నియమించడం జరిగింది.అయితే వైసిపి అధికారంలోకి రాగానే టిటిడి చైర్మన్‌గా తన బాబాయి అయిన వైవి.సుబ్బారెడ్డిని రెండు సార్లు నియమించారు.ఆయన పదవీకాలం పూర్తవగానే మరో బంధువైన ప్రస్తుతం తిరుపతి ఎమ్మెల్యేగా ఉన్న భూమన కరుణాకర్‌రెడ్డిని టిటిడి చైర్మన్‌గా చేశారు.గతంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు చైర్మన్‌గా ఒకసారి టి.సుబ్బరామిరెడ్డిని,మరోసారి భూమన కరుణాకర్‌రెడ్డిని చేశారు.దీనిని బట్టి మూడుసార్లు టిడిపి బిసిలకు చైర్మన్‌గా అవకాశం కల్పిస్తే..జగన్ తన కుటంబ సభ్యులకే చైర్మన్ పదవి కట్టబెట్టారన్నారు.



# చంద్రబాబుకు విమానాశ్రయంలో టీడీపీ శ్రేణుల వీడ్కోలు

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా విమానాశ్రయంలో ఉత్తరాంధ్ర పర్యటన ముగించుకుని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరిగి ప్రయాణం అయ్యారు. వారిని మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు వీడ్కోలు శుక్రవారం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో 370 మిలియన్ డాలర్ల జట్టు ఎగుమతి

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



భారతదేశం నుంచి గడిచిన 5 సంవత్సరాల్లో 370.11 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన మానవ జట్టు ఇతర దేశాలకు ఎగుమతి చేసినట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి అనుప్రియపేటుల్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయ సాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 2018-19లో 34.46 మిలియన్ డార్లు 2019-20లో 5.70 మిలియన్ డాలర్లు, 2020-21లో 11.65 మిలియన్ డాలర్లు 2021-22లో 149.07 డాలర్లు 2022-23 అత్యధికంగా 169.23లో అత్యధికంగా మిగతా 11లో

# ఎన్నికలెప్పుడొచ్చినా విజయం వైసీపీదే... ఉపముఖ్యమంత్రి బూడి

- కుల, మతాలకతీతంగా పథకాల అమలు - ఇది జగనన్న చరిత్ర - నాడు - నేడుతో ప్రభుత్వ పాఠశాలల వైపే పిల్లల చూపు

- టీడీపీ పాలనలో జలగలాల్లో జన్మభూమి కమిటీలు : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





11లో

# రుషికొండ పర్యాటక ప్రాంతాల పరిశీలనకు పవన్‌కళ్యాణ్‌కు పోలీస్‌ల నో

## పర్యాటక శాఖ అనుమతి కావాలన్న పోలీసులు







జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త

రుషికొండ ప్రాంతంలో నిర్మించిన నిర్మాణాల పరిశీలనకు వెళ్ళేందుకు పర్యాటక శాఖ అనుమతి లేదని జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌కు పోలీసులు అడ్డుకున్నారు. ఆయన పరిశీలనకు వెళ్ళే మార్గంలో బారికేడ్లు పోలీస్‌లు అడ్డుగా ఏర్పాటు చేశారు. పోలీసులు అడ్డుకున్నప్పటికి రుషికొండ ప్రాంతంను పరిశీలించి వెళ్ళారు. ఆయన వెంట పార్టీ అధినాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### విశాఖ రుషికొండను సందర్శించడానికి పవన్ కళ్యాణ్‌కు షరతులతో అనుమతి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటనకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చినట్టు విశాఖపట్నం పోలీసులు తెలిపారు. జోడుగుళ్లపాలెం మీదుగా వెళ్లే క్రమంలో 8 వాహనాలకు అనుమతి ఇస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. జోడుగుళ్లపాలెం నుంచి రుషికొండ వద్దకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. పవన్ అభిమానులకు, అనుమతి నిరాకరించినట్టు పోలీసులు పేర్కొన్నారు. అంతకు ముందు పవన్ కళ్యాణ్ రుషికొండ పర్యటనపై ఉత్కంఠ కొనసాగింది. జోడుగుళ్లపాలెం జంక్షన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బారికేడ్లతో రోడ్డును పోలీసులు మూసివేశారు. రుషికొండ వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పారు. ఇంకా నోవోటల్‌లోనే పవన్ కళ్యాణ్ ఉన్నారు. పవన్ కళ్యాణ్ రుషికొండకు వెళ్లకుండా అడ్డుకుంటారేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేశారు.

# జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కామెంట్స్

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్ని ఇళ్లు కావాలి? పవన్ సర్క్యూట్ హౌస్ తాకట్టు పెట్టి ఇక్కడ నిర్మిస్తాడు పోలీసుల ఆంక్షల మధ్య విశాఖలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పర్యటన కొనసాగుతోంది. ఎట్టకేలకు ఆంక్షల మధ్య రుషికొండను పవన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రను దోపిడీ చేస్తున్నారు. రుషికొండపై నిర్మాణాలకు అన్ని అనుమతులు వచ్చాయా? తుపాన్లు వచ్చినప్పుడు రుషికొండ కాపాడుతుంది. ఉత్తరాంధ్ర భూములు అస్తులపై వైకాపా నేతల కళ్ళు పడ్డాయి ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. తెలంగాణను కూడా ఇలాగే దోచేశారు జగన్‌కు ఎన్ని ఇళ్లు కావాలి? రాష్ట్ర వ్యాప్తంగా దోచేశాడు. ఉత్తరాంధ్ర ప్రజలు అందరూ దృష్టి పెట్టాలి చట్టాలు కాపాడవలసిన ముఖ్యమంత్రి చట్టాలను ఉల్లంఘిస్తారు. రుషికొండ నిర్మాణం అంతా పూర్తిగా వైలేషన్ చేసి కట్టారు ఇక్కడ ప్రజలు శాంతి యుతంగా ఉన్న ప్రజలపై దోపిడి చేయడం జగన్ సర్కార్ అన్యాయం చేస్తుంది. మరోసారి రుషికొండలో జగన్‌పై ఘాటైన విమర్శలు చేశారు.

# పవన్ కళ్యాణ్‌కు విశాఖ పోలీసుల నోటీసులు

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు విశాఖ పోలీసులు నోటీసులు ఇచ్చారు. వారాహి యాత్రలో భాగంగా గురువారం జరిగిన సభలో పవన్ కళ్యాణ్ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారంటూ అభియోగాలు దాఖలు చేశారు. ఈమేరకు విశాఖ తూర్పు ఏసీపీ పవన్ కళ్యాణ్‌కు నోటీసులు అందించారు. బహిరంగ సభలో పవన్ నిబంధనలు ఉల్లంఘించారని, పవన్ ఇలా వ్యవహరించి ఉండకూడదని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు.

### రుషికొండ పర్యటనపై ఆంక్షలు

విశాఖలోని రుషికొండలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు. నగరంలోని జోడుగుళ్లపాలెం నుంచి ఎవరినీ అనుమతించబోమని పోలీసులు తేల్చి చెప్పారు. ర్యాడిసన్ బ్లూ హోటల్ నుంచి కేవలం పవన్ వాహనానికి మాత్రమే అనుమతి ఉందని పోలీసులు తెలిపారు. రుషికొండ ఎదురుగా ఉన్న రోడ్డులో మాత్రమే పవన్ వెళ్లనున్నారు.

# ఆరిలోవలో కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్



11లో



# వాసుపల్లికి ఆరు నెలలు జైలుశిక్ష

## రూ. 5 వేలు జరిమానా



విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు బిగ్ షాక్ తగిలింది. బోరా రామచంద్రారెడ్డిని కొట్టిన కేసులో ఏ2గా వున్న వాసుపల్లి గణేష్‌కుమార్‌కు విశాఖ రెండో అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పును వెల్లడించింది. అలాగే రూ.5 వేలు జరిమానా కూడా విధించింది. ఈ కేసులో జరిమానాతో సరిపెట్టమని వాసుపల్లి జడ్జిని ప్రాధేయపడ్డారు. ఈ అభ్యర్ధనను న్యాయమూర్తి తిరస్కరించారు. వాసుపల్లితో పాటు ఏ1గా వున్న ప్రధాన ముద్దాయి బోరా దుర్గారెడ్డికి కూడా ఆరు నెలల జైలును కోర్టు విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా రెండు నెలలు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు వెల్లడించింది.

# ఉత్తరాంధ్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులతో నాదేండ్ర భేటీ



విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులతో నాదేండ్ర మనోహర్ శుక్రవారం భేటీ అయ్యారు. విశాఖలోని ప్రముఖ త్రిస్టార్ హోటల్‌లో ఉత్తరాంధ్రలోని జనసేన పార్టీ సీనియర్ నాయకులతో భవిష్యత్ కార్యక్రమాలపై మనోహర్ మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖలో ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాల కార్యనిర్వహణపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే చంద్రబాబు ధ్యేయం

## తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ

విశాఖపట్నం ఆగస్టు 11, ప్రభాతవార్త

మహిళా సాధికారతే చంద్రబాబు ధ్యేయం అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గండి బాబ్జీ అన్నారు. మహాశక్తి కార్యక్రమంలో భాగంగా తెలుగు మహిళ చైతన్య రథయాత్ర కార్యక్రమం శుక్రవారం 31వ వార్డు జైల్ రోడ్డు ఉమెన్స్ కళాశాల దగ్గర బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు మహిళల సాధక బాధకాలు తెలుసు అని అధికారంలోకి రాగానే మహిళల స్థితిగతులు మార్చాలని మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి కార్యక్రమాన్ని చంద్రబాబునాయుడు రూపకల్పన చేశారని అన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న మహిళలు పడుతున్న ఇబ్బందులు చంద్రబాబు చూస్తున్నారని అటువంటి పరిస్థితి పునరావృత్తం కాకుండా చూడాలని మహాశక్తి కార్యక్రమం ద్వారా మహిళలను చైతన్యవంతం చేసే కార్యక్రమం చేపట్టారని అన్నారు. మహాశక్తి కార్యక్రమం గొల్లలపాలెం శెట్టిబలిజ కాలనీ అల్లూరి సీతారామరాజు ఆడిటోరియం పరిసర ప్రాంతాలలో జరిగింది. కార్యక్రమంలో సరపలి మహేష్ రమాదేవి, నాగమణి సాయి, అప్పారావు, ఎల్లజి, సౌత్ మహిళ ఇంచార్జి కేదారి లక్ష్మి, నకకాల సత్య, పుక్కల రాజేశ్వరి, రాజ్యలక్ష్మీ తిరుమలదేవి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు అభివృద్ధికి చిరువ్యాపారులు అడ్డంకి కాదు



**- చిరువ్యాపారుల సంఘంలో అన్నిపార్టీవాళ్ళు ఉన్నారు**
**- రోడ్డు అభివృద్ధి టిడిపి నేతలే ఆపుతున్నారని అనడం వైసిపి అసమర్థతకు కారణం**

పాయకరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త

పాయకరావుపేట మెయిన్‌రోడ్ అభివృద్ధికి చిరువ్యాపారులు ఎటువంటి అడ్డంకి కాదనిసంఘం నాయకులు గుల్లా నాగరాజు, బొక్కా గోవిందు, వరదా శంకరరావు అన్నారు. ఈ సందర్భంగా వీరంతా విలేఖరులతో మాట్లాడుతూ సంఘంలో అన్నిపార్టీలవాళ్ళు ఉన్నారని కేవలం టిడిపిని టార్గెట్‌చేసి వైసిపినేతలు మాట్లాడటం వారి చేతకానితనంఅన్నారు. చిరువ్యాపారులకు న్యాయం చేసి రోడ్డువేయమని చెప్పామే తప్పఏరోజు రోడ్డును అడ్డుకోలేదన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్ తోటనగేష్ ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డు కల్వర్టులు కట్టి విద్యుత్ స్తంభాలు వెనక్కి జరిపామనితరువాత మెయిన్‌రోడ్ గురించి ఎవరూ పట్టించుకోలేదన్నారు. వైసిపి చేతకాక నిందతమపై వేస్తుందని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ ప్రభుత్వానికి చిరువర్తకులు వత్తాసు పలకలేదని ఆ రోజు కూడా కోర్టుకు వెళ్ళామని గుర్తుచేశారు. వైసిపి నేతలు తమపై లేనిపోని ఆరోపణలు చేస్తే కోర్టు దిక్కారణనేరం కింద మళ్ళీ కోర్టును ఆశ్రయించాల్సివస్తుందని అన్నారు. ఆరోపణలు మానిచిరువ్యాపారులకు న్యాయంచేసి మెయిన్‌రోడ్ విస్తరణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూరా సుబ్రహ్మణ్యం, కిల్లాడ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్‌గా దోమాడ సుందరం నియామకం



పాయకరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త

కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్‌గా పాయకరావుపేటకు చెందిన దోమాడసుందరంను నియమిస్తూ దేవాదాయశాఖకమీషనర్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావంనుంచి ఆపార్టీ విజయం కోసం కృషిచేస్తున్న నాయకుల్లో ఒకరుగా దోమాడసుందరం వైసిపిలో గృహసారధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బిసికులానికి చెందినదోమాడసుందరరావు నియామకం ఇటు బిసివర్గీయులలోనూ అటు అగ్రవర్ణాలలోనూ హర్షధ్వనులు వ్యక్తం అవుతున్నాయి. పార్టీలో తనకు ఇంత గుర్తింపు ఇచ్చినందుకుఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మంత్రి గుడివాడ అమర్‌నాద్, ఎంపి సత్యవతి. మిగిలిననాయకులు అందరికీ దోమాడసుందరరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సినీరంగంలో తనకంటూ మంచి స్థానాన్ని మహేష్ బాబు సంపాదించుకున్నారు-వీసం రామకృష్ణ



నక్కపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త

చలన చిత్రనటుడు ప్రిన్స్‌మహేష్‌బాబు జన్మదిన వేడుకలను నక్కపల్లిలో అభిమానులుఘనంగా జరుపుకున్నారు. ఆర్టీసి కాంప్లెక్సు వద్ద ఏర్పాటుచేసిన కేక్‌ను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వీసంరామకృష్ణ కట్‌చేసి అభిమానులకు పంచారు. సినీరంగంలో తనకంటూ మంచిస్థానాన్ని మహేష్‌బాబుసంపాదించుకున్నట్టు వీసం రామకృష్ణ అన్నారు. భవిష్యత్ తరానికి ఆదర్శంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకుపోతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంటాతిరుపతిరావు, మేడేటిశంకర్, కొల్నాటితాతాజీ, తళ్ళాభార్గవ్, దేశెట్టిగంగానాగేశ్వరరావు,డాక్టర్ రఘు, నీలిఅశోక్, మనబాలతాతారావు. ముద్దాభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆ కాలనీలకు సిమెంట్ రోడ్లు

**ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రాంతవాసులు**



నక్కపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సచివాలయం పరిధిలో శెట్టిబలిజపేట, రజకపేటలలో సిమెంట్‌రోడ్లువేయడంతో ఆ ప్రాంతవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు సారధ్యంలో సర్పంచ్ ఏడిదనూకరత్నం ఆధ్వర్యంలో కార్యదర్శి మజ్జిశ్రీను పర్యవేక్షణలో ఆ కాలనీవాసులు అవసరాలను గుర్తించి రహదారులకు 15వ ఆర్థికసంఘం నిధులద్వారా సుమారు రూ3లక్షలను ఖర్చుచేసిరోడ్లు నిర్మించారు. వర్షంవస్తే కాలనీవాసుల ఇళ్ళల్లో నుంచి బైటకు రావడానికి బురద బురదగా ఉండేది. అటువంటి ఈ పరిస్థితులను గుర్తించిన పంచాయితీ నిర్వాహకులు సిమెంట్‌రోడ్లు నిర్మించేందుకు సిద్ధమై ఆరెండు కోలనీల్లోనూ యుద్ధప్రాతిపదికన రహదారులను నిర్మించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అయినంపూడి సురేష్‌రాజు, సర్పంచ్‌కుమారుడు ఏడిదసూర్యనారాయణ ఉన్నారు.

## మెదడువాపుతో వైద్యసేవలు పొందుతూ గిరిజన విద్యార్థి మృతి



రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు గ్రామానికి చెందిన కాకూరి లోహిత్‌కుమార్ (6) అనే గిరిజన విద్యార్థి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లలు వార్డులో మెదడువాపు వ్యాధికి వైద్యసేవలు పొందుతూ 10 తేదీన మరణించినట్లు సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. ఈవిషయంపై రంపచోడవరం అడిషినల్ డియంఅండ్‌హెచ్ డా.బాస్కర్, లాగరాయి పిహెచ్‌సి వైద్యాధికారి డా.రవీంద్రలను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా మెదడువాపు వ్యాధితో వైద్యసేవలు పొందుతూ మరణించినట్లు ధ్రువీకరించారు. గొబ్బిలమడుగు గ్రామానికి చెందిన కె.వీరబాబు, వెంకటలక్ష్మి గిరిజన దంపతులకు ఏకైక సంతానమైన లోహిత్‌కుమార్ అదే గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఇటీవల ఒకటో తరగతిలో చేర్పించినట్లు తల్లి వెంకటలక్ష్మి తెలిపారు. జ్వరం వస్తుండంతో ఏలేశ్వరంలో ప్రవేటు హాస్పటల్స్ కు వైద్యసేవలకు తీసుకుని వెళ్ళామన్నారు. మరలా ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అక్కడ అన్ని పరీక్షలను చేసారని, మెదడులో నీరు, వెన్నుపూసలో నీరు పట్టినట్లు వైద్యులు అన్నారని తల్లి వెంకటలక్ష్మి తెలిపారు. అక్కడ వైద్యసేవలు పొందుతూ లోహిత్‌కుమార్ మరణించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సచివాలయ పరిధిలో గల గ్రామాలన్నీ ఒకే పిహెచ్‌సిలో కలిపారని సర్పంచ్ సవిరాల చంద్రుడు అన్నారు. కాని దోనెలపాలెం, గొబ్బిలమడుగు, బోనంగిపాలెం గ్రామాలకు జెడ్డంగి పిహెచ్‌సికి అందుబాటులో ఉన్నాయని ఈపిహెచ్‌సిలో మూడు గ్రామాలను కొనసాగించాలని సర్పంచ్ చంద్రుడు అన్నారు. దోనెలపాలెం హెల్త్‌సబ్‌సెంటర్‌లో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని గడుఒకుర్తి పంచాయతీ సర్పంచ్ సవిరాల చంద్రుడు, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు అధికారులను కోరుతున్నారు.

## జెడ్డంగి పిహెచ్‌సిలో టైర్లు పాడయి కదలని అంబులెన్స్



రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ టైర్లు పాడయి పోవడంతో అంబులెన్స్ అలంకారంగా మిగిలింది. ప్రతీరోజూ ఈ పిహెచ్‌సి నుండి రోగులను అత్యవసర వైద్యసేవలకు అంబులెన్స్‌లో తరలిస్తారు. అంబులెన్స్ సమస్యను అడిషినల్ డియంఅండ్ హెచ్‌ఓ దృష్టికి తీసుకుని వెళ్ళామని డా.సుజి అన్నారు. మండలంలో లాగరాయి, రాజవొమ్మంగి, జెడ్డంగి పిహెచ్‌సిల్లో రాజవొమ్మంగి, జెడ్డంగి పిహెచ్‌సిలకు మాత్రమే అంబులెన్స్‌లు ఉన్నాయి. 108 వాహనం ఉన్నా అందుబాటులో ఉంటేనే ఉపయోగపడుతుంది. రహదారులు పరిస్థితులు దృష్ట్యా తరుచుగా అంబులెన్స్‌లు మరమ్మత్తులకు గురౌతున్నాయి. అంబులెన్స్ సమస్యను పిఓ దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందని అడిషినల్ డియంఅండ్‌హెచ్‌ఓ డా.బాస్కర్ అన్నారు.

## అక్రమంగా మట్టితరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



పాయకరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండలం కేశవరం గ్రామంలో చెరువుల్లో అక్రమంగా మట్టి తవ్వుతున్నరెండుట్రాక్టర్లను పాయకరావుపేట పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. మైనింగ్ అధికారులకు ఈట్రాక్టర్లు అప్పగించనున్నట్లుపోలీసులు తెలియచేసారు.

## సత్యవరంలో నా భూమి.. నా దేశం



పాయకరావుపేటరూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

పాయకరావుపేటమండలం సత్యవరం గ్రామంలో శుక్రవారం నాభూమి,,నాదేశం కార్యక్రమం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆగష్టు 9 నుంచి ఈ కార్యక్రమం జరగుతున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాంభశివరావు,ఎస్ఐ రమేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, రైతులు గ్రామస్తులు ఉన్నారు.

## ఆరు నామినేషన్లు యధాతథం : రిటర్నింగ్ ఆఫీసరు కె.తాతబ్బాయిదొర

రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీలో ఆరో వార్డు మెంబరు ఎన్నికకు వేసిన ఆరు నామినేషన్లు శుక్రవారం స్క్రూటినీ యధాతథంగా ఉన్నాయని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు కె.తాతబ్బాయిదొర తెలిపారు. 14 తేదీ సోమవారం నామినేషన్లు ఉపసంహరణ అనంతరం అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు జరుగుతుందన్నారు.

## క్షయరహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలి



**ప్రకృతి స్వచ్ఛందసంస్థ మండల కోఆర్డినేటర్ వినయ్‌కుమార్**

రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త

ఏజెన్సీలో గల అన్ని పంచాయతీలను క్షయరహిత పంచాయతీలుగా తీర్చిదిద్దటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని ప్రకృతి స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ వినయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలంలో రాజవొమ్మంగి, లబ్బర్తి, లాగరాయి, కింద్ర పంచాయతీల్లో సర్పంచులను ఆయన కలిసి క్షయ రహిత లక్ష్యాన్ని వివరించి తీర్మానం చేయించినట్లు తెలిపారు. దూసరపాము పంచాయతీలో సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలు ఉంటే సమీప పిహెచ్‌సిలో కాని, అడ్డతీగల సిహెచ్‌సిలో వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా మందులను వాడాలన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ 2030సం. నాటికి ప్రపంచంలో క్షయవ్యాధి లేకుండా చేయాలనే లక్ష్యంతో ఉందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తుడు నుంచి సగటున పదిమందికి వ్యాది వ్యాప్తి చెందుతుందన్నారు. ఆరోగ్యకరమైన సమాజం మన చేతుల్లోనే ఉందన్నారు. క్షయ నిర్మూలనకు అందరూ బాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి సర్పంచ్ మిరియాల సత్యవతి, లాగరాయి సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, కింద్ర సర్పంచ్ బూసరి సత్యనారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

## ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో శ్రావణమాసంలో ప్రత్యేకపూజలు



చోడవరం, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు సహస్ర డిపాలంకరణ జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శాంతాచార్యులు, వాసు తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్సవ కమిటీ పర్యవేక్షులు జయదేవ్, ఉత్సవ కమిటీ చైర్మన్ కందర్ప శంకర్ ఆధ్వర్యంలో శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు సహస్ర డీపాలంకరణ నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు తెలియజేశారు. శ్రావణమాసంలో వచ్చే నాలుగు శనివారాలు తెల్లవారు జాము నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పాలంకరణ చేసి సాయంత్రం ఏడు గంటలకు సహస్ర దీపాలంకరణ (ఊంజలసేవ) వైభవంగా జరుగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. భక్తులందరూ వచ్చి స్వామివారిని దర్శించుకుని సహస్ర దీపాలంకరణలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్దమే: సురేష్



గాజువాక, ఆగష్టు 11, ప్రభాతవార్త

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని జీవీఎంసీ 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పీవీ సురేష్ అన్నారు. వార్డు పరిధిలోని అశోక్‌నగర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీవీ సురేష్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో భాగంగా కాలనీలో మంజూరు చేయించిన అభివృద్ధి పనులు వివరాలను అడిగి తెలుసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చేస్తానన్నారు. రాజకీయాలతో సంభందంలేకుండా నిత్యం స్ధానిక స్ధానిక ప్రజలకు అందుబాటులో ఉంటానని, రాజకీయ రణరంగంలో గెలిచినా, ఓడినా కూడా ఇక్కడే ఉంటూ ఇక్కడి ప్రజలతో మమేకమై జీవించే తత్వాన్ని కలిగి ఉండి నిస్వార్ధ భావజాలంతో పనిచేస్తున్న తన పట్ల ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానులు ఎన్నటికీ మరువలేనని స్పష్టం చేశారు. ప్రజాభిమానం తనపై నిత్యం ఇలానే ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్ధానిక నాయకులు గోవిందరాజులు, రామకోటి, అప్పారావు, వరలక్ష్మి, లక్ష్మీనారాయణ, కుర్మారావు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంభానికి బీమా అందజేత



గాజువాక, ఆగష్టు 11, ప్రభాతవార్త

ములగాడ హౌసింగ్ కాలనీ-గణపతినగర్‌కు చెందిన షేక్ జాఫత్(38) బుధవారం సాయింత్రం ఆకశ్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న 59వ వార్డు వైసీపీ అధ్యక్షులు, వైఎస్సాఆర్ ట్రేడ్ యూనియన్ కన్వీనర్ పుర్రె సురేష్‌యాదవ్ మృతుడి భార్య షేక్ ఫాతీమాను పరామర్శించి తక్షణ సాయం 10వేల రుపాయలు అందజేశారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ ప్రసాద్, సచివాలయ కన్వీనర్ అప్పలరాజు, స్ధానిక నాయకులు చిరంజీవి, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు

## చేనేత కులాల ఐక్యతతో ఆత్మీయ సమావేశం

గాజువాక, ఆగష్టు 11, ప్రభాతవార్త



ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ వారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ వీవర్స్, ఫెడరేషన్, 18కులాల చేనేత ఐక్యతతో ఆత్మీయ సమావేశం, ఉత్తరాంధ్ర విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం బీసీ రోడ్డులో గల టీఎన్ఆర్ కళ్యాణమండపంలో నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లో ఉన్న చేనేత కులాల రాజకీయ నాయకులు కుల పెద్దలు చేనేత కుల సంఘాలు రాష్ట్ర స్ధాయి నాయకులు కుల పెద్దలు అనుబంధ సంఘాల టైలర్ సంఘాలు, చేనేత సొసైటీలు నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈనెల 27వ తేదీన గాజువాకలో జరిగేసమావేశానికి అందరూ హాజరుకావాలని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు కోరారు. కార్యక్రమంలో గుంటుక చంద్రశేఖర్, నాలి అప్పారావు, కొప్పలరామ్‌కుమార్, చిక్కా సత్యనారాయణ, మాడెం సూరిఅప్పారావు, నామాని సింహాచలం, కొలిపాక అప్పారావు, చంద్రరావు, రాపర్తి సుబ్బారావు, డా.రాజు, నామాల శ్రీకాంత్, కరికాల శంకర్‌రావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 13న రాజవొమ్మంగిలో గడప గడపకూ మన ప్రభుత్వం

**మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ**

రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పంచాయతీలో 13 తేదీ ఆదివారం మద్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని మండల వైసిపి కన్వీనర్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జె.ఏ.సి. మండల ఇన్‌చార్జిలు పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

## పారా బ్యాడ్మింటన్ రాష్ట్ర పోటీలకు విశాఖ ఆతిధ్యం

**ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన గుడివాడ అమర్‌నాధ్**



గాజువాక, ఆగష్టు 11, ప్రభాతవార్త

పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆగష్టు 15న మురళీకృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ రైల్వే స్టేడియంలో నిర్వహించనున్న 6వ రాష్ట్ర పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌కు రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్న 150మంది క్రీడాకారులకు విశాఖ స్వాగతం పలుకుతుంది. ప్రతీ ఒక్కరూ ఈ ప్రత్యేక ఆటను చూసి ప్రోత్సహించాలని మంత్రి అమర్ అన్నారు. కార్యక్రమంలో వీరూమామా, జి.శ్రీరామ్, దినేష్, శివ పాల్గొన్నారు.

## మాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



గాజువాక, ఆగష్టు 11, ప్రభాతవార్త

బిజెపి నాయకులు, పీవీఎన్ మాదవ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం గాజువాక నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకంక్షలు తెలిపారు. మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నగర బిజెపి ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు, విశాఖ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ పొలిమేర శ్రీనివాసరావు, సిరసపల్లి నూకరాజు, దీనంకొండ పావనీ పాల్గొన్నారు.

## ఆది ఆంధ్ర యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మంత్రికి వినతి



గాజువాక, ఆగష్టు 11, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ని ఆది ఆంధ్ర యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చారు. 75వ వార్డులో ఎస్సీ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అలాగే ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఎస్సీ కాలనీ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు దళిత బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మార్టుపూడి పరదేశి, కనితి వెంకటరావు, పెద్దాడ రాములు, కనితి శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడే పాయకరావుపేట మెయిన్‌రోడ్ శంకుస్థాపన



పాయకరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త

దశాబ్ధకాలం తర్వాత ఎట్టకేలకు పాయకరావుపేట మెయిన్‌రోడ్డు నిర్మాణానికి మహూర్తంపెట్టారు. 12వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మెయిన్‌రోడ్డుకు శంకుస్థాపనచేయనున్నారు. సుమారు రూ2కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ రోడ్డును ఎంపిసత్యవతి, ఎమ్మెల్యే గొల్లబాబూరావు, అనకాపల్లి జిల్లాకలెక్టర్ రవిసుభాష్‌చేతుల మీదుగా శంఖుస్థాపన చేయనున్నారు. పాయకరావుపేట మెయిన్‌రోడ్డుడబుల్‌రోడ్డు వేయాలని గత 7ఏళ్ళుగా కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రయత్నించినప్పటికీ రోడ్డువేయడంలో రకరకాల కారణాల వల్ల మూడు ప్రభుత్వాలు విఫలమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైనప్పటికీ ఆనిధులు టిడిపి, వైసిపిప్రభుత్వంలో కంటిన్యూ అయినప్పటికీ ఇటీవల ఆనిధులు వెనక్కి వెళ్ళిపోయాయి. ఈనేపథ్యంలో ఇక్కడ ఎమ్మెల్యే రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా ఉండటంచూసి కనీసం సింగిల్‌రోడ్డు అయినా వేయాలని డబుల్ రోడ్డు వేసేందుకు నిధులుఅలాగే రోడ్డుమార్జిన్ చిరువర్తకుల సమస్య పరిష్కారం తదితర కారణాలవల్ల డబుల్‌రోడ్డు ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో సింగిల్‌రోడ్డుకు శంఖుస్థాపన చేస్తున్నారు. ఈశంఖుస్థాపన కార్యక్రమానికి కొంతమంది ప్రజలు వచ్చి అధికారపార్టీ ప్రజాప్రతినిదుల్ని డబుల్‌రోడ్డు, డ్రెనేజీ సమస్య తదితర వాటిని వారి దృష్టికి తీసుకువెళ్ళే ఆలోచన చేయనున్నట్లు తెలిసింది.

## గుంటపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



పాయకరావుపేట, ఆగష్టు 11 ప్రభాతవార్త

మండలంలోని గుంటపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు గడప గడపకు మన ప్రభుత్వంఅనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ అధికారులు నాయకులతో కలిసివెళ్ళి ప్రజాసమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తెలియచెప్పి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈసంధర్భంగాఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ గడపగడపకు మనప్రభుత్వం ద్వారా ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునే అవకాశం జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా మాకు కల్పించడం ఒక వరంగా భావిస్థామన్నారు. గతంలో ఏప్రభుత్వం చేయనిఅభివృద్ధి సంక్షేమకార్యక్రమాలు వైసిపి పాలనలో జరిగాయన్నారు. అందుకే ప్రజలంతా మళ్ళీ 2024లో వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి రావాలని కోరుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లావ్యవసాయసలహామండలి అభివృద్ధిచైర్మన్ చిక్కాలరామారావు, జిల్లాప్రచారవింగ్‌అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, పేట మండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్, రామగోవిందు, తాతారావు,జగతాశ్రీను, లచ్చబాబు, దోమాదసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## వంచంగిలో నా భూమి.. నా దేశం కార్యక్రమం



రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వంచంగి సచివాలయం వద్ద శుక్రవారం నాభూమి ..నాదేశం, నేలతల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమం వంచంగి సర్పంచ్ కూంట్రు కాంతం అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సచివాలయం, పాఠశాలల వద్ద సర్పంచ్ కూంట్రు కాంతం, చికిలింత యంపిటిసి కోసూరి చిన్నాలమ్మ, వైసిపి నేతలు చవల జయబాబు, గోము అక్కమ్మలు మొక్కలను నాటారు. ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాద్యాయులు కలిసి ప్రతిజ్ఞను చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కె.కాంతం, యంపిటిసి కె.చిన్నాలమ్మ, సచివాలయ కార్యదర్శి సుమ్మర్ల రాంబాబు, మహిళా పోలీసు లోతా నాగసుబ్బలక్ష్మి, యం.యల్ హెచ్‌పి సిహెచ్.సరస్వతి, ఉపాధిహామీ బిఎఫ్‌టి బచ్చలి లోవకుమారి, వంచంగి ఫీల్డ్ అసిస్టెంట్ కుడే కృష్ణ, వైసిపి నాయకులు చవల జయబాబు, గోము అక్కమ్మ, ఉపాద్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## మండలంలో డీవార్మింగ్ మాత్రలు కార్యక్రమం



రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త

జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవ సందర్భంగా చేపట్టిన డీవార్మింగ్ మాత్రలు వేసే కార్యక్రమంలో భాగంగా 98 శాతం లక్ష్యం పూర్తయినట్లు పిహెచ్‌సిల వైద్యాదికారులు తెలియజేసారు. జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో 2,687 మందికి 2,500 మంది డీవార్మింగ్ మాత్రలను వైద్యసిబ్బంది వేయించడం జరిగిందని డా.సుజి, డా.యామినిప్రియ తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిహెచ్ఇఓ కోసూరి లక్ష్మణరావు, హెచ్‌వి భూముల వెంకటరమణ, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, హెల్త్‌అసిస్టెంట్లు శింగిరెడ్డి పద్ధరాజు, కంచెం శ్యాముల్, యం.యల్.హెచ్‌పిలు మురళి, సరస్వతి, రమ్య, భవాని, లక్ష్మి, ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు. లాగరాయి పిహెచ్‌సి పరిధిలో 1,017 మంది లక్ష్యం కాగా, వారిలో 985 మందికి డీవార్మింగ్ మాత్రలను వేయించడం జరిగిందని డా.రవీంద్ర, డా.సుష్మలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, హెచ్‌వి డి.చిన్నయ్యమ్మ, యం.యల్.హెచ్‌పిలు కె.బాగ్యలక్ష్మి, సుష్మ, ఎఎన్ఎమ్‌లు, హెల్త్‌అసిస్టెంట్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో 4,442 మందికి 4,168 మందికి డీవార్మింగ్ మాత్రలు వేయించడం జరిగిందని డా.లిఖిత తెలిపారు. ఈకార్యక్రమంలో డా.లిఖిత, యంపిహెచ్ఇఓ గొడుగు నాగవాసు, హెచ్‌విలు లక్ష్మమ్మ, రమాబాయి, సిహెచ్‌ఓ పద్మావతి, ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## వారాహి పోస్టర్ ఆవిష్కరణ



చోడవరం, ఆగస్టు 11, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం లో నియోకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్‌రాజు ఆధ్వర్యంలో వారాహి విజయయాత్ర మూడో విడత సందర్భంగా ఆగస్టు 10 నుంచి 19 వరకు జరుగుతుందని తెలిపారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రేపు సాయంత్రం నాలుగు గంటలకు విశాఖ జగదాంబ సెంటర్‌లో సభ నిర్వహించనున్నారు. చోడవరం నియోజకవర్గం జరసేన పార్టీ నాఉలు మండలాల అధ్యక్షులు వారాహి విజయ యాత్ర పోస్టర్ రిలీజ్ చేశారు. కార్యక్రమంలో గునూరు మూలునాయుడు, డీఎస్‌నాయుడు, మైచర్ల నాయుడు, మహ్వారాజు, కర్రి రమేష్, దాడి వెంకట అప్పారావు, నాగులపల్లి శ్రీను, టీ.రమేష్, సరోజిని, పోలమ్మ, మంగా శ్రీను, రవాడ గణేష్, బొబ్బిలి నాయుడు, శంకర్, దొండా సాయి, భగవాన్ బుజ్జి, రామకృష్ణ, ఉదయ్, గొర్లి గణేష్, సింహాద్రిపురం గణేష్ మరియు కొంతమంది జనసైనికులు పాల్గొన్నారు.

## నేడు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఫ్యాప్టో

**12 గంటల ధర్నా : పలు సంఘాలు సంపూర్ణ మద్దతు**

పాడేరు,ఆగస్ట్ 12,ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీన ఫ్యాప్టో తలపెట్టిన ధర్నాకు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు కంబిడినీలకంఠం,జిల్లా ప్రధానకార్యదర్శి మాసాడ శోభన్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిఓ నంబర్ 117 రద్దు చేయాలని,ఎపిఎస్‌ను పునరుద్ధరించాలని,పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,జూన్‌లో బదిలీలు,పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని,విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ వైఖరి మార్చుకోవాలని,మరుగుదొడ్లు,టాయిలెట్ ఫోటోలు మరియు బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయింపు ఇవ్వాలని పై డిమాండ్లతో అన్ని జిల్లా కేంద్రాలలో 12 గంటల ధర్నా చేస్తున్న ఎఎస్ఆర్ జిల్లా ఫ్యాప్టో సంఘానికి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని నీలకంఠం,శోభన్‌బాబు తెలియజేసారు.

**అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ధర్నాకు మద్దతు**

ఉపాధ్యాయుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఫ్యాప్టో ఈనెల 12వ తేదీన అల్లూరిజిల్లా కేంద్రం పాడేరులో తనపెట్టనున్న 12 గంటల ధర్నాకు అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా జిఓ నంబర్ 117 రద్దు చేయాలని,ఎపిఎస్‌ను పునరుద్ధరించాలని,పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,జూన్‌లో బదిలీలు,పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ వైఖరి మార్చుకోవాలని, మరుగుదొడ్లు, టాయిలెట్ ఫోటోలు మరియు బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో యూనియన్ చేపడుతున్న 12 గంటల ధర్నాకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహచలం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఫ్యాప్టో డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని జిల్లా ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహాచలం డిమాండ్ చేసారు.ఈ ధర్నాలో గిరిజన ఉద్యోగులు,ఉపాధ్యాయులు,జిల్లా శాఖ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని 12 గంటల ధర్నాను విజయవంతం చేయాలని సింహాచలం విజ్ఞాప్తి చేసారు.

## స్పేసెస్ డిగ్రీకళాశాల విద్యార్థినికి ఆంధ్రా యూనివర్శిటీ పరిధి బీకాం డిగ్రీలో ద్వితీయ స్థానం



పాయకరావుపేట రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధసంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో బీకాం 2020-23 సంవత్సరానికి డిగ్రీ పూర్తిచేసిన కుమారి వి.సాయివాణి ఆంధ్రాయూనివర్సిటీ పరిధిలో ద్వితీయస్థానంను సాధించారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు విద్యార్థినికి అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి విజయప్రకాష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీరాజు, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జీవీఎంసీ స్థాయి సంఘం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం అజెండాలో 48 అంశాలు పొందుపరిచారని అందు అన్ని అంశాలు సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారని చైర్పర్సన్ తెలిపారు. ఇంజనీర్ విభాగానికి సంబంధించి సుమారు రూ. 829.22 లక్షల పనులకు ప్రజారోగ్య విభాగానికి సంబంధించి సుమారు రూ. 73.15 లక్షలు ఆమోదం తెలిపారని పట్టణ ప్రణాళిక విభాగానికి సుమారు రూ. 65.55 లక్షల పనులకు ఆమోదించారని రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పొడిగింపులతో పాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు. ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్కుమార్, డిసి రెవెన్యూ ఫణిరామ్, కార్యదర్శి పి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు శివప్రసాద్ అధివి కృష్ణ, సింహచల ం ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ కార్యనిర్వాహక ఇంజనీర్లు, టీసీపీ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ 117వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త





ఇండియన్ బ్యాంక్ తమ 117వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించింది వ్యవస్థాపక దినోత్సవం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రామకృష్ణ ఆఫ్ ఎక్సలెన్స్ విజయనగరం నందు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సిహెచ్ జోనల్ మేనేజర్ వెంకటరమణరావు ప్రారంభించారు. ఈ వేడుకలలో ఇండియన్ బ్యాంక్ ఏజిఎం (ఎంఎంబి) స్థానిక బ్రాంచి మేనేజర్లు పాఠశాల యాజమాన్యం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. బ్యాంకు తమ సామాజిక బాధ్యతలో భాగంగా సుమారు 117 మొక్కలను పంపిణీ చేశారు. వాటిని స్కూల్ ఆవరణలో నాటం జరిగింది. విద్యార్ధులు అందరికి ప్లాంక్స్, స్కెచ్ పెన్నులు పంపిణీచేశారు. ఈ వేడుకలు సందర్భంగా హయ్యర్ స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీ కార్యక్రమం నిర్వహించి విజేతలకు జోనల్ మేనేజర్ బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ప్రసంగించిన వెంకటరమణ రావు జోనల్ మేనేజర్ ఇండియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం గురించి వివరిస్తూ పొదుపు చేసే అలవాటు ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించారు. తమ బ్యాంకు చేపట్టిన పిల్లాల పొదుపు పథకాలు (ఐబి స్మార్ట్ కిడ్ అకౌంట్) గురించి భవిష్యత్తులో ఉన్నత విదా ్యభ్యాసానికి అందించు విద్యా రుణాలు గురించి క్లుప్తంగా తెలియజేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవం నాడు నిర్వహించే పెరేడ్ ప్రాక్టీస్‌ను వీక్షించి సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డిజిపి ఆదేశాల మేరకు పోలీసు పెరేడ్ గ్రౌండ్ నకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా విచ్చేసి పోలీసు అధికారులు సిబ్బంది నిర్వహించిన గౌవర వందనం స్వీకరించిన తదుపరి ఆగస్టు 15వ తేదీ నిర్వహించనున్న కవాతును వీక్షించి సంతృప్తిని వ్యక్త పరిచి స్వాతంత్ర్య దినోత్సవం నాడు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జరుగు పరేడ్‌ను మరింత ఉత్సాహంగా ప్రదర్శన చేయాలని దానికి సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్, ఆర్ ్మ రిజర్వ డీఎస్పీ పి నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి రామకృష్ణారావు కె వెంకట్రావు, ఎం సతీష్, కె అరవింద్ కిషోర్, అర్ఎస్సైలు ఆదినారాయణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 37,871 సంఘాలకు రూ. 54.79 కోట్లు విడుదల

### జిల్లా కలెకర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

జిల్లాలో 37,871 సంఘాలకు చెందిన 4,27,972 రూ. 54.79కోట్లు విడుదల చేసినటు ్ల జిల్లా కలెక ్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి డా.అంబేడక్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుంచి విడుదల చేసిన కారయక్రమం ప్రత్యక్ష ప్రసారానిన అధికారులు ఎస్‌హెచ్‌జి మహిళలు అనకాపల్లి కలెక ్టర్ కార్యాలయం నుంచి ఆయన తిలకించారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత గల 9.48లక్షల స్వయం సహాయక సంఘాలలోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకకులకు కట్టవలసిన రూ.1,353కోట్ల వడ్డీని వారి తరపున పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో 3 ఆరోజు ముఖ ్యమంత్రి బ్యాంకు ఖాతాలో నమోదు చేస్తూ నొక్కారూ కార్యక్రమం తర్వాత జిల్లా కలెక ్టర్ ఎస్ హెచ్ జి మహిళలకు చెక్కు ను అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీ వైస్ పర్సన్ బి వరాహ సత్యవతి, డిఆర్‌డిఏపిడి లక్ష్మీపతి, మెప్మా పీడీ సరోజినీ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర జలవనరల మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ డిమాండ్

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర జలవనరుల మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కోరారు. ఆలిండియా ఓబీసీ జ్యోతిరావు పూలే అసోసియేషన్ అధ్యక్షుడు పోతల ప్రసాద్ పార్లమెంట్‌లో ఆయనతో పోతల ప్రసాద్ భేటీ అయ్యారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలన్నారు. నితీష్, జగన్ ప్రభుత్వాలు కులగణనకు అనుకూలంగా ఉన్నాయని కేంద్రం సహకరించాలని కోరారు. పనిలో పనిగా ఏపీలోని పోలవరం పెండింగ్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని షెకావత్ కు పోతుల ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## ఎస్‌బిఐ కార్డు నుంచి యూపిఐపై రూపే క్రెడిట్ కార్డ్స్ ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద ప్యూర్-ప్లే క్రెడిట్ కార్డ్ జారీ చేసేవారు ఎస్‌బిఐ కార్డ్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూసిఐతో రూపే వేదికపై ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్స్ ను అనుసంధానిచడాన్ని ప్రకటించాయి. ఎస్‌బిఐ కార్డ్ వినియోదారులు రూపే పై జారీ చేయబడిన తమ క్రెడిట్ కార్డుల ద్వారా యూపిఐ లావాదేవీలు చేయగలుగుతారు ఈప్రయోజనాన్ని మూడవ పార్టీ టయూపిఐ యాప్స్‌తో క్రెడిట్ కార్డ్ ను రిజిస్టర్ చేయడము ద్వారా అందుకోవచ్చు ఇది యూపిఐ వర్తకుల వద్ద రూపపే ప్లాట్ఫార్మ్‌పై ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించే వినియోగదారులకు మార్గాలను పెంచుతుంది తద్వారా మెరుగైన సౌకర్యవంతమైన అపరిమితమైన చెల్లింపు అనుభవాన్ని అందిస్తుంది. ఎస్‌బీఐ కార్డు డైరెక్టర్ రామమోహన్‌రావ్ అమర మాట్లాడుతూ ఎస్‌బిఐ కార్డు వినియోగదారులు తమ ఎస్‌బిఐ కార్డ్ జారీచేయబడిన రూపే క్రెడిట్ కార్డ్స్‌ను యూపిఐ ఫ్లాట్ఫార్మ్‌పై ఉపయోగించగలుగుతారని చెప్పారు.


VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SHEIK JABEEN AHAMED SUBANI S/o Shaik Madeena born on 18th Feb'1979, residing at D.No: 25-24-4, Kandulavari street, Kurpam Market, Visakhapatam-530001 have changed my name to SHAIK JABEEN AHMED SUBHANI at Visakhapatanam

(Ro.No. 21159)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## అనకాపల్లి పట్టణంలో ఉత్సాహంగా సాగుతున్న మహాశక్తి ప్రచార కార్యక్రమం

### బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర

అనకాపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా అనకాపల్లి పట్టణం మల్ల వీధి ప్రాంతంలో మహాశక్తి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశ ఆర్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర పాల్గొని ముందుగా మహిళా నాయకులతో కలిసి అక్కడ ఉన్న దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు సింమభాగం మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటిఇంటికి వెళ్లి వారికి కలిగే లబ్ధిని వివరిస్తూ రాబోయే ఎన్నకలలో టీడీపీ ని గెలిపించాలని ఈ వైయస్సార్ ప్రభుత్వంలో మహిళలందరూ నిత్యావసర వస్తువులు ధరలు పెరిగి గ్యాస్ రేటుల కరెంట్ బిల్లులతో మధ్యతరగతి కుటుంబాలు వారు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆరకోరా సంక్షేమ పధకాలతో ప్రజలే మభ్యపెట్టి ఒకచేతితో పావలా అందించి మరో చేతితో రూపాయలు లాక్కుంటున్నారు. అని వచ్చే ఎన్నికల్లో మహిళంతరూ వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీ ని గెలిపిస్తారని మల్లసురేంద్ర తెలియజేశారు ఈకార్యక్రమంలో 83డివిజన్ ఇంచార్జి బొద్దపు ప్రసాద్, రాష్ట్ర మహిళ నాయకురాలు కొణతాల రత్నకుమారి, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మహిళ నాయకురాలు కోట్ని ఉమామహేశ్వరి, బి శెట్టి హేమ కాయల ప్రసన్న బత్తుల లక్ష్మి, కూరాకుల భారతి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో 657 వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ

### 57 మంది వైద్యధికారులు.. 600 మంది వైద్య ఆరోగ్య సిబ్బంది

పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో వైద్యఆరోగ్య శాఖ లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఐదు రోజులుగా విధులకు గైర్హజర్ కావడంతో వారందరికీ అల్లూరి జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి జమాల్‌భాషాకు ఆదేశాలు జారీ చేసారు. దీంతో డిఎంఅండ్‌హెచ్ఓ జమాల్‌భాషా 657 మందికి విధులకుగైర్హజర్ అయినట్టు అలాగే ఎఫ్ఆర్ఎస్ ముఖ హాజరు కాకపోవడంతో విధులకు దుమ్మా కొట్టినట్టే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు బావించి పైన పేర్కొన్న 657 మందికి గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేసారు. ఇందులో 57మంది వైద్యాధికారులు ఉండగా 600 మందిలో స్టాఫ్ నర్సులు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిఎస్‌లు, ఎంపిహెచ్ఈఒలు, ఎంపిహెచ్ఎస్‌లు(మెయిల్ అండ్ ఫిమేల్) మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉన్నారని డిఎంఅండ్‌హెచ్ఒ జమాల్ భాషా నేర్కొన్నారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ముఖ హాజరు తోనే జీతాలు చెల్లించడం జరుగుతుందని అలాగే జిల్లాలో ఎక్కడైనా మాతా శిశు మరణాలు నమోదు అయినా సంబందిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారే బాధ్యత వహించవలసి ఉంటుందని డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ జమాల్‌భాషా హెచ్చరించారు. తప్పని సరిగా ముఖ హాజరు నమోదు చేసుకోవాలని ఆన స్పష్టం చేసారు. ఏజెన్సీలో ముఖ హాజరు అన్ని శాఖల ఉద్యోగుల్లో ఇబ్బంది కరంగా మారింది. ఏజెన్సీలో కొన్ని చోట్ల సెల్ సిగ్నల్ లేకపోవడమే కాకుండా కొన్ని చోట్ల సెల్ సిగ్నల్ ఉన్నా నెట్ కనెక్ట్ అయ్యే పరిస్థితులు లేవు దీంతో ఏజెన్సీ మారు మూల ప్రాంతాల్లో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బందితో పాటు ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నానా ఇబ్బందలు పడుతున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తూ ఉన్నా ముఖ హాజరు నమోదు కాకపోవడంతో అధికారుల్లో అక్కడ సిబ్బంది విధులకు గైర్హజరు అయినట్టు గా ఉండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. పైన పేర్కొన్న వైద్యధికారులు, సిబ్బంది విధుల్లో ఉన్నా సిగ్నల్ సమస్యలు కూడా ఉండటంతో ముఖ హాజరు నమోదు కాకపోయి ఉండవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. షోకాజ్ నోటీసులు అందుకోనున్న వారి వివరణ ఏవిధంగా ఇవ్వనున్నారో వేచి చూడాల్సిందే.

## పోటీల్లో గెలుపు ఓటములు సహజం

### చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ

జగదాంబ, ఆగస్టు11, ప్రభాతవార్త




బీచ్‌రోడ్డు వైఎంసిఏలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నగరంలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు సంబంధించిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం శుభ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు వైఎంసిఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు అన్ని ప్రాంతాల విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు పోటీలలో సహజమని, ఓడిపోయినవారు సహనంతో ధైర్యం తెచ్చుకుని లక్ష్యం చేరే విధంగా కష్టపడిపనిచేయాలని పిలుపునిచ్చారు. ఏ లక్ష్యం లేకుండా జీవితంలో ప్రయాణించేసేవాడు వికలాంగునితో సమానమని చెప్పారు. ఏపనైనా నావల్ల సాధ్యం అనే లక్ష ్యంతో పనిచేస్తే తప్పక అది సాధ్యమౌతుందన్నారు. జీవితంలో కష్టాలు అందరికివస్తాయని ఆ కష్టమే మన బలాన్ని బలహీనతను కొలిచే సాధమన్నారు. దీని ద్వారా మన బలాన్నినిరూపించుకోవాలన్నారు. మనిసి ప్రవర్తనమీదే ఆ మనిషి యొక్క ఎదుగుదల ఉన్నత స్థితి ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో సత్ప్రవర్తనతో ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేవునిపట్ల విధేయతతో భయంతో మనం ఉంటేనే మన జీవితం బాగుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశం పట్ల నిబ్దదత, సమగ్రత, ప్రేమ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. అనంతరం విజేతలందరికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార ్యక్రమం రీజినల్ సెక్రటరీ వైఎంసిఏ కార్యదర్శి నిమ్మిస్వరూప్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జీవన్‌వికాస్ వైస్ ప్రెసిడెంట్ వైఎంసిఏ, డాక్టర్ బిట్సీ ఎం.విలియమ్స్ వైస్‌ప్రెసిడెంట్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ వైఎంసిఏ, కె.ఇజ్రాయిల్ వైస్‌ప్రెసిడెంట్ (యాక్టివిటీస్) వైఎంసిఏ, అధికసంఖ్యలో ఉపాధ్యాయులు వైఎంసిఏ స్టాఫ్, విద్యార్దులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్‌గా మరో రెడ్డి బీసీలను ఆసబెట్టి అవమానించిన జగన్‌రెడ్డి

### నాడు చైర్మన్లుగా బీసీలు, నేడు మొత్తం రెడ్లకే సొంతం



అనకాపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

టీడీపీ ప్రభుత్వ హాయాంలో టీటీడీ చైర్మన్ కాగితం వెంకట్రావు గౌడ్ కృష్ణమూర్తి బలిజ, పుట్ట సుధాకర్‌యాదవ్ ను నియమించి వెనుకబడిన జాతులకు సముచిత గౌరవం ఇచ్చిన ఘనత నాడు చంద్రబాబునాయుడుకి దక్కిందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ప్రతిక వేలకరుల సమావేశంలో జిల్లా పార్టీ కార్యాలయంలో అన్నారు కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం హాయాంలో వచ్చి రాగానే చైర్మన్ గా సొంత చిన్నాన్న వై వి సుబ్బారెడ్డిని రెండుసార్లు చైర్మన్ సీట్ లో కూర్చొబెట్టారని సొంత వర్గానికి చెందిన భూమాన కరుణాకర్ రెడ్డి ని చైర్మన్ గా చేశారని గతంలోనూ జగన్ రెడ్డి తండ్రి అయిన రాజశేఖర్‌రెడ్డి సుబ్బిరామిరెడ్డిని ఇదే భూమాన కరుణాకర్‌రెడ్డిని చైర్మన్ గా నియమించారని ప్రస్తుత చైర్మన్ కరుణాకర్ రెడ్డి సొంత కుమార్తె వివాహం క్రైస్తవ సాంప్రదాయంగా జరిగిందని హిందూ దేవాలయాల్లో క్రైస్తవులకే స్థానం కల్పించడం ఎంతవరకు ఆమోద యోగ్యమని ప్రశ్నించారు. ప్రతిసారి ఓపదంపుడు ఉపాన్యాసాల్లో జగన్‌రెడ్డి పదే పది సార్లు పెత్తందారులంటూ ఎదుటి వారిని ప్రశ్నిస్తారు కానీ నిజమైన పెత్తందారులు వ్యవస్థకు జగన్‌రెడ్డి ప్రభుత్వంలోనే చూస్తున్నామని పేరుకి బీసీలకు అండగా ఉంటాను అంటాడు కానీ పదవులన్నీ రెడ్లకే కట్టబెడుతున్న వైనాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం లోనే చూస్తున్నామని ఇది చాలా దుర్మార్గమని జగదీష్ డిమాండ్ చేశారు. ఇదేనా సామాజిక న్యాయం ఇవేనా బీసీలకు అండగా నిలబడడం కులకార్పొరేషన్లు మార్కెట్ కమిటీలు తప్ప టీటీడీలు ఒటే రాష్ట్రస్థాయి పదవులు అందని ద్రాక్ష అయినా ఎందుకు అని బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ప్రశ్నించారు. నేడు పదవులన్నీ ప్రసుత్తం సొంత వర్గంతో నింపుకోవడం బీసీ లను అనగదొక్కడం కాదా? రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే టీటీడీ చైర్మన్ గా బీసీలను నియమించాలని కోరారు. జగన్‌రెడ్డి ఈరోజు బీసీలకు చేసిన అవమానాన్ని అనగదొక్కే ప్రయత్నానికి బీసీల సత్తా ఏమిటో చూపించి తీరుతామని సమావేశం నిర్ణయించింది ఇటీవల బీసీ సామాజిక వర్గానికి చెందిన జంగా కృష్ణమూర్తిని వైసీపీ అయినా ఎమ్మెల్సీ ని ఆశ చూపించి ఆశలు చిగురించి చివరి క్షణంలో తన రక్తంలో ఉన్న రెడ్డిలకే పట్టం కట్టాడని ఇదంతా జగన్మోహన్‌రెడ్డి మాయలో భాగమే అన్నారు.

## షీలానగర్ తిరుమల బాలాజీ మందిరంలో ఏకాదశి ప్రత్యేక పూజలు



గాజువాక, ఆగస్టు 11, ప్రభాతవార్త

షీలానగర్ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలోని శ్రీవారికి ఏకాదశి శుక్రవారం సందర్భంగా ఉదయం 5గంటలకు సుప్రభాతం, తోమాల, అర్చన కార్యక్రమాలు, సాయింత్రం 6గంటలకు పుష్పాలతో సహస్రనామార్చన, హారతులు ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిపించారు. ఉదయం 9గంటల నుండి మహిళలు సామూహిక విష్ణుసహస్రనామ పారాయణ, గీతా పారాయణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు, అల్పాహారం స్వీకరించారు. ఏర్పాట్లును తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం ట్రస్టు సభ్యులు పర్యవేక్షించారు.

## టిటిడి చైర్మన్ పదవులను బీసీలకు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తాము

### బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



టిటిడి చైర్మన్ పదవులను బీసీలకు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తాము అని బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర టిటిడి చైర్మన్ పదవిని రెడ్ల కు కట్టబెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయాంలో టీటీడీ చైర్మన్ ముగ్గురు బీసీలకు చైర్మన్ పదవి ఇవ్వడం జరిగింది. బీసీలకు ఆనాడు పాదయాత్రలో బీసీలకు అండగా ఉంటానని హామీ ఇచ్చి ఈనాడు బీసీలకు ఒక్క రూపాయి నిధులు లేన ఇ56కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం ఆఫీసులు మౌలిక సదుపాయాలు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకుండా కార్పొరేషన్ పదవికాలాన్ని ముగించారు. ఈ వైసీపీ భ్రుత్వంలో ముఖ్య పదవులు అన్ని రెడ్డి సమాజిక వర్గానికి ఐఏఎస్ ఐపీఎస్లు సైతం రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తున్నజగన్మోహన్‌రెడ్డి బీసీలకు ఏ విధంగా న్యాయం చేశారో చెప్పండి ఇప్పటివరకు పెద్ద బాబాయ్ ఇప్పుడు చిన్న బాబాయి టీటీడీ ని దోచుకోవడానికి వీళ్లకు చైర ్మన్ పదవులు ఇచ్చేది అని సూటిగా ప్రశ్నిస్తున్నాము అధికారాలు విధులు నిధులు ఉన్న పదవులు రెడ్డి సామాజిక వర్గానికా 56కార్పొరేషన్లు బీసీలకా ఇదేనా మీదృష్టిలో ఉన్న సామాజిక న్యాయం అని సూటిగా ప్రశ్నిస్తునాం స్వర్గీయ నందమూరి తారకరామారావు కాలం నుంచి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు వరకు అత్యంత కీలకమైన పదవులను బీసీలకు ఇచ్చి ఘనత తెలుగుదేశం పార్టీది టిటిడి చైర్మన్ పదవులను బీసీలకు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తాము అని ఈ వైసీపీ ప్రభుత్వాన్ని సురేంద్ర హెచ్చరించారు.

## హనుమంతవాక జాతీయ రహదారిపై కారు దగ్ధం

ఆరిలోవ, ఆగస్టు 11, ప్రభాతవార్త



హనుమంతవాక జాతీయ రహదారిపై సీఎంఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వాగ్నర్ కారు దగ్ధమయింది. వివరాల్లోకి వెళ్తే హనుమంతవాక ఎన్‌హెచ్-5 మీదుగా వెళ్తున్న కారు బోనెట్‌లో నుంచి ఒక్కసారిగా పొగలు రావడంతో కారులో ఉన్న వారు కిందకి దిగి.. వాహనాదారుని సహాయంతో రహదారి మధ్యలో ఉన్న కారును రోడ్డు పక్కకు తీసివేశారు. క్రమక్రమంగా దట్టంగా పొగలు వ్యాపించడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి కారు మొత్తం అగ్నికి ఆహుతయింది. జాతీయ రహదారి పక్కన ఉన్న పండ్ల బళ్ళు, దుకాణాలకు మంటలు వ్యాపి ంచడంతో సుమారు మూడు పండ్ల బండ్లు కూడా కాలిబూడిదైయాయి. వాహదారులు, పాదచారులు ఈ సంఘటన చూసి భయభ్రాంతులకు గురయ్యారు.

## విశాఖలో ట్రయంఫ్ షోరూం ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

నగరంలోని అధికృత డీలర్ వద్ద ట్రయంఫ్ స్పీడ్ 400ను ట్రయంఫ్ డెలివరీ చేసినట్లు ఆ షోరూం స్థానిక ప్రతినిధి చెప్పారు. జూన్ 27న లండన్‌లో విడుదల చేసిన ట్రయంఫ్ స్పీడ్ 400 స్క్రాంబ్లర్ ఎక్స్ వినియోగదారుల నుంచి అపూర్వమైన స్పందనను పొందాయన్నారు. గత వారం పూణె ముంబై బెంగళూరు, హైదరాబాద్ చెన్నైలలో విజయవంతంగా విడుదల చేసిన తర్వాత వైజాగ్‌లో మొదటి బ్యాచ్ వాహనాల డెలివరీ చేయటానికి నిర్వహించిన కార్యక్రమంలో ట్రయంఫ్ స్పీడ్ అద్భుతమైన స్పందన లభించిందన్నారు. ఈసందర్భంగా ఆన్‌లైన్‌లో స్పీడ్ 400ని బుక్ చేసుకున్న కస్టమర్ లకు ఉత్సాహం వేడుకలతో నిండిన వాతావరణంలో వారి బైక్‌లను మొదటిగా అందించారు


పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

స్వాధీనత ప్రకటన

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: ఎల్ఐసి బిల్డింగ్ (046200)) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: మెస్సర్స్ వసుంధర గ్రాండ్, ప్రొప్రయిటర్ : పట్టా అమర్నాధ్ వారు తేది.02-05-2023 నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం అకౌంట్ నెం.046200IC00000727కు రూ.16,04,128/- (అక్షరాల పదహారు లక్షల నాలుగు వేల నూట ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే), అకౌంట్ నెం.046200IS00000068కు రూ.17,32,646/- (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు అకౌంట్ నెం.046200IL00000032కు రూ.11,67,742/- (అక్షరాల పదకొండు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + తేది.03-05-2023 నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.03-05-2023న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది (తేది.02-05-2023న ఎన్.పి.ఏ అయినది).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది.08-08-2023న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీన పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.02-05-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.45,04,516/-(అక్షరాల నలభై ఐదు లక్షల నాలుగు వేల ఐదు వందల పదహారు రూపాయలు మాత్రమే) + తేది.03-05-2023 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

స్థిరాస్తి వివరములు

1. విశాఖపట్నం-531151, అరకు వ్యాలీ మండలం, పాడేరు డివిజన్, పద్మాపురం పంచాయితీ, యండపల్లివలస గ్రామం వద్ద సర్వే నెం.74/2 మరియు సర్వే నెం.74/4ఎ లోని ఎ.0.06 సెంట్ల స్థల విస్తీర్ణంలో గల భవనం (వసుంధర గ్రాండ్ రెస్టారెంట్) యావత్తు ఆస్తి పట్టా అమర్నాధ్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : ముఖి త్రినాధ్ గారికి చెందిన స్థలం, పడమర : హోటల్ రాజధాని గ్రాండ్ భవనం (బాలరాజు గారి హోటల్), ఉత్తరం : ఆర్ & బి రోడ్డు, దక్షిణం : ముఖి త్రినాధ్ గారికి చెందిన స్థలం.

2. విశాఖపట్నం-531151, అరకు వ్యాలీ మండలం, పాడేరు డివిజన్, పద్మాపురం పంచాయితీ, యండపల్లివలస గ్రామం వద్ద పట్టా నెం.28, సర్వే నెం.74/1 లోని ఎ.0.10 సెంట్ల స్థల విస్తీర్ణంలో గల భవనం యావత్తు ఆస్తి పట్టా అమర్నాధ్ గారికి చెందినది. హద్దులు : తూర్పు: సి సి రోడ్డు, పడమర : హోటల్ వసుంధర గ్రాండ్, ఉత్తరం : ఆర్ & బి రోడ్డు, దక్షిణం : ఎస్.నెం.74-1 లోని పట్టా అప్పల నరసమ్మ గారి ఇల్లు.

3. విశాఖపట్నం-531151, అరకు వ్యాలి మండలం, పాడేరు డివిజన్, పద్మాపురం పంచాయితీ, యండపల్లివలస గ్రామం వద్ద పట్టా నెం.28, సర్వే నెం.74/1 లోని ఎ.0.19 సెంట్ల స్థల విస్తీర్ణంలో గల భవనం యావత్తు ఆస్తి పట్టా అమర్నాధ్ గారికి చెందినది. హద్దులు : తూర్పు: ఎస్.నెం.74-1 లోని పట్టా అప్పల నరసమ్మ గారి ఇల్లు, పడమర : ఎస్.నెం.74-1 లోని వేజేటి రామం, తండ్రి : సీమన్న దొర గారికి చెందిన భూమి, ఉత్తరం : ఆర్ & బి రోడ్డు, దక్షిణం : ఎస్.నెం.74-1 లోని పట్టా అప్పల నరసమ్మ గారి మిగిలిన భూమి.

తేది : 08-08-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

NAD కొత్తరోడ్డు బ్రాంచ్, విశాఖపట్నం-530 009

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, NAD కొత్తరోడ్డు బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ అంబికా మార్బుల్స్ & గ్రానైట్స్, ప్రొప్రయిటర్: శ్రీ కాకర్ల శ్రీనివాస చక్రవర్తి, డి.నెం.39-23-8/1, వంశీ నగర్, ఎన్‌హెచ్-5 రోడ్డు, మర్రిపాలెం, విశాఖపట్నం - 530007 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.51,99,492.41 పై (అక్షరాల యాభై ఒక్క లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై రెండు రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే) + అందించబడని వడ్డీ రూ.59,507.68 పై + తేది.01.05.2023 నుండి వర్తించని వడ్డీ, లీగల్ ఛార్జీలు మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.11-05-2023న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము తేది.09-08-2023న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ.51,99,492.41 పై (అక్షరాల యాభై ఒక్క లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై రెండు రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే) + అందించబడని వడ్డీ రూ.59,507.68 పై + తేది.01.05.2023 నుండి వర్తించని వడ్డీ, లీగల్ ఛార్జీలు మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1: గ్రేటర్ విశాఖపట్నం సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ పరిధి, పురుషోత్తపురం గ్రామం, పురుషోత్తపురం వద్ద, సర్వే నెం.49/పార్ట్ లోని 229.44 చ॥గ॥లు లేదా 191.841 చ॥మీ॥ల మొత్తంలో 28.68 చ॥గ॥లు లేదా 23.98 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు 1/8 వాటా స్థలంలో మనోహర్ రెసిడెన్సీ, 3వ అంతస్తు నందు 900 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, డోర్ నెం.5-34/10/7తో గల పూర్తయిన నివాస ఫ్లాట్ నెం.1 యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : రోడ్డు & పి. శ్రీనివాసరావు గారి ఇల్లు, దక్షిణం : జి. ప్రసాద్ గారికి చెందిన ఆస్తి, పడమర : బి. దుర్గారెడ్డి గారికి చెందిన స్థలం, ఉత్తరం : మధుసూదన రెడ్డి గారికి చెందిన ఇల్లు. 3వ అంతస్తునందు గల నివాస ఫ్లాట్ నెం.1కు హద్దులు : తూర్పు : వరండా, దక్షిణం : ఖాళీ ప్రదేశం, పడమర : ఖాళీ ప్రదేశం, ఉత్తరం : మెట్లు ఆ తర్వాత ఫ్లాట్ నెం.2.

పైన తెలిపిన ఆస్తి తేది.13.12.2012 నాటి రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2690/2012 ప్రకారం శ్రీ కాకర్ల శ్రీనివాస చక్రవర్తి, తండ్రి : బుచ్చిరాజు కాకర్ల గారి పేరున కలదు.

ఐటమ్ నెం.2: గ్రేటర్ విశాఖపట్నం సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ పరిధి, పురుషోత్తపురం గ్రామం, పురుషోత్తపురం వద్ద, సర్వే నెం.49/పార్ట్ లోని 229.44 చ॥గ॥లు లేదా 191.841 చ॥మీ॥ల మొత్తంలో 28.68 చ॥గ॥లు లేదా 23.98 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు 1/8 వాటా స్థలంలో మనోహర్ రెసిడెన్సీ, 3వ అంతస్తు నందు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల పూర్తయిన నివాస ఫ్లాట్ నెం.2 యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : రోడ్డు & పి. శ్రీనివాసరావు గారి ఇల్లు, దక్షిణం : జి. ప్రసాద్ గారికి చెందిన ఆస్తి, పడమర : బి. దుర్గారెడ్డి గారికి చెందిన స్థలం, ఉత్తరం : మధుసూదన రెడ్డి గారికి చెందిన ఇల్లు. 3వ అంతస్తునందు గల నివాస ఫ్లాట్ నెం.2కు హద్దులు : తూర్పు : వరండా, దక్షిణం : మెట్లు ఆ తర్వాత ఫ్లాట్ నెం.1. పడమర : ఖాళీ ప్రదేశం, ఉత్తరం : వరండా.

పైన తెలిపిన ఆస్తి తేది.03.12.2008 నాటి రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2032/2008 ప్రకారం శ్రీ కాకర్ల శ్రీనివాస చక్రవర్తి, తండ్రి : బుచ్చిరాజు కాకర్ల గారి పేరున కలదు.

తేది : 09-08-2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ /అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## సీలేరులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటును పరిశీలించిన జీకేవీధి ఎంపీడీవో

గూడెంకొత్తవీధి, ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలంలోని సీలేరు కేంద్రంగా జరగబోవు ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటును జీకేవీధి ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు పరిశీలించారు. గత ఎన్నికలలో సర్పంచ్‌గా విజయం సాధించిన అభ్యర్థి పరదేశి అకాల మరణంతో ఉప ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలాగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ చూపి సహకరించాలని ఆయన అన్నారు. ఓటర్లకు అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి.. నా దేశం కార్యక్రమం

యలమంచిలి, ఆగస్టు 11, ప్రభాతవార్త



యలమంచిలి మండలం జంపపాలెం, తురంగలపాలెం రుక్మిణీపురం గ్రామాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నా భూమి.. నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బోదుపు గోవింద్ ముఖ్య అతిథిగా పాల్గొని నా భూమి నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బోదిపు గోవింద మాట్లాడుతూ గ్రామాలలో నా భూమి.. నా దేశం కార్యక్రమం మరొకసారి స్వతంత్ర సమర యోధులను గుర్తుకు తెచ్చేలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సిలపరశెట్టి ఉమా ఎంపీడీవో అప్పలనాయుడు ఎంఈఓ అరుణ్ కుమార్ రూరల్ ఎస్సై సన్నీబాబు ఏఈ సోమశేఖర్ ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మానస వెలుగు ఏపీఎం రామ శ్రీ సర్పంచులు ఎల్లపు శ్రీరాములు తోకల రాజు మరిస అప్పారావు శాంతి భీముని అప్పారావు సీతారామయ్య ప్రసాద్ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రతిభామూర్తి ఎక్కిరాల కృష్ణమాచార్య

మాడుగుల, ఆగస్టు 11, ప్రభాతవార్త



మాస్టర్ ఇకెగా సుప్రసిద్ధులైన ఎక్కిరాల కృష్ణమాచార్య బహుముఖ ప్రతిభామూర్తి అనంతమైన జ్ఞాన సంపద ఆయన సొంతం. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది అభి మాన, శిష్యగణం ఆయన ఐశ్వర్యం. ఆగస్టు 11న ఈ పుణ్యపురుషుడి జయంతి (11–8–1926). మహా నీయుడు మాస్టర్ ఇ.కె.ఆచార్యుడు, కవి, సాహిత్యవేత్త, ఆధ్యాత్మిక, యోగ గురువు, జ్యోతిష్యవేత్త, హోమియో వైద్యుడు. ఒకటేమిటి అనేక రంగాల్లో వారి ప్రజ్ఞ విరాజమానమై వెలుగులు పంచింది. భాలభాను విద్యా లయం స్థాపకులు సివివి మార్గంలో యోగ సాధన చేశారు. ఎందరినో ఆ మార్గానికి దగ్గర చేశారు. అనేకచోట్ల ఉచిత హోమియో వైద్య కేంద్రాలను ఆయన ఏర్పాటుచేశారు. విశ్వ యూరపులో పర్యటించి ఫ్యూజన్ ఆఫ్ ది ఈస్ట్ అండ్ వెస్ట్‌తో నూతన హిందూ ధర్మానికి అక్కడ ప్రచారాన్ని కల్పించి, జగద్గురువుగా ఖ్యాతిగాంచారు. బాల భానువిద్యాలయంలో వేడుకలు జరిగాయి.

## మండల సర్వసభ్య సమావేశంలో వైద్యకారులు రోగులకు అందుబాటులో ఉండాలి

### ఎంపిపి అనుషాదేవి జడ్పిటిసి బాలయ్య

చింతపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



చింతపల్లి మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో ఆశాజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎంపీపీ కోరాబు అనుషా దేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో ముందుగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల యొక్క పనితీరుపై మాట్లాడగా మండల స్థాయి ప్రజాప్రతినిధులు తమ పంచాయతీల పరిధిలో గల సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, విద్యుత్, తాగునీరు, రహదారులకు సంబంధించిన సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. ఇందులో ప్రధానంగా వైద్య శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. చింతపల్లి, జికె వీధి మండలాలకు వైద్య పరంగా పెద్దదిక్కైన చింతపల్లి ఏరియా ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై ఎంపీపీ, జడ్పీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. వైద్యాధికారులు గర్భిణులు, బాలింతల విషయంలో అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు జయ లక్ష్మి ఆరోపించారు. ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యాధికారులు ఉన్నప్పటికీ రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో వైద్యాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్నారు. అత్యవసర సమయాలలో వైద్యాధికారులు అందుబాటులో ఉండటం లేదని, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులకు చికిత్స అనంతరం అందాల్సిన డబ్బులు అందడం లేదని ఎంపీటీసీ పాట్టిక లోవరాజు ఆరోపించారు. దీనిపై స్పందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ రుక్మిణి ఆస్పత్రిలో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని, అదే క్రమంలో ఆసుపత్రికి మరో గైనకాలజిస్ట్ అవసరమని సమావేశ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో 500 పైచిలుకు డ్రాప్ అవుట్ విద్యార్థులు ఉన్నారని మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ సమావేశ దృష్టికి తీసుకురాగా, పాఠశాలలు వెళ్లిన విద్యార్థులను చేర్పించుకోకపోవడం వలన ఇటువంటి డ్రాప్ అవుట్ విద్యార్థుల సంఖ్య పెరగడానికి కారణమవుతుందని జడ్పీటీసీ అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో వేసవికాలంలోనే గాక ప్రస్తుత వర్షాకాలంలోనూ త్రాగునీటి ఎద్దడి ఉందని మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్‌వల్లి సమావేశ దృష్టికి తీసుకువచ్చారు. ఇదే క్రమంలో గ్రామంలో అనేక వీధులలో విద్యుత్ స్తంభాలు ప్రమాదభరితంగా ఉన్నప్పటికీ వాటిని తొలగించడంలో విద్యుత్ శాఖ అధికారులు జాప్యం చేస్తున్నారని, ఈ సమస్యను గడిచిన రెండు, మూడు సర్వసభ్య సమావేశాలలో ఆ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్యను పరిష్కరించడంలో నేటికీ ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడం ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో అనేక పంచాయతీలలో రహదారుల సమస్య ఎక్కువగా ఉందని దీనివలన రవాణా సమస్యలు తలెత్తుతున్నాయని ఎర్రబొమ్మలు ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో ఏళ్లుగా పెద్ద గెడ్డ నుంచి సాడిక మీదుగా ఎర్రబొమ్మలు ప్రధాన రహదారి కొమ్మంగి పంచాయతీ కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారులు గత కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ సమావేశంలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల ఉన్నతాధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లచ్చా పాత్రుడు, వైస్ ఎంపీపీలు గోపినాయక శారద, సాగిన వెంగళరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు డి.పుష్పలత, ఈఓపిఆర్డి శ్రీనివాస్, ఏటిడబ్ల్యుఓ జయలక్ష్మి, వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాండవ రిజర్వాయర్ నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలంలోని ఉన్న మూడు జిల్లాలకు సాగునీరు కల్పించే తాండవ రిజర్వాయర్ నీటిని రిజర్వాయర్ వద్ద పూజలు చేసి విడుదల నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోరిక మేరకు ఈరోజు తాండవ రిజర్వాయర్ నీరు విడుదల చేయడం జరిగిందని ఇది మూడు జిల్లాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముందుచూపుతో ఈ ప్రాజెక్టుకు 470 కోట్లు విడుదల చేయడం జరిగిందని అవి కూడా టెండర్ ప్రక్రియ పూర్తికావచ్చిందని ఈ ప్రాజెక్టు పూర్తయితే మూడు జిల్లాల ప్రజలకు సాగునీరుకి తాగునీరుకి ఇబ్బంది ఉండదని ఈ ప్రాజెక్టు శాంక్షన్ చేసిన ముఖ్యమంత్రికి మనమందరం రుణపడి ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరో 30సం.లు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని ఏ రాష్ట్రంలోని ఇవ్వని సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తున్న ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి దేశం అంతా ఆదర్శంగా తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మండల కేంద్రంలో నక్కపల్లికి శుక్రవారం సాయంత్రం వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు వైకాపా రాష్ట్ర నేత వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు.. అయినంపూడి మణి రాజు, గోసలకాసులమ్మ, ఏనుగుపల్లి రత్నం, వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, వీసం రాజు, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు తదితరులు దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగరాజు

చింతపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగులకు యూనిఫారం సివిల్ కోడ్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయడం వెనకాల ఆంతర్యమేమిటని, ఆ నిర్ణయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం విరమించు కోవాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బౌడు గంగరాజు అన్నారు. శుక్రవారం ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి స్థానిక తహశీల్దార్ లచ్చా పాత్రుడుకు లిఖితపూర్వకంగా సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న యూని ఫారం సివిల్ కోడ్ (యూసీసీ) అమలు చేయటం వలన ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. ఇంతవరకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విధి నిర్వహణలో ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధంగానే విధులు నిర్వర్తిస్తున్నామన్నారు. యూనిఫారం సివిల్ కోడ్ విధానాన్ని అమలు చేస్తే సమాజానికి భిన్నంగా వేషా, భాష, సాంప్రదాయ పద్ధతులకు నష్టం వాటిల్లే విధంగా ఈ విధానం ఉందన్నారు. అదే విధంగా భారత ప్రభుత్వ పరిపాలన కాలంలో గిరిజన సమాజానికి కొన్ని ప్రత్యేక చట్టాలు, హక్కులు రాజ్యాంగం కల్పించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న యూనిఫారం సివిల్ కోడ్ అమలు చేస్తున్నాం అనడం గిరిజన సమాజానికి సిగ్గుచేటన్నారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకొని పాత పద్ధతిలోనే విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కోశాధికారి గెమ్మేలి కామేశ్వరరావు, కుడుముల వెంకటరమణ, ఉగ్రంగి వెంకటగిరి, బౌడు శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పివిటిజిలకు ఐటిడిఎ నిధులు కేటాయించాలి...

### ప్రతీ కుటుంబానికి అంత్యోదయ కార్డులు ఇవ్వాలి -పివిటిజిలకు కేటాయించిన నిధులు వారికే ఖర్చు పెట్టాలి : ఆదివాసి గిరిజన సంఘం

చింతపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ పరిధి లోని 11 మండలాలోని 244 పంచాయితీ పరిధిలో ఉన్న పివిటిజిల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని, వారికి కేటాయించాల్సిన ప్రత్యేక నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ అన్నారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాల ముఖ్య కార్యకర్తల సమవేశం ఆ సంఘం మండల సహాయ కార్యదర్శి పి.బాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, జిల్లా నాయకులు పాలికి లక్కు మాట్లాడుతూ పాడేరు ఐటిడిఎ పరిధిలో కోదు, పరెంగిపోర్జా, గదభ, పోర్జ తెగల పివిటిజిలు 244 పంచాయితీల్లో 1664 గ్రామాల్లో సుమారు లక్ష 75 వేల మంది ఉన్నారన్నారు. సంపూర్ణనగా పివిటిజి లు 904 గ్రామాల్లో పాక్షికంగా 759గ్రామాల్లో సుమారు 40 వేల కుటుంబాలు ఉన్నాయన్నారు. 2019లో జగన్ మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పివిటిల అంత్యోదయకార్డులు రద్దు చేశారన్నారు. ఇది తీవ్రమైన దుర్మార్గమైన చర్య అని, పివిటిజిలకు జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి ఇచ్చి పివిటిజిల హక్కులు, నిధులు నిర్వీర్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పివిటిజిలకు అంత్యోదయ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని, పివిటిజిలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఇవ్వాల్సిన సిసిడిపి నిధుల ద్వారా వ్యక్తిగత సబ్సిడి రుణాలు, గ్రామాల్లో సిసి రోడ్లు, మంచినీటి సౌక ర్యాలు, కమ్యూనిటీహాలు, అంగన్ వాడి, పాఠశాల భవనాలు ఇవ్వడం లేదని, సిసిడిపి నిధులు జగన్ ప్రభుత్వం దారి మళ్లిస్తుందన్నారు. 2019 నుండి 2023 వరకు 11మండలాల్లో 294 యిల్లులు మాత్రమే పివిటిజిలకు మంజూరు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యవసాయ, వాణిజ్య పంటల యంత్రాలు, మిరియాల నిచ్చెనలు పూర్తి సబ్సిడీతో పంపిణి చెయ్యలేదని కొన్ని గ్రామాల్లో మాత్రమే అరకొరగా పంపిణి చేశారన్నారు. సబ్సిడీ తగ్గించడం వల్ల ఎక్కువ మంది పివిటిజిలు ఆర్థిక ఇబ్బందులతో తీసుకోలేదన్నారు. దేశంలో ఉన్న పివిటిజిలకు కేంద్ర ప్రభుత్వం 2023–25 ఏడాదికి గాను 15 వేల కోట్లు ప్రకటించిందని, పాడేరు ఐటిడిఎ పరిధిలో ఎంత కేటాయించారో నేటికీ సమగ్ర సమాచారం లేదన్నారు. కేటాయించిన నిధులు ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం అల్లూరి జిల్లా గౌరవాధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, కొర్ర బాలయ్య, జికె వీధి మండల ముఖ్య నాయకులు ఎ.బాజ్జిబాబు, జి.సత్యనారాయణ, పివిటిజి పంచాయితీ స్థాయి నాయకులు కొర్ర చిట్టిబాబు, పాంగి సూరిబాబు, పాంగి లక్ష్మణరావు, గెమ్మెలి రమేష్, జికె వీధి మండలం సంకాడ పంచాయితీ మాజీ ఎంపిటిసి గుంటా జున్ను, పివిటిజి యువత పాల్గొన్నారు.

## యరకన్నపాలెంలో నా భూమి నా దేశం కార్యక్రమం

నర్సీపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం యరకన్నపాలెం గ్రామంలో శుక్రవారం నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. అనంతరం ఎంపిపి సుర్ల రాజేశ్వరి మాట్లాడుతూ దేశనాయకుల చరిత్రను యువత తెలుసుకోవాలన్నారు. దేశ నాయకులను స్మరించుకోవాల్సిన అవసరం యువతకు ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ నారాయణమ్మ, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ రమణబాబు, ఉపాధి హామీ ఏపిఓ నానిబాబు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడిన ముద్దాయికి ఏడాది జైలు శిక్ష



నర్సీపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

నేరాలకు పాల్పడిన ముద్దాయికి నర్సీపట్నం సివిల్ జడ్జి ఏడాది జైలు శిక్ష విధించినట్లు టౌన్ సిఐ నమ్మి గణేష్ తెలిపారు. కొవ్వూరు గ్రామానికి చెందిన అల్లిమెల్లి కిశోర్ కుమార్ అనే వ్యక్తి ఆంధ్రబ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసి తీసుకెళ్లి ఉండగా నారాయణ అనే వ్యక్తి దగ్గర నుంచి దొంగిలించిన చేసిన కేసుపై, అలాగే గంగు ప్రసాద్ అనే వ్యక్తి ఇంటిలో బంగారు నగలు దొంగిలించిన నేరంలో శిక్ష పడినట్లు పేర్కొన్నారు.

## చినదొడ్డిగల్లు హైస్కూల్‌ను సందర్శించిన ఎండిఎం జిల్లా కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు

నక్కపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో పలు పాఠశాలలను ఎండిఎం జిల్లా కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కాగిత ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో స్టోరేజ్ పాయింట్ పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలడిగి వారు చెప్పిన సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చినదొడ్డిగల్లు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. మెనూ ప్రకారం వండాలని ప్రతీ విద్యార్థీ పాఠశాలలోనే తినేలా ప్రోత్సహించాలన్నారు. పలు సూచనలు చేశారు. వీరి వెంట స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ ఉన్నారు. మండలంలో పలు పాఠశాలలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు.

## జెట్టి, ఫిష్ ల్యాండ్ సెంటర్ల స్థల పరిశీలన..



నక్కపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండవాక ప్రాంతంలో నెలకొల్పుబోతున్న జెట్టి, అదేవిధంగా రాజయ్యపేట శివారు బోయపాడు రెవెన్యూ పరిధిలో చందనాడ వద్ద నెలకొల్పే ఫిష్ ల్యాండింగ్ సెంటర్ స్థలాలను అనుకూలంగా ఉన్నాయా.. లేదా అనేది శుక్రవారం ఒక బృందం పరిశీలించారు. మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సారధ్యంలో చీఫ్ టెక్నికల్ అధికారి (మెరైన్) ఏసీ శివశంకర్‌లు ఆ ప్రాంతాలను సందర్శించారు. జెట్టి, ఫిష్ లాండింగ్ నిర్మాణాలకు సంబంధించి స్థలం అనుకూలంగా ఉందా లేదా వాటి హద్దులను తహశీల్దార్ ఎస్.వి. అంబేద్కర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతానికి చెందిన మత్స్యకారులు అధికారులతో మాట్లాడారు. ఈ కేటాయించిన భూములు వాటి వివరాలను మ్యాప్ ద్వారా పరిశీలించారు. వారితోపాటు మండల సర్వే మూర్తి తోపాటు ఎన్ఓఏబి సర్వే చిరంజీవి ఆర్ఐ శివ ఉన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకి సేవలందించే ఎఆర్టీసీ సిబ్బందికి శిక్షణ

పీఎం పాలెం, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లాలో 4 జిల్లాల (వైజాగ్, తూర్పు గోదావరి, విజయనగరం, శ్రీకాకుళం) హెచ్ఐవి, ఎయిడ్స్‌తో జీవిస్తున్న వార్కి సేవలందించే ఎఆర్టీసీ సిబ్బందికి ఎన్ఎసిఓ హెచ్ఐవి సంరక్షణ, చికిత్స 2021, జాతీయ మార్గదర్శకాలపై ఇండక్షన్, రిఫ్రెషర్ శిక్షణను విశాఖపట్నం, దస్పల్లా హెటల్ నందు నాలుగు రోజులు నిర్వహించారు. ఈ శిక్షణలో వైద్య అధికారులు, స్టాఫ్ నర్సులు, కౌన్సెలర్లు. డేటా మేనేజర్లు, ఆర్ట్ సెంటర్ల ముఖ్య విధులు ఆర్ట్ సిబ్బంది పాత్రలు, బాధ్యతలు, ఆర్ట్ చికిత్స ప్రాముఖ్యత, రోగిని మందులు క్రమంగా వాడే విధంగా ఫాలోఅప్ చేయడం, పర్యవేక్షణ. ఫస్ట్–లైన్, సెకండ్ లైన్ ఫెయిల్యూర్ కేసుల కౌన్సెలింగ్, ట్రీట్‌మెంట్ ఫాలో–అప్ ప్రాముఖ్యత, హెచ్ఐవితో జీవిస్తున్న పిల్లల, గర్భిణుల పర్యవేక్షణ, అనుసరణ, హైరిస్క్ గ్రూపులు కొరకు ప్రత్యేక సేవలు అందించే విధానాలు, రికార్డింగ్, రిపోర్టింగ్ సాధనాలపై శిక్షణ ఇచ్చినారు. ఈ కార్యక్రమం సిడిసి షేర్ ఇండియా బృందం మద్దతుతో 92 మందికి శిక్షణనుఏపిఎస్ఎసిఎస్ అధికారులు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, డా.జగదీశ్, కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.శివానంద పాల్గొని హెచ్ఐవితో జీవిస్తున్న వారికి చికిత్స సమర్ధవంతంగా అందించాలని మందులు క్రమం తప్పకుండా వాడించాలని తెలియజేశారు. పెప్ఫర్ స్టేట్ కో–ఆర్డినేటర్ డా.రాజేంద్రప్రసాద్, ఆర్ట్, కెజిహెచ్ నోడల్ అధికారి డా.శ్రీనివాస్, డా.క్రిస్టఫర్, డా.ప్రభు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం, మేనేజర్ శైలజ, జిల్లా సూపర్‌వైజర్ భద్రి పాల్గొన్నారు.

## నా భూమి-నా దేశం శిలాఫలకం ఆవిష్కరణ.. వీరులకు వందనం

నక్కపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలం కేంద్రం నక్కపల్లిలో శుక్రవారం పలు గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నా భూమి– నా దేశం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ నేతల జయ రత్నకుమారి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ సారధ్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం వద్ద ఆజాద్ కా అమృత్ మహెూత్సవంలో భాగంగా నేల తల్లికి నమస్కారం చేసే కార్యక్రమాన్ని నిర్వహించి, వీరులకు వందనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు ఏవో దెందుకూరు సీతారామరాజు, ఉపసర్పంచ్ వీసం రాజు, ఐకెపి రాజు, సీనియర్ అసిస్టెంట్ కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రి దృష్టికి పలు సమస్యలు...

నక్కపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మాత్యులు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దృష్టికి పలు సమస్యలను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు తీసుకువెళ్లారు నక్కపల్లికి వచ్చిన ఆయనను పిఎసిఎస్ వేంపాడు అధ్యక్షులు అయినంపూడి బంగారురాజు మణిరాజు, అయినంపూడి సురేష్ రాజుతో కలిసి మండలంలోని ఉద్దండపురం ప్రాజెక్ట్ నుంచి గ్రామాలకు వచ్చే త్రాగునీరు త్రీ పేస్ కరెంటు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, దానివల్ల ఎనిమిది గ్రామాలు ప్రజలు మంచినీటికి కష్టాలు ఎదురవుతున్నాయని ఆయనకు తెలియజేశారు. తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పిస్తే 24 గంటల పాటు మంచినీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. స్పందించిన మంత్రి అధికారులతో మాట్లాడి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా పరీక్షలు వ్రాశామని ఎంపిక అయ్యావమని ఉద్యోగం వస్తాదనుకున్న సమయానికి కోర్టు అడ్డంకులు వల్ల ఇబ్బందులు పడుతున్నామని, మాకు ఉద్యోగాలు ఇప్పించాలని అంగన్వాడి సూపర్‌వైజర్‌గా ఎంపికైన అభ్యర్థులు మంత్రి దృష్టికి సమస్య తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జడ్పిటిసి గోసల కాసులమ్మ సర్పంచ్ నేతల జయరత్నకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పార్టీ నాయకులు సిహెచ్ఆర్ ఎస్ ఎన్ రాజు (పెంకుల రాజు) గంట తిరుపతిరావు, వీసంరాజు, అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణ, గొడుగులు బంగార్రాజు, గొర్ల గోవిందు, మనబాల తాతారావు, కొల్లాటి తాతాజీ, కొలనాటి నానాజీ, ముద్ద శ్రీనివాసరావు, దేవవరపు సత్తయ్య, వార్డు మెంబర్ సురేష్, కర్రి బాబ్జి, తల్లా భార్గవ్ ఉన్నారు.

## మంత్రిని కలిసిన సిఐ అప్పన్న...



నక్కపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నక్కపల్లి వచ్చిన సందర్భంగా శుక్రవారం ఇటీవల బాధ్యతలు చేపట్టిన నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.ఎన్.అప్పన్న మర్యాదపూర్వక కలిశారు. మంత్రి నక్కపల్లి సర్కిల్‌కు సంబంధించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. బాధ్యతగా పనిచేస్తూ స్టేషన్కు సహాయం కోసం వచ్చే ప్రజలకు ఒక స్నేహితుడి లాగా సహాయం అందజేయాలని సూచించారు.

## ఉద్దండపురంలో ఇంటింటికి టిడిపి మేనిఫెస్టో..

నక్కపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త)



మండలంలోని ఉద్దండపురం గ్రామాల్లో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వంగలపుడి అనిత ఆదేశాలమేరకు నక్క పల్లి మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మహిళలు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో అందజేసి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షురాలు మల్లపురెడ్డి రామాకుమారి ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు తల్లీ వందనం పేరు చదువు కున్న ప్రతీ అమ్మాయికి రూ.15వేలు 18 నుండీ 59 మధ్య వయసు వారికి నెలకు రూ.1500 అని ప్రతీ మహిళకి ఆర్టీసీ ఛార్జిలు ఉచితమని ప్రతీ రైతు కి రూ.20 వేలని నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ.3వేలని మొదలగు ప్రచారం చేస్తూ మహాశక్తి ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురందాసు నూకరాజు, అయినంపూడి అప్పలరాజు, వైబోయిన వెంకట రమణ, మహిళ అధ్యక్షురాలు అకేటి శాంతి, పొడగట్ల రమణ, తుమ్మల వెంకటరమణ పార్టీ అధ్యక్షులు పొడగట్ల దివాన్, గోవిందు, గనేశ్వరావు, తుమ్మల లక్ష్మణరావు, కీర్తి గోవింద రావు, రమణ, ఈగలు గూడెపు, పల్లా రాంబాబు, పల్లా నాగరాజు, అల్లాడ తాతారావు, అల్లాడ సన్యాసి రావు వెదుళ్ల కాసులమ్మ, వెదుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం.. ఫిర్యాదుల పరిష్కారానికి అధికారుల చొరవ

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం - స్పందనకు 72 ఫిర్యాదులు

పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త



జగనన్నకు చెబుదాం– స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 72 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీని వాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 65 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులపై సక్రమంగా ఎండార్స్ మెంట్ వేయాలని ఆదేశించారు. రోడ్లు, తాగునీటి సమస్యలు, గృహ నిర్మాణాల బిల్లులు, భూ సమస్యలు, భూముల రీసర్వే, ఉపాధి అవకాశాలు కోసం ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. కొయ్యూరు మండలం ఆడాకుల పంచాయితీ కిష్టారం గ్రామానికి చెందిన ఎడెం శివ జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించానని బిల్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. పెదబయలు పర్రెడ గ్రామ పంచాయితీ అంబపడ గ్రామానికి తాగునీరు, డ్రైనేజీ, సిసిరోడ్లు మంజూరు చేయాలని కె.ఎస్.కుమార్, మోహన్‌బాబు అర్జీని అందజేశారు. ముంచంగిపుట్టు మండలం కుమడ గ్రామ పంచాయితీ పరిధిలోని కెందుగూడ, సిర్లెమెట్ట, కిముడుపుట్టు, పిట్టగెడ్డ, దొరగూడ గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని కిల్లో రాందాసు, కె.కోటేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. పాడేరు మండలం సిల్వర్ నగర్ కాలనీలో 30 కుటుంబాలు జీవిస్తున్నాయని, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేసి, సిసి రోడ్లు నిర్మించాలని పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి వినతిపత్రం అందజేసారు. జి.మాడుగుల మండలం, పంచాయితీకి చెందిన బొంజంగి గ్రామానికి సాడేకు గ్రామానికి రోడ్డు నిర్మించాలని ఎస్.వీరభద్ర రావు, ఎస్.బాలయ్య దొర దరఖాస్తు చేశారు. పెదబయలు మండలం గుల్లేలు గ్రామ పంచాయితీ చిన్న గుల్లేలు, మర్రిపుట్టు రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలని సర్పంచ్ జి.సత్యాలమ్మ, జి.పండు నాయుడు, జి.కేశవ రావు తదితరులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్. ఎం.రాజు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, పంచాయితీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్‌పి ఐయు ఇఇ కె.లావణ్య కుమార్, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్, ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, గురుకులం ప్రిన్సిపాల్ మూర్తి, గృహ నిర్మాణశాఖ ఇఇ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీ

### 9.48లక్షల స్వయం సహాయక సంఘాలకు ప్రయోజనం రూ. 1353.76 కోట్లు సున్నా వడ్డీ జమ -జిల్లాలో 12 వేల 818 సంఘాల్లోని లక్ష 46 వేల మంది సభ్యుల ఖాతాల్లో రూ.08.54 కోట్లు జమ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఆగస్టు 11,ప్రభాతవార్త



మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీతో ఆర్థిక చేయూత లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రకాశం జిల్లా అమలాపురం పట్టణంలో వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, శాశన సభ్యులు, ట్రైకార్ ఛైర్మన్, లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ఇచ్చిన సందేశాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళపై ప్రత్యేక దృష్టి సారించిందని, మహిళలకు అనేక పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి మహిళా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో సున్నా వడ్డీ పథకం నాలుగో విడత క్రింద 12 వేల 818 సంఘాల్లోని లక్షా 46 వేల 012 మంది సభ్యుల ఖాతాల్లో రూ.08.54 కోట్లు జమ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే మూడు విడతలుగా అర్హత గల స్వయం సహాయక సంఘాలకు వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీని నేరుగా అక్క చెల్లెమ్మల తరపున బ్యాంకులకు జమ చేయటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ. 19.26 కోట్లు చెల్లించటం జరిగిందన్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ఈరోజు సున్నా వడ్డీ కార్యక్రమం ఒక పండగలా చేసుకుంటున్నారని, అందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహిళలకు ఆర్థిక సహాయం అందించి మహిళాభివృద్ధికి సహకారం అందజేస్తున్న ముఖ్యమంత్రికి ఎప్పటికీ రుణపడి ఉండాలని కోరారు. కార్యక్రమంలో అతిథులు లబ్దిదారులకు నమోనా చెక్కును అందజేశారు. 2019–20 సం.లో 8,238 సంఘాల్లోని 83,158 మంది సభ్యుల ఖాతాలకు రూ.03.21 కోట్లు జమ చేయగా, 2020–21 సం.లో 8,377 సంఘాల్లోని 86,851 మంది సభ్యులకు రూ.26.75 కోట్లు జమ చేశారు. 2021–22సం.లో 11,745 సంఘాల్లోని 1,28,201 మంది సభ్యులకు రూ.04.05 కోట్లు జమ చేయటం జరిగింది. అరకు నియోజక వర్గంలోని ఆరు మండలాల ఫరిధిలో 3,413 ఎస్.హెచ్.జిల్లోని 39,664 మంది సభ్యుల ఖాతాల్లో రూ.1,39,06,470లు జమ చేశారు. పాడేరు నియోజక వర్గంలో 2,970 ఎస్.హెచ్.జిల్లోని 36,059 మంది సభ్యుల ఖాతాల్లో రూ.1,85,24,061 లు జమ చేశారు. రంపచోడవరం నియోజక వర్గంలో 6,435 ఎస్.హెచ్. జిల్లాలోని 70,289 మంది సభ్యుల ఖాతాల్లో రూ.5,29,64,451లు జమ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ శతక బుల్లి బాబు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో 370 మిలియన్ డాలర్ల జట్టు ఎగుమతి

7వ పేజీ తరువాయి

169.23 మిలియన్ డాలర్లు విలువచేసే జట్టు ఎగుమతి చేసినట్లు తెలిపారు. మానవ జట్టు జట్టు ఉత్పత్తుల అసోసియేషన్ ఫ్లెక్స్ కౌన్సిల్ అందించిన సమాచారం ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా జట్టు లభించేది భారతదేశంలోనే అని అన్నారు. అలాగే భారత్‌లో లభించే జట్టు అత్యంత నాణ్యమైనదిగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ వాణిజ్య ప్రదర్శనలకు హాజరేయ్యందుకు సంబంధిత పరిశ్రమలతో కలిసి ఫ్లెక్స్ కౌన్సిల్ చురుకుగదా పనిచేస్తోందని జట్టుతో విగ్గులు వంటి విలువైన వస్తువులు ఉత్పత్తి చేసేందుకు ఎగుమతిదారులకు శిక్షణ ఇచ్చేలా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఇటీవల ఫ్లెక్స్ కౌన్సిల్ నిర్వహించిన అతిపెద్ద బ్యూటీ షో కాస్మోప్రోఫ్ వరల్డ్‌వైడ్ బోలోగ్నా 2023లో ఇండియా నుంచి జట్టు ఉత్పాదనలు చేసే పరిశ్రమలకు చెందిన 2023లో ఇండియా నుంచి జట్టు ఉత్పాదనలు చేసే పరిశ్రమలకు చెందిన 20మంది ప్రదర్శనలో ఇండియన్ పెవిలియన్ ను సందర్శించిన ప్రపంచదేశాల కొనగోలుదారుల నుంచిసానుకూల స్పందన లభించిందని అన్నారు. 2024లో నిర్వహించనున్న ప్రదర్శనలో ఫ్లెక్స్ కౌన్సిల్ ఇదే స్ఫూర్తితో పాల్గొంటుందని మంత్రి తెలిపారు. ఇండియా నుంచి అరుణాచల్ ప్రదేశ్ మీదుగా మయన్మార్ ద్వారా చైనాకు భారతీయ జట్టు అక్రమ రవాణా జరుగు తుందనడానికి ఎటువంటి ఆధారాలు లేవని కస్టమ్స్ శాఖ వద్ద ఎటువంటి కేసులూ నమోదు కాలేదని మంత్రి అన్నారు.

## ఆరిలోవలో కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్

ఆరిలోవ, ఆగస్టు 11, ప్రభాతవార్త

మౌలిక వసతుల కల్పనలో జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు శుక్రవారం స్థానిక 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవ దుర్గమ్మ గుడి వద్ద కళ్యాణమండపం నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ దంపతులు గొలగాని హరి వెంకటకుమారి శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంతా ప్రజలకు ఉపయోగపడే విధంగా సుమారు 1000 మంది సమర్ధ్యం కలిగిన మూడంతస్తుల కళ్యాణమండపం నిర్మాణానికి సుమారు రూ. 2 కోట్లతో శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు సంక్షేమ పథకాలు తీర్చడంతో ముందున్నామన్నారు. ఇప్పటికే ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగిందని, ఇంకా ఎంతో అభివృద్ధి చెందవలిసి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీను, మోహన్‌రావు, జీవీయంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మాజీ సర్పంచ్ మృతి

రాజవొమ్మంగి, అగస్టు 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ పంచాయతీ అమీనాబాద్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కించు రాజబాబు శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. గత నెల 31 తేదీన ఇంటి వద్ద పిచికుక్క కరువడంతో జెడ్డంగి పిహెచ్‌సికి వచ్చి వైద్యసేవలను పొంది అడ్డతీగల ఆసుపత్రికిలో పిచ్చికుక్క కాటు ఇంజక్షన్ చేయించడం జరిగిందని వలంటీరు, బందువు అయిన దుర్గాప్రసాద్ తెలిపారు. గత రెండు రోజులుగా ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొంది శుక్రవారం ఇంటికి తీసుకుని వచ్చిన పిదప రాజబాబు చనిపోవడం జరిగిందని కుటుంబీకులు అన్నారు. ప్రస్తుతం అమీనాబాద్ సర్పంచ్ కించు వెంకటలక్ష్మికు రాజబాబు పెదనాన్న కావడంతో ఆకుటుంబంలో విషాదం నెలకొంది. రాజబాబుకు బార్య జోగిరాజు ఉన్నారు. మాజీ సర్పంచ్ మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. శనివారం అమీనాబాద్‌లో అంత్యక్రియలు జరుగనున్నాయి.

## నేడు సకల కళాకారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

జగదాంబ, ఆగస్టు11, ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీన సకల కళాకారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమంను ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించనున్నట్లు సంఘం వ్యవస్థాపకుడు చెన్నాతిరుమలరావు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి హాజరైన వారు నూతనకార్యవర్గాన్ని ఆశీర్వదించాలనికోరారు. ఈ సందర్భంగా నృత్యాలు, చిత్రగీతాలు, ఏకపాత్రాభినయం, మిమిక్రి, డోనాల్డ్‌డక్ తదితర సాంస్కతిక కార్యక్రమాలతోపాటు విందు సదుపాయం ఏర్పాటుచేసినట్టు తెలిపారు.

## నేడు, రేపు రామ్‌నగర్ లయన్స్ కమ్యూనిటి సెంటర్‌లో విద్యార్థులకు పోటీలు

జగదాంబ, ఆగస్టు11, ప్రభాతవార్త

విశాఖపట్నం లయన్స్‌క్లబ్ వైజాగ్ ఫిల్మ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని రామ్‌నగర్ లయన్స్‌కమ్యూనిటీ సెంటర్‌లో ఈనెల 12,13 తేదీల్లో ఉదయం 10 గంలకు పెన్సిల్ పొట్రైట్స్, స్కెచ్చెస్ ఆఫ్ పెలబ్రిటీస్ ఇన్ తెలుగు ఫిల్మ్‌డామ్‌లను నిర్వహించనున్నట్లు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ గౌరవ కార్యదర్శి నరవప్రకాశరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు పొన్నాడ మూర్తి (పివిఆర్ మూర్తి) పాల్గొంటారని మూవీ ఆర్టిస్ట్ ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా, ప్రోగ్రామ్‌కోఆర్డినేటర్ గా లయన్ సిఎన్ఎస్‌పి కృష్ణారావు పాల్గొంటారని ఎలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు ఎంఎం మహేష్,కార్యదర్శి వి.వి.నరసింహ్వానాయుడు, కోశాధికారి జివెస్‌వి మాణిక్యాలరావు, అధ్యక్షుడు ప్రొఫెసర్ఎన్ఎడి పాల్,సహాయ కార్యదర్శి బి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## టొయోటా రూమియన్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటర్ సరికొత్త టొయోటా రూమియాన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రనకటించింది. ఇది ఆకర్షణీయమైన ప్రీమియం కొత్త ఫ్యామిలీ కార్ అని, సాటిలేని స్థలం అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో గొప్పగా చెప్పుకునే కొత్త కాంపెక్ట్ ఎంపీవీగా నిలుస్తుందని టికేఎం బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. ఇప్పటికే భారతీయ ఎమ్‌పివి విభాగంలో ముందంజలో ఉన్న ఈ సెవెన్ సీటర్ ఆవిష్కరణ మార్కెట్లో టయోటా ఉనికిని మరింత పెంచుతుందని భావిస్తున్నామన్నారు. బీఎంపీవీ విభాగంలోకి టయోటా ప్రవేశాన్ని సూచిస్తూ సౌలభ్య టయోటా రూమియన్ ప్రతిష్టాత్మకమైన అనుకూలమైన అనుకూలమైన ఎంపికను అందజేస్తుందన్నారు. ఎంపీ వీ విభాగంలో వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను సముచితంగా తీరుస్తుందన్నారు. టెక్నాలజీ ఈ సీ ఎన్ జీ టెక్నాలజీతో కూడిన శక్తివంతమైన కే సిరీస్ 1.5 లీటర్ పెట్రోల్ ఇంజన్ వుందని చెప్పారు.

# సర్వం కల్తీమయం.. రోగాల బారిన జనం

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

తినడం నుంచి తాగడంవరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఅశతో ప్రజలు అరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు ఆరోపిస్తున్నారు. ఈరకమైన అక్రమార్కులు పట్ల, వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా ఆరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఏ ఆహారపదార్ధాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి,వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

### కల్తీవలన జరిగే నష్టం:

కల్తీ అహారపదార్ధాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. ఆధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, అర్థికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం, పెద్దపేగు,గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువుగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే ఆందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్ధాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్ధాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువుగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

### కొంపముంచుతున్న కల్తీ ఆహారం

నాన్‌విజ్ వంటకాలు ఆకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువుగా వాడుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మృతిచెందిన జంతువుల కొవ్వులు నుంచి తయారుచేసిన కల్తీనూనెలను ఎక్కువుగా వినియోగించి వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. గతంలో పలునగరాలలో అహారనియంత్రణశాఖ నిర్వహించిన ఆకస్మికదాడులలో ఇటువంటి అక్రమాలను గుర్తించిన విషయాన్ని వీరు గుర్తుచేస్తున్నారు.

## ఎన్నికలెప్పుడొచ్చినా విజయం వైసీపీదే : ఉప ముఖ్యమంత్రి బూడి

### కుల, మతాలకతీతంగా పథకాల అమలు- ఇది జగనన్న చరిత్ర

### -నాడు- నేడుతో ప్రభుత్వ పాఠశాలల వైపే పిల్లల చూపు -టీడీపీ పాలనలో జలగలాల్లో జన్మభూమి కమిటీలు : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

నక్కపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఎన్నికలు ఎప్పుడొచ్చినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో మరలా వైసీపీ అనూహ్య విజయం సాధిస్తుందని, దానికి నిదర్శనం సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కారణమని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం అమలాపురం నుంచి మాడుగుల వెళుతూ నక్కపల్లి వైసీపీ కార్యాలయం వద్ద ఆగారు. ముందుగా పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులాలకు మతాలకు రాజకీయాలకు అతీతంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని పరిపాలన అందిస్తున్నారు కనుక చిన్న పిల్లలు మొదలుకొని పండుటాకుల వరకు మా జగన్ మామ మా కొడుకు అంటూ సంతోషంతో పాటు దీవెనలు అందజేస్తున్నారని, ఆ దీవెనలే ఆ సంతోషమే 2024 ఎన్నికల్లో జగన్ గద్ది నెక్కిస్తాయని మంత్రి అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా మన రాష్ట్రంలో అనేకమైన సంక్షేమ పథకాలు ఆ పథకాలు కూడా పేదవాళ్లకు ఉపయోగపడే విధంగా జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సున్నా వడ్డీ ద్వారా గడచిన మూడేళ్లలో రూ3,615 కోట్లు, ఈ సంవత్సరం రూ.1,353.76 కోట్లు రుణాలను మొత్తం రూ.4,968 కోట్లను మహిళ కోసం కేటాయించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, రైతు భరోసా, చేయూత ఇలా ఏ పథకమైనా సరే మధ్యవర్తుల్లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తూ పాలనలో పారదర్శకంగా తమ ప్రభుత్వం వుందన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల వారు, కొంతమంది టీడీపీ కార్యకర్తలు లబ్దిదారుల నుంచి జలగల మాదిరిగా లంచాలు వసూలు చేసే వారని, పైసలిస్తే తప్పు పనులు చేసే వారు కాదని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రజలు, లబ్దిదారులు గమనించారని, ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎంతోమంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతీ నెలా ఒకటో తేదీనే తెల్లవారకుండా వారింటికి పెన్షన్ అందజేస్తున్న ఘనత తమదేనన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, తల్లిదండ్రులు, పిల్లలు కార్పొరేట్ స్కూళ్లవైపు చూడకుండా ప్రభుత్వ పాఠశాలలవైపే చూస్తున్నారని ఆ విధంగా పిల్లల్లో తల్లిదండ్రులు సంతోషం పాఠశాల వైపు చూసేటప్పుడు కనిపిస్తుందని, ఇది మా జగన్ మామ పాఠశాలంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి అయినంపూడి మణిరాజు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, వైసీపీ నాయకులు కొల్లాటి బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు, గంటా తిరుపతిరావు. తళ్లా భార్గవ్, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండ, అయినంపూడి సురేష్ రాజు, సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), రావి చిన్న, ఉపసర్పంచ్ వీసం రాజు, గొర్ల గోవిందు మన బాల తాతారావు, దేవరపు వెంకట సత్తయ్య, గొడుగుల బంగార్రాజు ముద్దా శ్రీను కోల్నాటి నానాజీ, కొలనాటి తాతాజీ, మామిడి వరహాలు, మహేష్, మాడెం రాజు, కర్రీ బాబ్జి, తదితరులు ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటం దుశ్శాలువాతో డిప్యూటీ సీఎంను వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో సత్కరించారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు చేరువైన పాలన

### తుంపాడ గ్రామ సచివాలయ ప్రారంభోత్సవంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,ఆగస్టు 11,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ సచివాలయాల ఏర్పాటుతో ప్రజలకు పాలన అత్యంత చేరువైందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం తుంపాడలో గ్రామ సచివాలయాన్ని భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు తమకు కావలసిన పనులు చేసుకునేందుకు ఇదివరకు మండల, జిల్లా కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండేవని నేడు గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటుతో పాలకులే ప్రజల వద్దకు వచ్చే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. 2000 జనాభా ఉన్న ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా అన్ని అవసరాలు, అన్ని పనులు సచివాలయాల్లోనే చేసేటువంటి విధానాన్ని ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఒకపక్క ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ను నియమించి వారి అవసరాలు అన్నిటిని తీరుస్తూనే పరిపాలనాపరమైనటువంటి పనులు చేసేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలిపారు. దేశమంతటా ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన గ్రామ సచివాలయ వ్యవస్థను నమూనాగా తీసుకొని ఆయా రాష్ట్రాల్లో కూడా ప్రారంభించాలని సన్నాహాలు జరుగుతున్న విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూర్యకాంతమ్మ, ఎంపీటీసీ నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ కే కనకాలమ్మ, అగ్రికల్చరల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఎం.సరస్వతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, సర్పంచ్‌లు వి.సీతమ్మ, వి రాంబాబు, వి బసవన్న దొర, ఎంపీటీసీలు చిట్టమ్మ, ఎల్ రామకృష్ణ పాత్రుడు, పాస్టర్ ఎం బాబురావు, స్థానిక నాయకులు పి సత్యనారాయణ, ఎల్ సత్యవతి, జి కొండమ్మ, కే గంగ తల్లి, జి ఊర్వశి రాణి, జి రాజారావు, యువజన అధ్యక్షులు కే కొండాజీ, పి సింహాద్రి, సోషల్ మీడియా కన్వీనర్ అల్లాడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో రౌండ్ టేబుల్ సమావేశం



పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న కింద సమస్యలపై అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలతో ఈ నెల 12న రౌండ్ టేబుల్ సమావేశం పాడేరు గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించనున్నామని అఖిల భారత ఏఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింహాచలం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో జి.ఓ.నెం.3 రద్దు, సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశామని సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నపుడు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఎటువంటి మార్గదర్శకాలు లేకుండా దొడ్డిదారిన రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను జిల్లా అధికారులు అమలు చేస్తూ ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వడం, అలాగే ఉద్యోగ సంఘ నాయకులపై అధికారుల కక్ష సాధింపు చర్యల పై, కొత్త జోనల్ వ్యవస్థ - ఏఎస్ఆర్ జిల్లాను జోన్ -2లో కలపడం వల్ల కలిగే నష్టాలపై, ఫేషియల్ అటెండెన్స్‌ను ఉదయం 9గం.లోపే నమోదు దీనిని జీతాలతో లింక్ చేయడం, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులపై దీనిని తప్పనిసరి చేయడం, ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి అమలు చేయడంపై, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అక్రమ బదిలీలు, పదోన్నతులు ఇవ్వడం తదితర సమస్యలపై చర్చించి ఐక్య ఉద్యమ కార్యచరణను ప్రకటించడం జరుగుతుందనీ జిల్లా. కార్యదర్శి సింహాచలం తెలిపారు.

## ఆకర్షణీయంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి : ఐటీడీఏ పీవో వి.అభిషేక్



పాడేరు ఆగస్టు11, ప్రభాతవార్త

పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయం నుండి ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికా రులు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, పద్మాపురం, మ్యూజియం అధికారులతో పద్మాపురం గార్డెన్, కొత్తవలస, చాపరాయి గడ్డ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పద్మాపురం గార్డెన్లో గిరిటేజ్ క్యాంటీన్ ఏర్పాటుచేసి గిరిజన వంటకాలను పర్యాటకులకు అందించాలని సూచించారు. చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పద్మా పురం గార్డెన్లో నిర్మించిన ట్రీ హాట్‌లను ఈనెల 16వ తేదీలోగా పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పద్మా పురం గార్డెన్లో వీడీవీకే, గిరిజన సహకార సంస్థ సంయుక్తంగా గిరి మార్ట్ ఏర్పాటు చేసి గిరిజన ఉత్ప త్తులను, అటవీ ఉత్పత్తులను పర్యాటకులకు విక్రయించాలని సూచించారు. కొత్తవలస హెచ్ఎన్‌టిసిలో ఏర్పాటు చేసిన కాటేజీలకు పూర్తిస్థాయిలో విద్యుత్తు, వాటర్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కొత్తవలసలో కాటేజీల పరిసరాల్లో 200 సిల్వర్ ఓక్ మొక్కలను నాటాలని చెప్పారు. కొత్త వలసలో పనులను 16వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. చాపరాయి గడ్డను సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్ది పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. చాపరాయి గడ్డ వద్ద పాడేరు నుండి వెళ్లే వారికి అటు అరుకు నుంచి వచ్చే వారికి వేరువేరుగా కార్ పార్కింగ్‌లో ఏర్పాటు చేయాల న్నారు. ఐటిడిఎస్ సహాయ ప్రాజెక్టు అధికారులు వీ.ఎస్.ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, మ్యూజియం క్యూరేటర్ మురళి, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజిబాబు, గిరిజన సంక్షేమశాఖ ఏఈ అభిషేక్ పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు ఉచిత నమోదు కార్యక్రమం

పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త



18-59సం.ల వయస్సు గల అసంఘటిత రంగ కార్మి కులు అనగా వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నకారు రైతులు అన్ని రకాల వాహన డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లు, గ్యారేజ్లో పనిచేసే కార్మికులు, దుఖాణాలలో పనిచేసే కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, హొటల్స్ కార్మి కులు, రైస్‌మిల్ కార్మికులు, జీడి పరిశ్రమ కార్మికులు, అంగన్వాడీ, ఆశ వర్కర్లు, నర్సరీలు, మత్స్యకారులు, భవన నిర్మాణ కార్మికులు, వడ్రంగి పనివారు, కూరగాయలు విక్రయించేవారు. ఇటుక తయారు చేసే కార్మికులు, లఘు వ్యాపారస్తులు, ఇంటింట తిరిగి పాలు పోసేవారు, ఇండ్లలో పనిచేసే వారు, బ్యూటీ పార్లర్ పనిచేసేవారు, రిక్షా కార్మికులు, ఆటో కార్మికులు మొక్కలు పెంచే కార్మికులు మొద లగు వారు ఈ-శ్రమ కార్డులు అర్హులని కార్మిక శాఖ సహాయ కార్మికాధికారి పీ.సూర్యనారాయణ పేర్కొ న్నారు. ఈ- శ్రమ్ కార్డు రిజిస్ట్రేషన్ చేసుకొని కామన్ సర్వీస్ సెంటర్లోను, మీ-సేవ సెంటర్లోను, గ్రామ సచివాలయంలోను, మొబైల్ నుండి ఈ- శ్రమ కార్డు పొంద వచ్చున్నారు. రిజిస్ట్రేషన్‌కు ఆధార్ కార్డ్ (బ్యాంక్ లింకు చేయబడిన మొబైల్ ఫోన్), బ్యాంక్ పాస్ బుక్, నామినీ ఆధార్ కార్డు, మీ స్వంత సెల్ ఫోన్ తీసుకొని ధరఖాస్తుదారుడు స్వయంగా వెళ్లాలని అయన తెలిపారు. ఈ శ్రమ పోర్టల్ నందు నమో దు చేయు కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షలు, శాశ్వత అంగవైకల్యం పొందితే 2 లక్షలు, పాక్షిక అంగవైకల్యంనకు రూ.1 లక్ష కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందనీ అలాగే వైద్య ఖర్చులు కేంద్రమే భరిస్తుందన్నారు. వలస కార్మికులు ఎక్కడ ఉన్నారో గుర్తించి, వారికి ఉపాధి కల్పిస్తుందనీ ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తిస్తాయనీ ఈ శ్ర మ్ కార్డు పైన పోర్కన్న ప్రతీ ఒక్కరూ పొందాలని సహాయ కార్మికాధికారి సూర్యనారాయణ తెలిపారు.

## వైఎస్సార్సీపీ రైతు పక్షపాత ప్రభుత్వం

### పాలమామిడిలో రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,ఆగస్టు 11,ప్రభాతవార్త

తమది రైతు పక్షపాత ప్రభుత్వమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం పాలమామిడి, వంజరిల్లో రైతు భరోసా కేంద్రాలు, సొలభంలో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ రైతుల పక్షాన్న పాలిస్తున్నారని తెలిపారు. రైతుల ముఖాల్లో చిరునవ్వులు చూడడం కోసం జగన్మోహన్ రెడ్డి నిరంతరం తపిస్తుంటారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు భరోసా పథకం పేరుతో అర్థిక చేసి సాయంతో వారిని ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే దానికి కట్టుబడే జగన్ అన్నదాతల పక్షాన్న నిలుస్తున్నారు. ప్రతి సచివాలయానికి అనుబంధంగా రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసి రైతులు ఏయే సమయంలో ఏ పంటలు వేసుకోవాలో శాస్త్రవేత్తలు స్వయంగా పరీక్షలు చేసి తెలియజేస్తున్నారన్నారు. రైతులు తమ పొలాల్లోని మట్టి తీసుకొస్తే దాన్ని పరీక్షించి ఏ పంటలకు అనుకూలమో తెలుసుకునేందుకు రైతు భరోసా కేంద్రాలు వేదికలుగా పనిచేస్తున్నాయన్నారు. అది మాత్రమే కాకుండా వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచుకునేందుకు, ఎరువులు తదితర వ్యవసాయ సంబంధమైన అన్ని కూడా పొందడానికి కేంద్రాల ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఆర్‌బీకేల ద్వారా వ్యవసాయ పనిముట్లను 90 శాతం సబ్సిడీపై ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో సమయానికి విత్తనాలు కూడా రాని పరిస్థితులు రైతులు ఎదుర్కొన్నారని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో సకాలంలో విత్తనాలు అందించడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. జి.మాడుగులకు 400 క్వింటాళ్ల వరి విత్తనాలు 360 క్వింటాళ్ల రాజ్ మా విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని, ఈ సీజన్ కి జిల్లాకు 4550 క్వింటాళ్ల విత్తనాలు ఇండెంట్ పెట్టడం జరిగిందని తెలిపారు. గతంలో వ్యవసాయ సంబంధ సమస్యల పరిష్కరించుకోవాలంటే నియోజకవర్గ, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేదన్నారు. ప్రతి రైతు ఆర్‌బికే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, పాల మామిడి సర్పంచ్ సురభంగి రామకృష్ణ, సొలభం ఎంపీటీసీ చిన్నారావు, వంజరి సర్పంచ్ కొర్ర రవి, వంజరి ఎంపీటీసీ కొర్ర మధు, మత్స్య కొండం నాయుడు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, ఎంపీటీసీ సన్యాసిదొర వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ పాంగి చిట్టిబాబు, ఎంపిటిసి పాంగిలక్ష్మి, కన్వీనర్లు పాంగి రామకృష్ణ, కొండపల్లి మత్స్యరాజు, వంజరి శ్రీను, బోనంగి బాలయ్య పడాల్, కుమ్మరి చంద్రపతి, బోనంగి మత్స్యకొండ బాబు, కొంతలం వెంకటరావు మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు డివిజన్ సమగ్ర సర్వే



పాడేరు, ఆగస్టు 11,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో సమగ్ర సర్వేను ప్రారంభించి హుకుంపేట దుంబ్రిగూడ అరకు అనంతగిరి మండలాలు, పెదబయలు ముంచంగిపుట్ మండలాల సమగ్ర సర్వేలో భాగంగా పాల్గొన్న ముంచంగిపుట్టు సభ్యులు నూతనంగా సంఘాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సంఘాన్ని శ్రీ దుర్గా గంగాదేవి ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్స్ సంఘంగా నామకరణం చేశారు. అలాగే సంఘానికి నాయకులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు, గౌరవ అధ్యక్షులు కొట్టగుళ్ళి రామారావు, అరుకు పాడేరు అధ్యక్షులు వాంతల గోవిందరావు, పోట్నూరి బబ్లూ అలాగే పాడేరు ప్రధాన కార్యదర్శి సందడి దామోదరము మఠం స్వామీ నాయుడు, ప్రకాష్ రావు, సారమండ వరప్రసాద్, కే.సత్యారావు, గోవర్ధన్, జీ.తిరుపతి, ఎం.శంకర్, నూతన అధ్యక్షులు వంతల లక్ష్మణ రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కుంభా రవిబాబు కలిసిన పాడేరు డిప్యూటీ తహశీల్దార్ రంగారావు



పాడేరు,ఆగస్టు 11,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు ఎన్నిక కావడంతో శుక్రవారం పాడేరు డిప్యూటీ తహశీల్దార్ గండేరు రంగరావు పుష్పగుచ్ఛంతో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూడా సుబ్రహ్మణ్యం,బాబురావు పాల్గొన్నారు.

## ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త



సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరు అనాధా శరణాలయంలో వంద మంది పిల్లలకు పాఠ్య పుస్తకాలు పెన్నులు స్వీట్స్ పంపినీ చేసారు.అలాగే పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం ప్రతినిధులు కొట్టగుల్లి రామారావు, వియ్యపు అప్పలరాజు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా ఇంటింటి ఓటరు సర్వే నిర్వహించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు ఆగస్టు 11, ప్రభాతవార్త

ఇంటింటికి ఓటరు సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు నమోదు ప్రక్రియపై మరణ ధృవీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరణ ధృవీకరణ పత్రా లు ఆధారంగా మృతి చెందిన ఓటర్లను తొలగించాలని అయన ఆదేశించారు. పివిటిజి ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటి వరకు 35 శాతం సర్వే పూర్తి చేశారని, మిగిలిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అయన సూచించారు. బిఎల్ఓలు వాలంటీర్లు లేకుండా సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశిం చారు. డూప్లికేట్ ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించాల న్నారు. వచ్చే అక్టోబరు నెలలో మండల స్థాయిలో ఓటరు నమోదు ప్రక్రియపై సమావేశం నిర్వహిస్తా మని చెప్పారు. జిల్లాకు 3100 వివి ప్యాడ్స్ చేరుకున్నాయ న్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు వస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు డి.ఆర్.ఓ, పి.అంబేద్కర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో విశ్వ గురు కార్యక్రమం

పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త



పాడేరు అమ్మ భగవాన్ భక్తుల శుక్రవారం స్థానిక శ్రీశ్రీశ్రీ మొదకొండమ్మ తల్లి ఆలయంలో విశ్వ గురు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనురాధ దాసాజి ఆన్లైన్ ద్వారా సందేశం అందించి సనాతన ధర్మం ముందు తరాలకు అందించలని ముఖ్య సంకల్పంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి భక్తుడు ప్రతి ఉరులో హిందూ ధర్మ ప్రచార చేసి మూతబడిన ఆలయంను తెలిచి ఆలయంలో పూజలు పునర్ ప్రారంభించాలని తెలిపారు. పత్యతీక సంస్కృతికి పిల్లలు చెడు వ్యసనాలు గుర్రై భవిషత్ తారలు జీవితం అయోమయం గురి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కనుక భక్తులు అందరూ ఒక్క సంకల్పం తీసుకొని దర్మ కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమ ణ్యం శర్మకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.బలంనాయుడు, కృష్ణకుమారి, రామునాయుడు, మల్లిక, రామలింగనాయుడు, ప్రసన్నకుమారి, సత్యవతి, కొండబాబు, రామారావు, నారాయణ సంజీవి, మహీంద్రాకుమార్, సింహాచలం, సాయి, రూపిని, వనిత, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



చీడికాడ మండలం పెదగోగాడ నాల్గవ వార్డ్ మెంబెర్‌గా ఏకగ్రీవంగా గెలుపొందిన నౌడు ప్రశాంతికి మాడుగుల నియోజకవర్గ టీడీపీ నేత పైలా ప్రసాదరావు అభినందనలు తెలియజేసారు. (మాడుగుల, ప్రభాతవార్త)

## టిఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ సమావేశం



పిఎం పాలెం, ఆగస్టు 11, ప్రభాతవార్త

విజయవాడ, మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు పాల్గొన్నారు. కార్మికుల సమస్యలపై కొన్ని అంశాలపై ఎజెండా ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చ, అన్ని పరిశ్రమల్లో యూనియన్స్ ఏర్పాటు, అన్ని పరిశ్రమల్లో రిజిస్టర్ అయి ఉన్న కార్మిక సంఘాలకు టిఎన్‌టియుసి అనుబంధ పత్రాలు జారిచేసి మెంబర్‌షిప్ డ్రైవ్ చేపట్టే విధంగా చర్యలు, పర్మినెంట్ కార్మికులు, అసంఘటిత కార్మికుల సమావేశాలు ఏర్పాటు, కార్మిక సమస్యలపై ప్రభుత్వాలపై పోరుబాట, ఇవే కాకుండా రేపు రాబోయే మూడు నెలల కాలంలో రాష్ట్రమంతా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమాలు, గంగవరం పోర్ట్ కార్మికుల చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతుగా నిరసన కార్యక్రమాలు, అసంఘటిత కార్మికులు దరికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ అమలయ్యే విధంగా ప్రభుత్వాలపై పోరుబాట, అన్ని జిల్లాల్లో ఇఎస్.ఐ. హాస్పిటల్స్ నిర్మించే విధంగా ప్రభుత్వంపై సమర శంఖారావం, కార్మిక సమావేశాలు ఏర్పాటు చేసి రాబోయే కాలంలో ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా శాశ్వత పరిష్కారం ప్రభుత్వాల ద్వారా అందే విధంగా కార్మిక శంఖారావం ద్వారా అంశాలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోతి శివాజీ, బందారు అప్పారావు, లెనిన్ బాబు, చెల్లా రామ్మోహన్, గుమ్మడి నరేంద్రకుమార్, మానవరపు అప్పల నాయుడు, రొంగలి గోపాలకృష్ణ, సక్కా లక్ష్మణరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రేపు విశాఖలో కెసిఐ రిజిస్ట్రేషన్ డ్రైవ్

మాధవధార, ఆగస్టు 11, ప్రభాతవార్త

రేపు విశాఖపట్నంలో విశాఖ కెన్నెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతి శునకాలకు కెసిఐ (కెన్నెల్ క్లబ్ ఆఫ్ ఇండియా) రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమం జరుపుతున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న శునకానికి, మైక్రోచిప్, కెసిఐ ఓనర్‌షిప్ సర్టిఫికేట్, కెన్నెల్ మ్యాగజైన్‌కు సంవత్సరానికి ఫ్రీ సబ్‌స్క్రిప్షన్, అక్టోబర్ 8న జరిగే నేషనల్ డాగ్ షోకి ఎంట్రీ ఫ్రీ అని కార్యవర్గం తెలిపారు. సంతోష్ పెట్ నీడ్స్, గవర్నమెంట్ వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా జరుగును. వివరాలకు నారాయణ రెడ్డి, కృష్ణని సంప్రదించగలరన్నారు.

## సత్య కళాశాలలో జాబ్ మేళా పూర్తి

మాధవధార, ఆగస్టు 11, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 11వ విజయనగరం జిల్లా ఉపాధి కల్పన అధికారులు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సత్య డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మేళాకు 110 మంది అభ్యర్థులు హాజరు కాగా 48 మంది ఎంపిక అయ్యారు. ఎంఎస్ఎన్ లెబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి10 మంది, ఫ్లిప్ కార్ట్ కంపెనీకి 12 మంది, ఐఐఎఫ్ఎల్ సమస్త ఫైనాన్స్‌కి 26 మంది ఎంపికయ్యారు. ఈ ఎంపిక ప్రక్రియ జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.అరుణ, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగాయి. కళాశాల సంచాలకులు డా.మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయిదేవమణి, కంపెనీస్ హెచ్ఆర్‌లు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు వైసీపీ గుర్తింపు : మాజీ జెడ్పీటీసీ కొర్ర కాసులమ్మ

హుకుంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త



పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు వైసిపి ప్రభుత్వం తప్పక గుర్తింపు నిస్తుందని మాజీ జెడ్పిటిసి కొర్ర కాసులమ్మ తెలిపారు. కుంభ రవిబాబుకు గవర్నర్ కోటా క్రింద ఎమ్మెల్సీ పదవి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపునిస్తుందని ఆమె పేర్కొన్నారు. అరకు నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడైన కుంభ రవిబాబుకు ఎమ్మెల్సీ పదవి రావడంపై ఆమె ఆనంద వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో మంచి పట్టున్న వ్యక్తిగా అందరి మన్ననలు పొంది నియోజకవర్గంలో గ్రామ గ్రామాల్లో తిరుగుతూ అందరి సమస్యలపై అవగాహన ఏర్పరుచుకొని మంచి వ్యక్తిగా పేరు సంపాదించారన్నారు. కుంభ రవిబాబు సేవలపై నమ్మకం ఉంచిన మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డికి మన్య ప్రాంతం తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతిలి సర్పంచ్ రేగం రమేష్, ఎంపీటీసీ మాజీ వైస్ సర్పంచ్ నైని మత్స్యరాజు, జన్ని కొండలరావు, వంతాల వెంకటి, బి.సూరిబాబు, మర్రి ప్రసాద్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

హుకుంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త



గిరిజన మారుమూల ప్రాంతాల రహదారులు అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. శుక్రవారం హుకుంపేట మండల కామయ్యపేట రెండు కోట్ల 15 లక్షల (పిఎంజిఎస్‌వై) నిధుల తో నిర్మాణాలు చేపట్టనున్న తారు రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో మారుమూల రహదారులు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఎప్పటినుండో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య శాశ్వతంగా తీరనుందని తెలిపారు. మారుమూల ప్రాంతాల సైతం విద్య వైద్య మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం గడప గడప కార్యక్రమాల ద్వారా ఎన్నో సమస్యలు తెలుసుకున్నామని వాటిని తీర్చడం కోసం ప్రభుత్వానికి నివేదించామన్నారు. గిరిజన ప్రాంతవాసుల సమస్యలపైన ఎన్నో బృహత్తర పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్రాలు ప్రవేశపెట్టలేని కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. అన్ని వర్గాల వారిని ఆర్థిక ధనవంతులుగా చేసిన ఘనత మన వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ జగన్ బలహీన వర్గాల వారిని ప్రోత్సహిస్తూ ప్రజల కోసం పని చేస్తున్న మన ప్రభుత్వం మరల అధికారులకు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎంపీపీ కూడా రాజ బాబు సర్పంచులు రంజిత్ కుమార్, సీదరి శాంథ, పాంగి బేసు, అంజిబాబు, కొర్ర నాగరాజు, ఎంపీటీసీ పి.లింగేశ్వరరావు, తడబారికి సురేష్ జిల్లా వ్యవసాయ సలహా సభ్యులు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## మండలంలో ఆగని శిశుమరణాలు

హుకుంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త



హుకుంపేట మండలం బారామసి పంచాయితీ నీలంపుట్టు గ్రామంలో శుక్రవారం ఉదయం మూడు నెలల శిశువు మృత్యువాత పడ్డారు. గ్రామానికి చెందిన శౌనబ మహేష్ ప్రమీల దంపతులకు మూడు నెలల కిందట మగ బిడ్డ పుట్టాడు. అయితే గత నాలుగు రోజుల నుండి తీవ్ర విరోచనాలు కావడంతో పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వ్యాధి తగ్గుముఖం కావడంతో తన సొంత గ్రామం అయినా నీలం పుట్టుకు తీసుకువచ్చారు. అయితే గురువారం అర్ధరాత్రి నుండి వ్యాధి తీవ్రరూపం కావడంతో 108 వాహనానికి సమాచారం అందించారు వారు ఎంతకీ రాకపోవడంతో ప్రైవేట్ వాహనం ద్వారా మరల పాడేరు ఆసుపత్రికి తరలించిన కొద్దిసేపటికి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ దంపతులకు ఇది రెండవ కాన్పుగా మొదటి కాన్పులో ఇద్దరు కవలలకు జన్మనివ్వగా వారు కూడా మృత్యువాత పడ్డారు. అయితే ఈ శిశువైనా ఉంటారేమోనని గంపెడు ఆశతో ఉన్నమాకు ఆ దేవుడు చివరకు పుట్టెడు దుఃఖం మిగిల్చాడని బోరున విలపించారు.

## పాడైన జిమ్ పరికరాలు... కొత్తవి పెట్టాలని అవంతి ఆదేశాలు

భీమునిపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



స్థానిక బీచ్ వద్ద ఓపెన్ జిమ్ వద్ద జిమ్‌కి సంబంధించిన పరికరాలు పాడైపోయినందున, వాటి స్థానంలో కొత్తవి పెట్టవలసినదిగా శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు జోనల్ కమీషనర్ బి.రాము సిబ్బందితో వచ్చి పరిశీలించి, వెంటనే కొత్తవి ఏర్పాటు చేయుదుమని, నెల రోజులలో ఈ పని చేయుదుమని చెప్పడం, ఓపెన్ డెఫకేషన్ బీచ్ వద్ద సమస్యగా మారిందని, వాటిని అక్కడ పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల వారు జోనల్ కమీషనర్‌కి చెప్పగా, వాటికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. మార్నింగ్ వాక్‌లో ఉన్న వివిధ స్వచ్ఛంద సంస్థలు సభ్యులు అయిన భీమిలి టెన్నిస్ క్లబ్మెంబర్స్, ఫ్యాబ్ సభ్యులు, సాగర్ వాకర్స్ (సా), లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. 3వ వార్డు వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి మైలపల్లి షణ్ముఖ రావు, వాకర్ కోట మల్లికార్జునరావు, కాళ్ళ సన్నీ, మారోజు గోపి, ఎం.వి.పార్వతీషం, వెంకటేష్, అమ నాపు అప్పలనాయుడు, ఎస్.సూర్యనారాయణ, నాగిరెడ్డి బాబ్జి, సాంబ పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు మొక్కలు పెంచడానికి కనీస చేయూతనివ్వాలి

### దారెల సర్పంచ్ పాంగి పాండు రంగస్వామీ



ముంచంగిపుట్టు, ఆగస్టు 11, ప్రభాతవార్త

ముంచింగిపుట్టు మండలం దారెల గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న కుమ్మరిపుట్ గ్రామంలోని సర్పంచ్ పాండు రంగ స్వామీ రైతులతో కలిపి కాఫీ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ మాట్లాడుతూ ప్రభుత్వం దారేల గ్రామ పంచాయితీలో సుమారు 22 ఎకరాలకు గాను ఎకరానికి 1000 మొక్కలు చొప్పున 22 వేల మొక్కలను రైతులకు పంపిణీ చేశారనీ అన్నారు. ప్రభుత్వం కాఫీ రైతులకు కనీస సదుపాయం కల్పించడం లేదనీ మొక్క ఏదిగే వరకు రైతు తన సొంత డబ్బుతోనే మూడు నెలల పాటు నర్సరీ ఏర్పాటు చేసుకొని మొక్కను పెంచకొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి కాఫీ రైతులకు కనీస చేయూతను ఇవ్వాలని సర్పంచ్ పాండు రంగస్వామీ ప్రభుత్వానికీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ అర్జయ్య, కాఫీ లయిజన్ వర్కర్ పాంగీ యుగంధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్.గిరీష్ దొర, మహిళ పోలీస్ సుమలత, కుమ్మరి పుట్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ వేడుకలు



భీమునిపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ వేడుకలు నా భూమి.. నా దేశం నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం అమలు కొరకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, ఆదేశాల మేరకు బోడమెట్ట పాలెం గ్రామ పంచాయితీ, దాకమర్రి, లక్ష్మీపురం, ముల కుద్దు, పెదనాగమయ్యపాలెం, సింగనబంధ, తాటితూరు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డివిఎస్ఎస్ఎన్ రాజు, ఎంపీపీ బోని బంగారు నాయుడు, సర్పంచ్లు, నేవీ అధికారులు, పంచా యితీ సెక్రటరీలు, అధికారులు పాల్గొన్నారు.

## కీ.శే.చిల్ల ధర్మారెడ్డి వర్ధంతి కార్యక్రమం



భీమునిపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

జీవీఎంసీ చిల్లపేట గ్రామంలో కీ.శే ధర్మరెడ్డి వర్ధంతి సందర్భంగా జె.వి.కైలాస్ రెడ్డి, నీలాపుశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ సీనియర్ నాయకులు గుండెల అప్పారావు, జ్యోతిని వెలిగించారు. అక్రమాని కిరణ్ కుమార్, చిల్ల బాబాయ్యరెడ్డి పూలమాలలు వేశారు. యూనియన్ నాయకులు ఎం.ఆదినారాయణ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, సి.హెచ్.ఆదిరెడ్డి, ఎస్.ఈశ్వరరావు, జి.రమణ, టి.కూర్మారావ్, ఎస్.రామకృష్ణ, ఎన్.సురేష్ రెడ్డి, కె.ఎర్రయ్య రెడ్డి, తమ్మిన విజయ్, సి.హెచ్.గోపి, సి.హెచ్.సూరిబాబు, సి.హెచ్.వెంకటరావు, డి.శ్రీను, చిట్టివలస జూట్ మిల్ వాచ్మెన్ స్టాఫ్ తదితరులు పాల్గొని ధర్మారెడ్డికి నివాళులర్పించారు.

## షాక్ కొడుతున్న ఐరన్ ఎలక్ట్రికల్ పోల్... కొత్త స్తంభం ఏర్పాటు

భీమునిపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



జీవీఎంసీ ఒకటో వార్డు కొత్తపేట పిట్ట వారి వీధి వద్ద ఐరన్ ఎలక్ట్రికల్ పోల్ షాక్ కొడుతుందని, ఇండ్లలో విద్యుత్ వినియోగం పెరిగి లోవోల్టేజ్ కారణం గా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద లైన్ ట్రిప్పు అవుతూ తరుచూ విద్యుత్ సరఫరా ఆగిపో తుండడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుందని టిడిపి విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ ఫిర్యాదు చేయడం జరిగింది. చిట్టివలస సబ్ స్టేషన్ ఏ.ఇ.రవి స్పందించి ఇనుప స్తంభం స్థానే సిమెంట్ స్తంభం వేయించారు. సింగిల్ ఫేస్‌లో ఉన్న ఎలక్ట్రికల్ లైన్‌ను నూతనంగా త్రీ ఫేస్ లైనుగా మార్పు చేసినందుకు వీధి ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ ఫిర్యాదుకు స్పందిం చి త్వరితగతిన సమస్యకు పరిష్కారం చూపిన ఎ.ఇ.బొట్ట రవికి, ఎలక్ట్రికల్ లైన్ ఇన్స్‌స్పెక్టర్ సత్యనారా యణకి, ఇతర సిబ్బందికి పిట్ట సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



భీమునిపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

వర్షాకాలంలో విరివిగా మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలని దివీస్ ఫార్మా కంపెనీ డైరెక్టర్ మధు సూదనరావు దివి పిలుపునిచ్చారు. నేషనల్ హైవే అధికారులు పిలుపు మేరకు దివీస్ ఎంప్లాయిస్‌చే మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు రామస్వామి, ఫణీంద్ర మాట్లాడుతూ దివీస్ సంస్థను కోరిన వెంటనే మొక్కలు ఏర్పాటు చేసినందుకు, ఆనందపురం నుంచి మహారాజుపేట జంక్షన్ వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి సపోర్ట్ చేసినందుకు దివీస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ జీఎం వైఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ సంస్థ తరుపున ఏటా భీమిలీ నియోజకవర్గంలో వేలాది మొక్కలను వేస్తున్నామని మొక్కలు సంరక్షణను తమ ఉద్యోగులు చూస్తున్నారని, అలాగే మొక్కలు నాటడం వలన వాతావరణం కాలుష్యం అవ్వకుండా ఉంటుందని తెలిపారు. అందువలన అందరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇసిడి డిజిఎం ఎస్.బాలాజీ, మేనేజర్ ప్రసాద్, సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్, ప్రతినిధులు పి.శేఖర్‌బాబు, పి.పైడినాయుడు పాల్గొన్నారు.

## ఆలోచించు ఆంధ్రుడా- విద్యుత్‌పై ఇదేమి బాదుడు : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



ట్రూ ఆఫ్ చార్జీలు అంటారు.. ఎఫ్.పి.సి.సి.ఏ. అంటారు.. ఏదయితేనేమి వినియోగదారుల నెత్తిన బాదుడుకు శ్రీకారం చుట్టడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమా? అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అడ్డూ అదుపులేకుండా జగన్‌రెడ్డి సర్కార్ రాష్ట్ర ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల బాదుడుపై భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడారు. యూనిట్ చార్జీలు, సర్వీస్ చార్జీలు విన్నాముగాని వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఏ రాష్ట్రం చూపని కొత్తకొత్త చార్జీలను ఆంధ్రుడు చూస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అవలంభించని ద్వంద్వ వైఖరి జగన్ రెడ్డి సర్కార్ అవలంభిస్తుందని దుయ్యభట్టారు. 2014-19 మధ్యలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా వాడుకున్న కరెంటుకి ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీలంటూ బాధడమేంటని అన్నారు. నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో ఉండగా వినియోగదారులపై అదనపు భారం పడకూడదనే ఉద్దేశ్యంతో ట్రూ ఆప్ చార్జీలు మినహాయింపు ఇచ్చారని అన్నారు. కానీ నేడు వైకాపా ప్రభుత్వం ఏ విధంగా ప్రజలపై పన్నులు వేద్దామా? అనే ఆలోచన తప్పా మరొకటి లేదని విమర్శించారు. విద్యుత్ వినియోగదారుడు ఎన్నడూ చూడని విధంగా కరెంటు బిల్లులో ట్రూ ఆఫ్ చార్జీలు అని, ఎఫ్.పి.సి.సి.ఏ అని చూస్తున్నామని అన్నారు. వాడిన యూనిట్లకు కరెంటు బిల్లు రూ.200లు ఉంటే రూ.300లు అదనంగా వివిధ రకాల చార్జీల పేరుతో బాదుడుకు శ్రీకారం చుట్టి పేదల రక్తం పిండేస్తున్నారని అన్నారు. 2014-19 సమయంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా యూనిట్ విద్యుత్ రూ.4.86 పై.లకు కొనుగోలు చేస్తే పిపిఏలో భారీ అవినీతి జరిగిందని జగన్ రెడ్డి గగ్గోలు పెట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే పిపిఏలు రద్దు చేశారని అన్నారు. అవగాహన లేని ముఖ్యమంత్రి చేతకాని జగన్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువరేటు కి కరెంటు కొనుగోలు చేసి ప్రజలనెత్తిన పిడుగుద్దులు గుద్దుతున్నాడని అన్నారు. ఆంధ్రుడా ఆలోచించండి వైకాపా ప్రభుత్వం ఏ రంగంలోనైనా ప్రజలను ఏ విధంగా దోచుకుంటుందో అని గంటా నూకరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## యువగళంపై హర్షం : కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



భీమునిపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర నేటికీ 2400కి.మీ. సుదీర్ఘ ప్రయాణం చేయడం పట్ల వేములవలస ఉప సర్పంచ్ యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన లక్ష్య సాధనలో నారా లోకేష్ పాద యాత్ర విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల్లో మమేకమైన యువ నాయకుడు లోకేష్‌బాబు మంచి పేరు తెచ్చుకుంటున్నారని అభినందించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అభిప్రాయపడ్డారు.

## 108, 104వాహన సిబ్బందికి ఫ్లీడ్ హెడ్ సూచన



విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

అత్యవసర సమయాల్లో ప్రజలకు ఉపయోగపడే 108, 104 వాహనాల్లో అన్ని సౌకర్యాలూ పక్కాగా ఉండాల్సిందేనని, వాహనాలు మరమ్మతులకు గురైతే తక్షణమే చేయించుకోవాలని ఆ విభాగ రాష్ట్ర ఫ్లీట్ హెడ్ వరప్రసాద్ (ఆపరేషన్స్) సూచించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎమర్జెన్సీ సేవలందిస్తున్న 108, మొబైల్ మెడికల్ సేవలు అందిస్తున్న 104 వాహనాల పనితీరుపై ఆయన విశాఖ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం సమీక్షించారు. వాహనాల్ని పరిశీలించి సర్వీస్ షెడ్యూల్‌ను పాటించాలని, అత్యవసర మందులు అన్ని వేళల్లోనూ అందుబాట్లో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్ఎఫ్ఎం రవి కిరణ్, డీఎఫ్ఎం జగ్గరాజు, జిల్లా మేనేజర్ త్రినాథ్, విశాఖ సిటీ కో-ఆర్డినేటర్ ఎం.సురేష్, అనకాపల్లి కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు, 104 విభాగ డీఎం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే మన జగనన్న ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

దేవీపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో పూడుపల్లి, చిన రమణయ్యపేట సచివాలయంలో పరిధిలో పరగసానిపాడు, డి.రవిలంక, బోడుగూడెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పాల్గొన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ నాలుగు సంవత్సరాలలో మన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు నగదు ఎంత వచ్చిందో కూడా తెలియజేశారు. రానున్న కాలంలో కూడా ఈ సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలియజేశారు. అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారికి, సరిచేసి, అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరిం చాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కో-ఆప్షన్ నెంబర్, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై కార్యాచరణ తెలపాలి : జిల్లా ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్న దొర

చోడవరం, ఆగస్టు 11, ప్రభాతవార్త



జిల్లా సమీక్ష సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై అధికారులు చేపట్టిన కార్యాచరణ వివరాలను తెలియజేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. శుక్రవారం చోడవరం నియోజకవర్గ అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలో తీసుకున్న నిర్ణయాలపై వెంటనే కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు. తరువాత చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) ఇవ్వాలన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు ముఖ్యమని, అదృష్టవశాత్తు అనకాపల్లి జిల్లాలో అంకిత భావంతో పని చేసే అధికారులు ఉన్నారని, సమన్వయంతో అనకాపల్లి జిల్లాను అభివృద్ధి క్రమంలో మొదటి స్థానంలోనికి తీసుకువెళ్లాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆలోచనతో చేపట్టిన నియోజకవర్గ సమీక్ష డిడిఆర్సీ కన్నా మంచి ఫలితాలను ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సమీక్షను ప్రారంభిస్తూ ప్రతివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో జిల్లాలోని సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తున్నామన్నారు. అదేవిధంగా మండల గ్రామస్థాయిలో కూడా అర్జీలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ప్రతివారం నియోజకవర్గ శాసనసభ్యులు ఇన్చార్జి మంత్రివర్యులతో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు మూడు నియోజకవర్గాలు పూర్తవగా చోడవరం నాలుగో నియోజకవర్గం అని చెప్పారు. నియోజకవర్గ సమీక్షలో ఎమ్మెల్యేలు సూచించిన సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. అందుకు గల సాధ్యాసాధ్యాలను గూర్చి తెలియజేయాలన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో రోడ్ల గురించి వివరిస్తూ చోడవరం నియోజకవర్గంలో కొన్నిచోట్ల రోడ్ల పరిస్థితి బాగాలేదని చెప్పారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపామని కొన్నింటికి మంజూరు కూడా లభించిందని చెప్పారు. అదే విధంగా వెంకన్నపాలెంలో పిహెచ్‌సీ ఏర్పాటు చేయాలని, జగనన్న కాలనీల గృహాల నిర్మాణంలో అయినా కోర్టు కేసులను వీలైనంత వేగంగా పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్ ముఖ్య ప్రణాళికాధికారి జి. రామారావు, డిఎం అండ్ హెచ్ఓ డా.ఏ.హేమంత్, డిసీహెచ్ఎస్ డా.శ్రావణ్‌కుమార్, ఈఈ పంచాయితీరాజ్ వీర నాయుడు, గృహ నిర్మాణ శాఖ పిడి రమామణి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డిపిఓ శిరీష రాణి, ఇతర శాఖల జిల్లా అధికారులు, చోడవరం నియోజకవర్గం వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి ప్రేమ రథానికి అపూర్వ ఆదరణ



మాడుగుల, ఆగస్టు 11, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో శుక్రవారం ఉదయం 7గం.ల నుండి రాత్రి వరకు మాడుగుల మండలంతో పాటు మాడుగుల గ్రామంలో విస్తృతంగా పర్యటించిన శ్రీ సత్య సాయి బాబా ప్రేమ రథానికి భక్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది. వివిధ గ్రామాల్లో పెద్ద ఎత్తున భక్తులు రథం వద్దకు చేరుకుని సత్యసాయి బాబాను దర్శించుకున్నారు. ఈ ప్రేమ రథం మాడుగుల మండలం ఎం కోటపాడు, ఎంకే వల్లాపురం, ఘటరోడ్, డి సురవరం, సాగరం, ఎం.కోడూరు గ్రామాలలో మాడుగుల శ్రీ సత్యసాయి సేవాసమితి వారి ఆధ్వర్యంలో పర్యటించింది. ఈ కార్యక్రమంలో సుమారు 800మంది భక్తులు స్వామివారిని దరిసించుకున్నారు వారికీ వీబూధి స్వామి వారి ఫోటో ఇవ్వడం జరిగింది. అలాగే సాయంత్రం మాడుగుల చేరుకున్న ప్రేమ రథానికి భక్తులు స్వాగతం గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు తదితరులతోపాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామ పురవీధుల్లో ప్రధాని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సమితి మండల ఇంచార్జి, పుట్టా బలరాం, సమితి కన్వీనర్ కే.శ్రీను మాస్టర్, వ్యవస్థాపక కన్వీనర్ పి.శ్రీనివాసరావు, ప్రతినిధులు కే.రాజకొండ, మాడుగుల జెడ్పీటీసీ కే.రమణమ్మ, కరణం రాము, కోట్ని సన్యాసినాయుడు, జి.ప్రభావతి, వార్తకసంఘం సభ్యులు సత్తిబాబు, కొండలరావు, నాగేశ్వరరావు, వెంకట్రావు మహిళలు పాల్గొన్నారు.

## ఏపి పశు వైద్యాధికారుల సంఘం సంయుక్త కార్యదర్శి డా.గణేశ్వరరావుకు ఘనసత్కారం

అరకులోయ, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశువైద్యాధికారుల సంఘం సంయుక్త కార్యదర్శిగా ఇటీవల ఎంపికైన అనంతగిరి మండలం కాశీపట్నం పశు వైద్యాధికారి డా.గణేశ్వరరావును శుక్రవారం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.నరసింహులు, అనంతగిరి, అరకువేలీ, డుంబ్రిగుడ మండలం పశువైద్యాధికారులు సిబ్బంది, సచివాలయ పశుసంవర్ధక సహాయకులు ఘనంగా స్థానిక ప్రాంతీయ పశువైద్య శాల సత్కరించారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత డా.సాగిరి గణేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని పశువైద్యాధికారుల సమస్యలును అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరమెట్ట పశువైద్యాధికారి డా.శీనయ్య, అనంతగిరి పశువైద్యాధికారి డా.సందీప్, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి జె.సాంబశివరావు, మూడు మండలాల సిబ్బంది, సచివాలయ పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ లైబ్రేరియన్స్ డే



అరకులోయ, ఆగస్టు 11, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ లైబ్రేరియన్స్ డే ఘనంగా జరిగింది. లైబ్రరీ విభాగ అదర్వరంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్స్ డా.కే.భరత్ కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో వున్న అద్భుతమైన గ్రంథాలయాన్ని విద్యార్థులు వినియోగించుకొని పరిపూర్ణ జ్ఞానాన్ని పొందాలన్నారు. అలాగే కళాశాల లైబ్రేరియన్ వి.కామేశ్వర రావు మాట్లాడుతూ లైబ్రేరియన్స్ డే గొప్పతనాన్ని వివరించారు. గ్రంథాలయ ఇన్‌ఛార్జి డా.పి.కొండబాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఖాళీ సమయాన్ని కేటాయించి లైబ్రరీకి వచ్చి పుస్తక పఠనం చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ డా. కె.పుష్పరాజు, పట్టాసి చలపతి మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం, ఒక మంచి మిత్రుని వంటిది అన్నారు. డా.ఎం.కృష్ణ మోహన్ మాట్లాడుతూ విద్యార్థికి గొప్ప సంపద గ్రంథాల యంలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, పి.సుందరి రాణి, ఎం.అనిత, ఎస్.రాజు, కె.గోపాల కృష్ణ, జి.సంధ్య, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నా మట్టి- నా దేశం

అరకులోయ, ఆగస్టు 11, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నా మట్టి - నా దేశం కార్యక్రమంలో భాగంగా కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ పిఓలు, విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. మేరా మాటి - మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ డా.కే.భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణలు పాల్గొని మాట్లాడారు. దేశాన్ని ప్రేమించడం, ప్రకృతిని పరిరక్షించడం వంటి వాటిని విద్యార్థులు అలవాటు చేసుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్స్ పుష్పరాజు, పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అంతి కుమారిలు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండి, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణమోహన్, గణేష్, సుందరిరాణి, గురయ్య, రాజు, సంధ్య, గోపాలకృష్ణ, అప్పారావు, కామేష్, బోధనేతల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో నా భూమి.. నా దేశం నేలతల్లికి నమస్కారం.. వీరులకు వందనం కార్యక్రమాలు

గూడెంకొత్తవీధి,ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలంలో దారకొండ, దుప్పులవాడ పెదవలస, కేంద్రాలలో నా భూమి నా దేశం నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమాలను అధికారులు ప్రజాప్రతినిధులు నిర్వహించారు. అమృత సర్వర్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానుద్దేశించి పలువురు మాట్లాడుతూ దేశం కోసం, కుటుంబాలను సైతం లెక్కచేయకుండా, సరిహద్దులో అసువులుబాసిన అమర వీరులకు స్మరించుకోవడం, అదేవిధంగా స్వతంత్రం కొరకు అమరులు అయిన, స్వతంత్ర వీరులకు నివాళులు అర్పించడం, భారతీయులుగా మన బాధ్యతని దేశ స్వాతంత్ర సమరయోధులు అపర మహా భగీరధులను జ్ఞాపకం చేస్తూ స్మరించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం దేశానికే గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అస్వస్థత.. ప్రభుత్వాసుపత్రికి తరలింపు



యలమంచిలి, ఆగస్టు 11, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినిలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆటలు పోటీలు నిర్వహిస్తుండగా సుమారు ఆరుగురు విద్యార్థులకు అస్వస్థకు గురవడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో ముగ్గురికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతోపాఠశాలకు తరలించగా మిగతా ముగ్గురికి వైద్యం అందిస్తున్నారు. విద్యార్థులు అస్వస్థకు గురైన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త హటవుతున్న ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినిల గురించి డాక్టర్లతో చర్చించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని సూచించారు. ముగ్గురిలో ఒకరిని మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఆసుపత్రికి తరలించగా ఆ విద్యార్థిని కూడా మెరుగైన వైద్య చికిత్స అందించడంతో ఆరోగ్యం కుదుటపడింది. పట్టణంలో గత మూడు రోజుల నుండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉపాధ్యాయులు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గుషిణి సర్పంచ్ జమ్ము సన్యాసమ్మ మృతి

## వైసిపి శ్రేణుల్లో విచారం



నెల్లిమర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండలంలోని గుషిణి గ్రామ సర్పంచ్ జమ్ము సన్యాసమ్మ (62) శుక్రవారం వేకువ జామున మృతి చెందారు. గత మూడు రోజుల కిందట ఆమెకు గుండె పోటు రాగా కుటుంబీకులు విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. అయినప్పటికి ప్రయోజనం లేకపోయింది. చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం ఉదయం 4 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. రెండేళ్ల కిందట జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆమె వైసిపి మద్దతుదారుగా పోటీ చేసి గెలుపొందారు.ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సర్పంచ్ సన్యాసమ్మ ఆకస్మిక మృతితో గ్రామంతో పాటు వైసిపి శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది. శుక్రవారం ఉదయం స్వగ్రామం గుషిణిలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు.

### జెడ్.పి. చైర్మన్ చిన్నశ్రీను సంతాపం ..

గుషిణి గ్రామ సర్పంచ్, వైసిపి నాయకురాలు జమ్ము సన్యాసమ్మ మృతి పట్ల జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సన్యాసమ్మ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు,దక్షిణి మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,వైస్ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకంఠంనాయుడు,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, గుర్ల వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు,సర్పంచ్లు అంబళ్ల కిరణ్కుమార్, రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ,పార్టీ నాయకులు క్రోతు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# మెరుగైన పారిశుధ్య పరిస్థితులను నెలకొల్పాలి

నెల్లిమర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త



పారిశుద్యంలో నగరపంచాయితీని మెరుగైన స్థానంలో ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు కృషి చేయాలని నగర పంచాయితీ చైర్పర్సన్ బంగారు సరోజిని అన్నారు. 2.10 లక్షల రూపాయిల నిధులతో కొనుగోలు చేసిన 12 పుష్ కార్డులను, 2 స్ప్రేయర్లను ఆ కార్మికులకు చైర్పర్సన్ సరోజిని , వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వైసిపి నెల్లిమర్ల కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విధుల్లో అంకిత భావం ప్రదర్శించి పారిశుధ్య పరిస్థితులను చక్కబెట్టాలని అన్నారు, సమస్యల పరిష్కారానికి, అవసరమైన పరికరాల కొనుగోలు కు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, శానిటరీ ఇనస్పెక్టర్ డి.ఉమాభాస్కర్,వార్డు శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, నా మట్టి – నా దేశం కార్యక్రమంలో భాగంగా నగరపంచాయితీలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, చైర్పర్సన్ సరోజిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు,మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీకళాశాలలో మన మట్టి, మనదేశ్ కార్యక్రమం





పాలకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

పాలకొండ డిగ్రీకళాశాల ప్రాంగణంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి.జయమణి ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు కలసి శుక్రవారం మేరామట్టి, మేరాదేశ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులు, దేశ భక్తులు జ్ఞాపకార్ధ వారం రోజులు పాటు వివిధ కార్యక్రమాల రూపేనా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులు కలిపి దేశ సమైక్యత, సహబావన, శాంతి, అభివృద్ధికోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐక్యూ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.రాజు, అధ్యాపకులు డా. సిహెచ్ రాఘవేంద్రరావు, కె.శ్రీనివాసరావు, డా.సిహెచ్.ఎసిహెచ్ కుమారి, డా.శ్రీనివాసరావు, పి.రాజ్యలక్ష్మి, డా.జగన్మోహనరావు, పి.రామారావు, ఇతర అధ్యాపక సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగనన్నను నమ్మండి.... భవిష్యత్తును కాపాడుకోండి

## ఎంఎల్సి రఘురాజు

శృంగవరపుకోట, ఆగస్టు 11 ప్రభాతవార్త



జగనన్నను నమ్మండి భవిష్యత్తును కాపాడుకోవాలని ఎంఎల్సి ఇందుకూరి రఘురాజు అన్నారు. శుక్రవారం మండలంలోని మూల బొడ్డవర సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా మంజూరైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను అందించడమని అని అనరు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజల సంక్షేమం , అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని జగనన్న పరిపాలనలోనే రాష్ట్రాభివృద్ధి సంక్షేమం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ రాష్ట్రంలో జగనన్న పాలన రావాలంటే ప్రజలందరూ వైసిపి పార్టీని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో అనంతరం బొడ్డవర సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష పథకం కింద మంజూరైన సుమారు 70 మందికి పైగా లబ్ధిదారులకు కొత్త రేషన్కార్డులను పంపిణీ చేశారు. అలాగే సచివాలయ పరిధిలోఉన్న గృహ నివాసులకు డస్ట్ బిన్బకెట్ లను పంపిణీ చేశారు.

### వాలంటీర్లకు జీతాలు చెల్లింపులు

బొడ్డవర సచివాలయంలో పరిధిలో 16మంది వలంటీర్లకు మే నెలకు సంబంధించి అందవలసిన జీతాలు చెల్లింపుల్లో టెక్నికల్ సమస్య రావడంతో జీతాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఎంఎల్సి రఘురాజు కృషితో మే నెలకు సంబంధించి నిలిచిపోయిన జీతాలు ఆగస్టులో మంజూరయ్యాయి. శుక్రవారం సచివాలయంలో 16మంది వలంటీర్లకు జీతాలు చెల్లింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, వైఎస్ఎంపీపీ సుధారాణి, సర్పంచ్ మీనా, వైసిపి నాయకులు బి.మురళీరాజు, డి.దేముడు, కె.సత్యనారాయణ,శేత వీరన్న, ఎస్.సన్యాసిరావు,శంకర్, నాగరాజు, రామకృష్ణ, అప్పారావు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది , వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు

# మాజీ సీఎం గారూ... మీమాయ మాటలు నమ్మే రోజులు పోయాయి



## కొత్తూరు వైకాపా నేతలు

కొత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త

మాజీ సీఎం చంద్రబాబునాయుడు గారూ... మీ మాయమాటలు ప్రజలు నమ్మే రోజులు ఎప్పుడో పోయాయి అంటూ కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ మరియు వైకాపా నేతలు అన్నారు. శుక్రవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వీరంతా మాట్లాడుతూ గురువారం మండల కేంద్రంలో జరిగిన తెదేపా బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిఎం జగన్మోహనరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధానంగా వంశధార నిర్వాసితుల కోసం ప్రత్యేక ప్యాకేజీ అంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబునాయుడు గారూ... మీ ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు చేసిన మోసాలు ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. నిర్వాసితుల ఓట్ల కోసం మీ జిమ్మిక్కులు నిర్వాసితులు మర్చిపోలేదని గుర్తు చేశారు. జగనన్న అన్ని వర్గాలకు నట్టేట ముంచేశారని విమర్శలు చేస్తున్న మీరు డ్వాక్రా మహిళల రుణమాఫీ, రైతుల రుణమాఫీ నిర్వాసితుల కోసం అదనపు ప్యాకేజీ అంటూ మీరు చేసిన మోసాలు గురించి ఆత్మవిమర్శ చేసుకోవాలని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మా నాయకుడు ఏపి సిఎం జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత మీకు లేదని అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులను మధ్యలో ఆపేసిన ఘనత నీది కాదా అని మాజీ సిఎం చంద్రబాబుపై వైకాపా నేతలు ధ్వజమెత్తారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, కొత్తూరు ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు, ఎంపిటిసి మానను లక్ష్మీనారాయణ, బిట్ 2 సర్పంచ్ యర్రంకి ధర్మారావు కామక త్రినాధరావు, పంకజ్ దాస్, మాజీ సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కపట ప్రేమను రైతులు నమ్మరు

## ఎంఎల్ఎ అప్పలనర్సయ్య



గజపతినగరం, ఆగస్టు 11 ప్రభాతవార్త

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు కపట ప్రేమను జిల్లా రైతాంగం నమ్మే పరిస్థితి లేదని ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబునాయుడు ఇరిగేషన్ ప్రోజక్టుల పేరిట కొత్త నాటకానికి తెర తీశారని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు సాగునీటి ప్రోజెక్టుల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రోజెక్టులక జీవం పోసింది వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. మళ్లీ ఆ స్థాయిలో సాగునీటి ప్రోజెక్టులకు తమ ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. వ్యవసయం దండగ అన్న చంద్రబాబునాయుడు ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధికోసం రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. జిల్లాలో పెద్ద గెడ్డ, తోటపల్లి, తారకరామ తీర్ధ సాగర్ ప్రోజెక్టులను ప్రారంభించింది వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. సాగునీటి ప్రోజెక్టుల్లో లక్ష కోట్లు అవినీతి జరిగిందని ఒకప్పుడు టిడిపి నాయకులు విమర్శిస్తుంటే సాగునీటి ప్రోజెక్టులకు ఒకపైసా కూడా ఖర్చు చేయలేదని చంద్రబాబునాయుడు విమర్శిస్తుండడంహాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రజలను మభ్యపెట్టే మాటలు చంద్రబాబు మానుకోవాలని అప్పలనర్సయ్య హితవు పలికారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు చంద్రబాబుకు లేదని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య, సాగునీటి రంగాలకు తమ ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుచేస్తున్నదని అన్నార. విజయనగరం జిల్లాకు మెడికల్ కాలేజీ ఇస్తామని అధికారంలో ఉన్నపుడు నమ్మబలికిన చంద్రబాబు ఆ మాటను మళ్లీ వెనక్కు తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణమూర్తి రాజు, ప్రభూజీరాజ, జెడ్పిటిసి గార తవుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, సామంతుల పైడిరాజు, కరణం ఆదినారాయణ, పైడిపునాయుడు, కనకల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# పలు పంచాయతీల్లో నా భూమి-నా దేశం





సంతబొమ్మాళి, ఆగస్టు 11 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం పలు పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో నాభూమి-నాదేశం, నేలతల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమంను నిర్వహించారు. కోటపాడు పంచాయతీలోని బృందావనంలో మరువాడ పంచాయతీలోని రెడ్డిక మరువాడలో ఇజ్జువరం పంచాయతీలోని రాజగోపాలపురంలో, నౌపడ, తోటాడ పంచాయతీలలో సర్పంచ్ ఆధ్వర్యంలో అమర వీరుల త్యాగాలకు గుర్తుగా స్థూపాలు ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ జెండాకు వందనం చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్మృతివనం కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రేమలీల, సర్పంచ్లు కోత ఇందిరా, పిలక రవికుమార్రెడ్డి, సూరాడ దాసురాజు, బొడ్డేపల్లి లావణ్య, యర్నాగుల సునీత రామరాజు, ఎంపీటీసీ సభ్యులు కోత సతీష్, సూరాడ రాజారావు, లోపింటి రాములు, ఎపిఓ వాసునాయుడు, ఈసీ మునీంద్ర, సచివాలయం, ఉపాధి సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆమదాలవలస పారిశుధ్యం పరమ అధ్వాన్నం..!

ఆమదాలవలస, ఆగస్టు 11 ప్రభాతవార్త



ఆమదాలవలస పారిశుధ్యం పరమ అధ్వాన్నంగా తయారైందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ ఏర్పడి మూడు పదులు అవుతున్నా పారిశుధ్య నిర్వహణ వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. పారిశుధ్య నిర్వహణకు గాను 23 వార్డులకు ప్రతి ఏటా రూ.2కోట్లుకు పైగా ఖర్చు చేస్తున్న ఆ మేరకు ఫలితం లేకపోయిందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఖర్చు కాగితాలకే తప్పా నిర్వహణ శూన్యమని మున్సిపాలిటీ సిబ్బందితో పాటు 23 వార్డుల ప్రజలు చర్చించుకుంటున్నారు. 23 వార్డుల్లో ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్తకుప్పలు, పూడుకుపోయిన కాలువల్లో దోమల వృద్ధి చెందుతున్నాయి. దీంతో ఇటీవల కురిసిన వర్షాలతో ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఎప్పుడో నిర్మించిన కాలువుల శిధిలావస్థలకు చేరడం, కొందరు వాటిని ఆక్రమించి చిన్న చిన్న దుఖాణాలు, మెట్లు నిర్మించడంతో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వార్డులకు కాలువలు లేకపోవడంతో రోడ్లు మీదకు మురికినీరు ప్రవహించి ప్రజలు పలు వ్యాధులకు గురౌతున్నారు. అలాగే పట్టణ ప్రధాన రహదారి గుండా చెత్తాడబ్బాలు వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీలో ఏ సమస్య వచ్చినా పాలకవర్గానికి చెప్పుకునే వాళ్లమని గడచిన నాలుగేళ్ల నుంచి తమ సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇక్కడ సమస్యలపై దృష్టి పెట్టాలని 23 వార్డు ప్రజలు కోరుతున్నారు.

# నాదేశం నా మట్టి కార్యక్రమంలో ఎంపీపీ



సోంపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండలం జింకిభద్ర పంచాయతీలో భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆజాద్కా అమృత్సరోవర్ కార్యక్రమంలో నా భూమి నాదేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంలో శిలాఫలకం ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, వైస్ సర్పంచ్ సాహుకారి జానీ, వార్డు మెంబర్లు అనంత్, బాబూరావు, ఎపిఓ ప్రమీల, ఫీల్డ్ అసిస్టెంట్ తామాడ జానకి, పంచాయతీ కార్యదర్శి, వలంటీర్స్, సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ నాలుగో విడత సున్నా వడ్డీ నిధులు విడుదల

సోంపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త



వైఎస్సార్ సున్నా వడ్డీ 4వ విడత విడుదల కార్యక్రమం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో సోంపేట మండలంలో గల 1912 సంఘాలకు 22604 సంఘ సభ్యులకు 6.25 కోట్ల రూపాయల చెక్కు పంపిణీ చేశారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ బ్యాంక్లో పొదుపు సంఘాలు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించిన వారికి వడ్డీ పడకుండా పొదుపు సంఘాల యొక్క బ్యాంక్ ఖాతాలలో నేరుగా మీ అకౌంట్లో వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, బొమ్మిడి ధర్మ, సర్పంచ్ నగిరి ప్రభావతి, వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు పొందర లోకనాధం, వెలుగుసీసీలు, డ్వాక్రా సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# వ్యవసాయ సలహా మండలి సమావేశం



సోంపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త

సోంపేట మండల వ్యవసాయ సలహా మండలి నెలవారి సమావేశం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షులు క్రరి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొని మాట్లాడుతూ ఈ ఖరీఫ్లో వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నందున ఆగస్టు 20వ తేదీ వరకు వర్షాలు రాని పక్షంలో ప్రత్యామ్నాయ ప్రణాళికలు మీద రైతులకు, శాస్త్రవేత్తలతో సరైన సూచనలు ఇవ్వాలని కోరారు. సాగుదారు పత్రాల ప్రాముఖ్యత గురించి పంటల పరిస్థితి, ఈ-పంట నమోదుకు సహకరించాలని వివరించారు. పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని డాక్టర్ చైతన్య సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యన్నారాయణ, ఎఓ నరసింహమూర్తి, నీటి పారుదల శాఖ సహా ఇంజనీర్ సూర్యప్రకాష్, విద్యుత్శాఖ ప్రతినిధి, మత్స్యశాఖ సహాయకులు తామాడ చంద్రశేఖర్, సభ్యులు వెదుళ్ల మాధవరావు, కొల్లి గోపయ్య, గోకర్ల ధర్మారావు, లింగం జానకిరావు, వ్యవసాయ సహాయకులు నవీన్, సాయి, వాసు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

25 Glorious years

వార్త

# మున్సిపాలిటీ అభివృద్ధిలో పోలారావు కృషి మరువలేనిది

ఇచ్ఛాపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త



మున్సిపాలిటీని అభివృద్ధి చేయడంలో దివంగత మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పిలక పోలారావురెడ్డి సేవలు మరువలేనివని జిల్లాపరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ అన్నారు. పోలారావు 68వ జయంతి వేడుకల్లో భాగంగా బెల్లుపడలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి,కమిషనర్ ఎన్.రమేష్, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాసురెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, తడక జోగారావు, పిలక సంతు, తదితరులు పాల్గొన్నారు. పారిశుధ్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మస్టర్ కార్యాలయం వద్ద పోలారావు జయంతి వేడుకలు నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్ రామారావు, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.

# ఈదుపురంలో నాభూమి.. నాదేశం

ఇచ్ఛాపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త



ఈదుపురం పంచాయతీలో నాభూమి-నాదేశం కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ నర్తు వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నరు ్త రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, ఎంపీటీసీ ప్రతినిధి నర్తు ప్రేమ్కుమార్యాదవ్, కారంగి మోహనరావు,ఉప్పాడ రాజారెడ్డి, మోహన్ బెహరా, రామచంద్రబెహరా, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో వీరఘట్టం మండలం అందరికీ ఆదర్శం

## ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు



వీరఘట్టం, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఉపాధిహామీ పనుల నిర్వహణలో వీరఘట్టం మండలం అందరికీ ఆదర్శంగా నిలిచిందని, ఇందుకు ఇక్కడ అధికారుల కృషి ఎంతో అభినందనీయమని ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఏడాది జూలై 27 నుంచి ఈ సంవత్సరం ఆగస్టు 10వ తేదీ వరకు నిర్వహించిన సామాజిక తనిఖీలను పకడ్బందీగా నిర్వహించారని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆయా పంచాయతీలు పరిధిలో గ్రామసభలు కూడా నిర్వహించి వారి సందేహాలను కూడా నివృత్తి చేశారన్నారు. ఎపి డిజి శ్రీహరి మాట్లాడుతూ ఈ సామాజిక తనిఖీల్లో 12 మంది డిఆర్పిలు, ఇద్దరు ఎస్ఆర్పిలు పాల్గొన్నారన్నారు. మండలంలో 810 పనులకు గాను 12 కోట్ల 54లక్షల 96వేల 513 రూపాయలు వేజెస్ రూపంలోనూ, నాలుగు కోట్ల 56 లక్షల 52వేల 646 రూపాయలు మెటీరియల్ రూపంలోనూ మొత్తం 17కోట్ల 11లక్షల 49వేల 159 రూపాయలు విలువ గల పనులు జరిగినట్లు ఆయన వెల్లడించారు. అయితే పంచాయతీల వారీగా నివేదికలు వివరిస్తూ వాటి లోటుపాట్లును సభ ముందు ఉంచడంతో చీకటి పడినప్పటికి ఇంకనూ సమావేశం కొనసాగుతూనే వుంది. ఈ పనుల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, ఎంపిడిఓ జి.జయంత్ప్రసాద్, మండల ప్రజాపరిషత్ ఏఓ వై.వి.రమణ, విజిలెన్స్ ఆడిట్ అధికారి డి.సుదర్శనరావు, ఎస్ఆర్పిలు ఎం.తిరుపతిరావు, ఎం.గోవిందరావు, ఎపిఓ జి.సత్యము నాయుడు, డిఆర్పిలు జి.దుర్గాప్రసాద్, వై.శ్యామ్, కె.హరి, కె.కృష్ణ, జి.రామారావు, బి.అశోక్కుమార్, ఎల్.మధులత, కె.మేనక, పి.కృష్ణప్రసాద్, బి.సతీష్, ఆర్.రామకృష్ణ, డి.శ్రీరామ్మూర్తితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# 300 లీటర్ల నాటుసారా పట్టివేత

వీరఘట్టం, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఆటోలో నాటుసారా తరలిసత్తుండగా వచ్చిన సమాచారం మేరకు మండలంలోని తూడి గ్రామం జంక్షన్ వద్ద మాటు వేసి 300 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం.వి.రమణ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఎపి 39 టివి 4080 నెంబరు గల ఆటోలో మండలంలోని నీలానగరం గ్రామానికి చెందిన జంగరపు అప్పారావు, సిరిపురపు చిన్నరాయుడు, బంగారపు కళ్యాణ్బాబులు కలిసి 15 ప్లాస్టిక్ క్యాన్లలో 300 లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా ఆటోతో సహా వారి ముగ్గురిని పట్టుకున్నామని అన్నారు. సాటుసారాను ఆటోను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించిటన్లు ఎస్సై తెలిపారు.

# జిల్లా ఎన్టి బుక్స్ మేనేజర్ పరిశీలన

రేగిడి, ఆగస్టు 11 ప్రభాతవార్త



మండలంలోని దేవుదల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం జిల్లా ఎన్టి బుక్స్ మేనేజర్ ఎన్.సతీష్కుమార్, కె.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెక్ట్స్ బుక్ ్స ప్రెస్ వారి ఆదేశానుసారం మండలంలో అని ్న పాఠశాలలకు ఎన్టిబుక్స్ సరఫరా జరిగిందా లేదా పరిశీలించేందుకు మండలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రేగిడి మండలంలో పలు పాఠశాలలు సందర్శించారు. బుక్స్ అందాయా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సంతకవిటి, వంగర, రాజాం మండలాల్లో కూడా పర్యటించి ప్రతి పాఠశాలకు పూర్తిస్థాయిలో టెక్ట్స్ బుక్స్ అందింది లేనిది విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు సంబంధిత ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ తమకు ఇంకా ఏమైనా పుస్తకాలు కావల్సి ఉంటే ఎంఆర్సి ద్వారా తమకు పంపించాలని తెలిపారు. రాజాం నియోజకవర్గంలో అన్ని మండలాలను పర్యటించి సంబంధిత మండల విద్యాశాఖ అధికారులతో మాట్లాడి పాఠ్యపుస్తకాలు సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు తెలియజేయాలని సూచించారు. ఆయనతో పాటు అకౌంటెంట్కే సూర్యారావు, కెజిబివి ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ వి.చినతల్లి తదితరులు ఉన్నారు.

# పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే పోటీలో స్థానికులే ఉండాలి

## -సమగ్రాభివృద్ధి సంకల్పయాత్రలో సిరిపురం తేజేశ్వరరావు



మెళియాపుట్టి, ఆగస్టు 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో అతి వెనుకబడిన నియోజకవర్గం పాతపట్నం నియోజకవర్గం అని వలసవాదానికి పెట్టింది పేరు పాతపట్నంగా నిలిచిందని ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం మెళియాపుట్టి మండలంలో సమగ్ర అభివృద్ధి సంకల్పయాత్రను చేపట్టారు. మండలంలోని ఆకులమ్మవారి ఆలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాతపట్నం వెనుకబాటుతనానికి వలసనేతలే కారణమని అభివృద్ధిని పక్కనబెట్టి స్వావలంబన కోసం పని చేసే నియోజకవర్గంను ముంచేశారని ఆందోళన చెందారు. పాతపట్నంలో ఉన్న అమాయక ప్రజలు వలసవాదులైనప్పటికీ కూడా గెలిపిస్తే వారు లబ్ధి పోతుంది. పాతపట్నం ప్రజలకు మోసం చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వారసత్వ రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కలమటపై పలు విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఉండగా టిక్కెట్లు ఆశిస్తున్న మామిడి శ్రీకాంత్ పార్టీలో చీలికలు తేవడం కోసమే పని చేస్తున్నారని, నియోజకవర్గానికి ఆయన వలన లాభం లేదని అన్నారు. పాతపట్నం నియోజకవర్గం నుంచి వంశధార, మహేంద్రతనయ నదుల నుంచి నీరు పక్క నియోజకవర్గాలకు త్రాగునీరు వినియోగించుకుంటున్నారు కానీ మన పాతపట్నం నియోజకవర్గంకు త్రాగు, సాగునీరు అవసరమని స్థానిక నాయకులు, వలస నాయకులకు ఎవరు కూడా నియోజకవర్గంనకు అవసరమని ప్రశ్నించరు. రానున్న రోజుల్లో తన గమ్యం లక్ష్యాలు నచ్చిన ఏ పార్టీ ఆహ్వానించినా ఎమ్మెల్యేగా టిక్కెట్ ఇస్తే వెళ్తానని అన్నారు. ఏ పార్టీ ఆహ్వానించకపోయినా ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీలో ఉండడం ఖాయమని తెలిపారు. వలసవాదానికి స్వస్తి చెప్పి స్థానికులు ఎవరూ పోటీ చేసిన నియోజకవర్గ ప్రజలు వెన్నంటే ఉంటారని అన్నారు. ఆయనతో పాటుగా సరాలి సర్పంచ్ షణ్ముఖరావు, పలువురు సిరిపురం బృందం సభ్యులు పాల్గొన్నారు.

12-8 Pg 9 cheli :Layout 1 1/1/02 6:22 AM Page 1



# మొక్కల ఇన్ఫెక్షన్ల నివారణకు..



వర్షాకాలంలో మొక్కలకు ఇన్ఫెక్షన్లు తేలికగా సోకుతాయి. వీటి నుంచి దూరంగా ఉంచడానికి పసుపు. నిమ్మనూనె వంటివెలా ఉపయోపడతాయో నిపుణులు చెబుతున్నారు.

ఆకుల వెనుక మచ్చల వ్యాధి ఈ సీజన్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. కొత్తగా వచ్చే చిగుల్లకూ ఇది వ్యాపిస్తుంది. లీటరు నీటికి 5ఎంఎల్ నిమ్మనూనె, 10 చుక్కల లిక్విడ్ డిష్ వాష్ కలిపిన మిశ్రమాన్ని రెండు వారాలకొకసారి మొక్కలపై స్ప్రే చేస్తుండాలి. కొన్నిసార్లు ఏం చేసినా ఇన్ఫెక్షన్లు దూరం కావు. అప్పుడు లీటరు నీటికి 10 ఎంఎల్ నిమ్మనూనె, రెండు టీ స్పూన్ల పసుపు, నాలుగైదు వెల్లుల్లి రెబ్బల మిశ్రమాన్ని కలపాలి. దీన్ని మొక్కలకు వారానికొకసారి స్ప్రే చేస్తే వ్యాధులు దూరమవుతాయి.

**పసుపుతో...** నెచురల్ ఏజెంట్‌గా పిలిచే పసుపులోపుష్కలంగా ఉండే యాంటీ మైక్రెబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. తొట్టెలు, మొక్కల మొదళ్లలో చేరుకున్న చీమలను దూరంగా ఉంచాలంటే తొట్టెలు, మొక్కల మొదళ్లలో చేరుకున్న చీమలను దూరంగా ఉంచాలంటే తొట్టెలో చిటికెడు పసుపు చల్లితే సరి. మొక్కను తొట్టె మార్చేటప్పుడు మట్టి చెంచా పసుపు వేసి కలిపితే, పోషకాలను మొక్క తేలికగా గ్రహించడానికి తోడ్పడుతుంది. లీటరు నీటిలో టీ స్పూన్ పసుపు వేసి కలిపితే, పోషకాలను మొక్క తెలికగా గ్రహించడానికి తోడ్పడుతుంది. లీటరు నీటిలో టీ స్పూన్ పసుపు కలిపిన మిశ్రమాన్ని అందించినా మంచి ఫలితం ఉంటుంది. కొమ్మలు విరిగిన చోట పసుపు ముద్దను అద్ది, పాలథీన్ కవరు కడితే, కొమ్మ ఉండిపోదు గులాబీ క్కకు పూలు రాలిన తర్వాత కొన్నిసార్లు ఆ కొమ్మ నల్లగా మారుతుంటుంది. అలాగే వదిలేస్తే మొక్కంతా పూర్తిగా ఎండిపోయే ప్రమాదం నల్లగా మారినంతవరకు కొమ్మను కట్‌చేసి అక్కడా పసుపు ముద్ద ఉంచితే తిరిగి కోలుకుంటుంది.

**వ్యాధులకు మందుగా....** మొక్కలకొచ్చే కొన్ని రకాల ఫంగల్ వ్యాధులనూ పసుపు నివారిస్తుంది. ఆకులపై తెల్లని చుక్కల్లా కనిపిస్తే లీటరు నీటిలో రెండు టీ స్పూన్ల పసుపు కలిపిన స్ప్రే చేయాలి. రెండు టీస్పూన్ల చొప్పున పసుపు, డిస్టల్డ్ వైట్ వెనిగర్ 100 ఎంఎల్ పాలను లీటరు నీటికి కలపాలి. ఈ మిశ్రమాన్ని మొక్కపై స్ప్రే చేసినా ఇన్ఫెక్షన్ల బెడద ఉండదు. మందార, మల్లి వంటి మొక్కల కొమ్మలను విడిగా మట్టిలో నాటే ముందు అడుగున చిటికెడు పసుపు అద్దితే త్వరగా ఆ ప్రాంతంలో వేర్లు వస్తాయి. ❑

# ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా పసుపు సంచి ..

**మనవైపు.. ఏంటి ఎర్ర బస్సు ఎక్కొచ్చావా? అనడం వినే ఉంటారు. తమిళనాడులో అయితే ఏంటి పసుపు సంచి చంకన పెట్టుకొచ్చావా? అంటారు. అక్కడి సంస్కృతిలో పసుపు సంచి ఒక భాగం. మధ్యలో.. ప్లాస్టిక్ ప్రభావంతో కనుమరుగైన ఆ పాత ఆచారాన్ని తిరిగి వాడుకలోకి తీసుకొస్తున్నారు తమిళ మహిళలు. వందలమందికి మహిళలకు ఉపాధిమార్గంగా మారిన 'మంజాపై' ఉద్యమం గురించి తెలుసుకుందాం.**

మీండుం మంజాపై (మళ్లీ పసుపు సంచి) తమిళనాడులో ఎక్కడ చూసినా ఈ ప్రచారమే ఇప్పుడు చెన్నైలో రద్దీగా ఉండే కోయంబేడు మార్కెట్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకూ ఎక్కడకెళ్లినా ఓ పెద్ద పసుపు సంచీ కనిపిస్తుంది. అది వెండింగ్ మెషిన్. దానిలో ఓ పదిరూపాయలు వేస్తే చక్కని కాటన్ సంచి చేతికొస్తుంది. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా వీటిని వాడుతున్నారు అక్కడి ప్రజలు. అవును మరి. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలినే స్వయంగా పసుపు సంచి చేత పట్టుకుని ప్రచారం చేస్తోంటే ప్రజలు అనుసరించకుండా ఉంటారా? ఇంతకీ ఈ పాత ఆచారాన్ని తిరిగి వాడుకలోకి తీసుకొచ్చిన గొప్పతనం ఎవరిదో తెలుసా? ఐఎఎస్ అధికారి సుప్రియ సాహుది. ఆమె చొరవతోనే ఈ పసుపు సంచీ ఉద్యమం ఊపందుకుంది. మా ఇంట్లో పెద్దవాళ్లు ఈ సంచి లేకుండా బయటకు వెళ్లేవారు కాదు. కూరగాయాలు, నిత్యావసర వస్తువుల నుంచి.. నగలు కొనడానికైనా సరే ఇది ఉండాల్సిందే బ్యాక్టీరియా ఉండకూడదని పసుపులో నానబెట్టి తయారు చేసేవారు. ప్లాస్టిక్ కారణంగా ఈ సంస్కృతి కాస్తా కనుమరుగైంది. కానీ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించాక ప్రత్యామ్నాయం కోసం వెతుకులాట మొదలైంది. ఆ దిశగా ఆలోచించినప్పుడే చిన్నప్పుడు నేను చూసిన ఈ పసుపు సంచులు గుర్తుకొచ్చాయి అంటారు ఆ రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ విభాగ కార్యదర్శిగా పనిచేస్తున్న సుప్రియ సాహు. నీలగిరి పర్వత ప్రాంత ప్రజల 20 ఏళ్లుగా ప్లాస్టిక్‌ని దూరం పెట్టారు. ఈ మార్పు ప్రభుత్వ నిబంధనల వల లవిజయవంతం కాలేదు. వాళ్లు మనస్ఫూర్తిగా అనుకున్నారు కాబట్టి అయ్యింది. అందుకే ప్రజలకు ఇష్టమైన పసుపు సంచీ ద్వారానే ఈ మార్పుని తేవాలనుకుంటున్నా అనే సుప్రియ జిల్లాలవారీగా పర్యటిస్తూ.. ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. 30 మంది ప్రత్యేక బృందంతో ప్లాస్టిక్ తయారీ సంస్థల నుంచి ఒక్క ఏడాదిలోనే 1700 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారావె. భవిష్యత్ తరాలకి ఈ విషయంపై అవగాహన తెస్తూ ప్లాస్టిక్‌కి వ్యతిరేకంగా పోరాడేందుకు 3 వేలకు పైగా విద్యార్థి బృందాలను తయారు చేశారు.



గౌరి



సుప్రియ

**మూడు కోట్ల వ్యాపారంతో.. ..** ఐటి ఉద్యోగాని వదులుకుని చేతి సంచుల తయారీని ఓ ఉద్యమంగా నడుపుతున్నారు మదురైకి చెందిన గౌరి. 'నా చిన్నప్పుడు మదురైలో ఎక్కడ చూసినా ఈ పసుపు సంచులే ఉండేవి. వాటిని కుట్టే మహిళలకు చేతినిండా పని ఉండేది. ప్లాస్టిక్ పుణ్యమాని కాలుష్యం పెరిగింది. మహిళలకు ఉపాధి కరవైంది. తిరిగి చేతి సంచికి పూర్వ వైభవం తీసుకురావాలని మావారు కృష్ణన్ సుబ్రమణియన్‌తో కలిసి 2014లో ఎల్లో బ్యాగ్ ఫౌండేషన్ ప్రారంభించాం. పెద్దపెద్ద సంస్థలకే కాదు.. చిన్నచిన్న పార్టీలకీ మేం చేతి సంచులను కావాల్సిన విధంగా తయారుచేసి ఇస్తాం. 250 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. రోజుకి మూడువేల బ్యాగులు తయారుచేయగలం. చాలామంది సంచులను డై చేసి ఇమ్మని అడుగుతారు. అలా చేస్తే నీటి వాడకం చాలా ఎక్కువ అవుతుంది. అలా కాదని,.లోగోలని మాత్రం ప్రింట్ చేస్తున్నాం. ప్రస్తుతం మా టర్నోవర్ రూ.మూడోకోట్ల వరకూ ఉంది. ఈ డబ్బులో కొంత భాగం మా దగ్గర పనిచేసే పిల్లల్ని చదివించడానికి ఉపయోగిస్తున్నాం అంటున్నారు గౌరి. ❑

# ఎవర్‌గ్రీన్ ప్రింటెడ్ డ్రెస్సులు

ఫ్లోరల్, మల్టీకలర్ ప్రింట్స్ ఏవైనా మనసుకు ఎప్పుడూ ఆహ్లాదాన్నిస్తాయి. ఫ్యాబ్రిక్ ఏదైనా చూడముచ్చటగా ఉంటాయి . సీజన్‌తో పనిలేకుండా పార్టీ ఏదైనా ఇండోవెస్ట్రన్ లుక్‌తో టాప్ టు బాటమ్ ఎవర్‌గ్రీన్ లుక్‌తో ప్రింటెడ్ ఆకట్టుకుంటున్నాయి. క్యాజువల్ వేర్‌గానూ కలర్‌ఫుల్ అనిపిస్తాయి. అందుకే, డిజైనర్లు ప్రింట్ కాన్సెప్ట్‌ను ఎప్పుడూ వినూత్నంగా ముందుకు తీసుకువస్తుంటారు. వాటిలో కొన్ని డిజైన్స్ ఇవి









# ఆరోగ్య భాగ్యం

## పిల్లల్లో కండ్లకలక



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

కంటి తెల్లగుడ్డు, కను రెప్పల లోపలిభాగాన్ని కప్పి ఉంచే పల్చటి పొరని కంజెక్టయివా అంటారు. ఈ కంజెక్టయివాకి వచ్చే వాపునే కండ్లకలక అంటారు. దీన్నే కంజెక్టవైటిస్, పింక్ ఐ, మద్రాస్ ఐ అని అంటారు. ఇది ప్రత్యక్షంగాని, పరోక్షంగా కాని ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 6 మిలియన్ల పిల్లలు కండ్ల కలకతో బాధపడుతున్నారని అంచాన. ఇది 5 సంవత్సరాల లోపు పిల్లల్లో ముఖ్యంగా మగ పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**కారణాలు :** రోగి వయస్సు, కారణాల్ని బట్టి కండ్లకలక రెండు విధాలుగా వస్తుంది.

**1. న్యూబర్న్ కంజెక్టివైటిస్:** ఇది చంటి పిల్లలు, సంవత్సరం లోపు పిల్లల్లో వచ్చే కండ్లకలక ఇది 3 రకాలుగా వస్తుంది.

ఎ. కెమికల్ కంజెక్టివైటిస్ : ఇది అరుదుగా వచ్చేస్తుంది. ఐడ్రాప్స్ వాడిన కొన్ని గంటలకి కళ్ల వాపు వచ్చి 2-4 రోజుల్లో అదే తగ్గిపోతుంది.

బి. గోనోకాకల్ కంజెక్టివైటిస్ : తల్లికి గనేరియా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, కాన్పు సమయంలో జన నేంద్రియ స్రావాల వల్ల పుట్టిన 2-5 రోజులకి కళ్ళు ఎర్రబడి వాపుతో చిక్కటి స్రావంతో కన్పించి 1-2 వారాలకి తగ్గుతుంది.

సి. ఇన్‌క్లూజన్ కంజెక్టివైటిస్ : క్లామెడియా ట్రాకోమాటిస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల కళ్ళు ఎర్రబడి నీళ్ళు కారుతాయి. ఇది 5-14 రోజులకి తగ్గిపోతుంది.



**2. చైల్డ్‌హుడ్ కంజెక్టివైటిస్ :** ఇది స్కూల్‌కి పోయే పిల్లల్లో కన్పిస్తుంది. ఇది 3 రకాలుగా వస్తుంది.

ఎ. ఇన్ఫెక్షువస్ కంబెక్టివైటిస్ : ఇది బాక్టీరియా మరియు వైరస్ వంటి సూక్ష్మజీవుల వల్ల వచ్చే కంజెక్టివైటిస్ 80% మంది పిల్లల్లో స్టఫలోకాకస్, స్ట్రెప్టోకాకస్, నైసీరియా గోనోకాక్తై, క్లామిడియా, హీమోఫిలియ వంటి బాక్టీరియా ఇన్లెక్షన్స్ వల్ల వచ్చేదాన్ని బాక్టీరియల్ కంజెక్టివైటిస్ అంటారు. 13% మందిపిల్లల్లో ఎడినో వైరస్, హెర్పిస్, ఎంటరో వైరస్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చేదాన్ని వైరల్ చికెనిపాక్స్, కోవిడ్ ఎ, మీజల్స్, ఇన్‌ఫ్లుయెంజా, మొలస్కామ్ కంటేజియమ్ వ్యాధుల వల్ల కూడా కంజెక్టివైటిస్ వస్తుంది.

బి. అలెర్జిక్ కంజెక్టివైటిస్ : దుమ్ము, ధూళి, పూల పుప్పొడి, సుగంధ ద్రవ్యాలు, గడ్డి, జంతువుల చెత్త, వెంట్రుకలు, పక్షుల ఈకలు, హే ఫీవర్ మొదలైన వాటి వల్ల వచ్చే కండ్ల కలకనే అలెర్జిక్ కంజెక్టివైటిస్ అంటారు.

**సి. టాక్సిక్ లేదా ఇరిటెంట్ కంజెక్టివైటిస్ :** వాతావరణ కాల్యుష్యం, సిమ్మింగ్ ఫూల్స్‌లోని క్లోరిన్, కెమికల్ ఎఫెక్ట్ వల్ల పొగ, మంచు, కెమికల్స్, కాంటాక్ట్ లెన్స్ వాడే వారిలో, ఎక్కువ రోజులు ఐ డ్రాప్స్, మందులు, నదులు, బావులు, మురికి గుంటలలో ఈత కొట్టడం వల్ల, సరిపడని ఇరిటెంట్స్ వల్ల వచ్చే దాన్ని ఇరిటెంట్ కంజెక్టివైటిస్ లేదా టాక్సిక్ లేదా కెమికల్ కంజెఇక్టవైటిస్ అంటారు. ❑

# అరటికాయ మసాలా కూర

**కావలసినవి :** అరటికాయలు-2, చింతపండు-నిమ్మకాయంత (పావు గ్లాసు నీళ్లల్లో నానబెట్టుకోవాలి), ఉల్లి తరుగు- పావు కప్పు, నూనె-4 టీస్పూన్లు, ఉప్పు-తగినంత, కొత్తిమీర-చిన్న కట్ట, మసాలా కోసం: ఎండుమిర్చి-5, ధనియాలు-2 టీస్పూన్లు, జీలకర్ర-అరటీ స్పూను, లవంగాలు-5, వీటన్నిటినీ కూర చేయటానికి గంట ముందు, పావు గ్లాసు నీళ్లలో నానబెట్టుకోవాలి.



**తయారీ :**

- అరటి కాయల పై చెక్కు తీసి, చిన్నచిన్న ముక్కలుగా తరిగి, ఆ ముక్కల్ని ఒక గిన్నెలో వేసకుని ముక్కలు మునిగే వరకు నీళ్ల పోసి, కొద్దగా ఉప్పువేసి మీద మెత్తగా ఉడికించి నీళ్ల వార్చు కోవాలి.
- ఉడికిన ముక్కలపై పావు స్పూను పసుపు వేసుకోవాలి.
- ముందుగా నానబెట్టిన ధనియాలు, జీలకర్ర, ఎండుమిర్చి, లవంగాలకు తగినంత ఉప్పు, చింతపండు జతచేసి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి.
- ఉల్లి తరుగును కూడా మీక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి.
- మసాలా ముద్దను ఒక గిన్నెలోకి తీసుకోవాలి.
- స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, ఉడికించి సిద్ధంగా ఉంచుకున్న అరటకాయ ముక్కలను వేసి మూతపెట్టి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి సిద్ధంగా ఉంచుకున్న మసాలా జతచేసి, మరో ఐదు నిముషాలు మసాలా పచ్చి వాసన పోయేవరకు ఉంచాలి.
- కొత్తిమీరతో అలంకరించి, కూరను గిన్నెలోకి ❑

# జ్ఞానం గొప్పది



**నోములు, వ్రతాలు,** నదీస్నానాలు చేయడం కాదు. వాటి ద్వారా జ్ఞానం పెంచుకునే ప్రయత్నం చేయాలి. అన్నింటి కన్నా జ్ఞానమే గొప్పది. ఈ విషయాన్ని శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీత నాలుగో అధ్యాయనం 33వ శ్లోకంలో చెప్పాడు.

**శ్రేయన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప**
**సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమానప్యతే !**



ఆధ్యాత్మిక ఆసక్తి కలిగిన వారందరూ జాగ్రత్తగా గమనించాల్సిన విషయం ఇది. ఎంతసేపూ పూజలు, పునస్కారాలు, గుళ్లు, గోపురాలు, నదీస్నానాలు, వ్రతాలు, నోములు.. వీటిలో మునిగి పోవడం కాదు. విగ్రహారాధన అనేది చిత్తశుద్ధి కోసం మాత్రమే. అంతకు మించి ప్రయోజనం లేదు. ఆ చిత్తశుద్ధి ఎన్ని పూజలు చేసినా, ఎన్ని వత్రాలు చేసినా, ఎన్ని నదుల్లో మునిగినా మనం ప్రయోజం పొందలేక పోతున్నాం. అంటే మనం చేస్తున్న విధానంలో తేడా ఉంది. 'నువ్వు ఎన్ని గుళ్ల గోపురాలు కట్టినా, ఎన్ని నదుల్లో స్నానం చేసినా, ఎన్ని నోములు, వ్రతాలు నోచినా, ఎన్ని యజ్ఞాలు, యాగాదులు చేసినా అన్నింటికన్నా జ్ఞానం గొప్పది. జ్ఞానం పెంచుకోవడమే ముఖ్యం. భగవద్గీతలో శ్రీకృష్ణుడు భక్తికంటే యోగం కంటే, జ్ఞానం గొప్పదని స్పష్టంగా చెప్పాడు. ఏ పని చేస్తున్నా జ్ఞానంతో చేస్తున్నామా లేదా? నిస్వార్థంగా చేస్తున్నామా లేదా? అనేది పరిశీలించుకోవాలి. ❑

ఆధ్యాత్మికం

# అంజీరతో ఆరోగ్యం..

**ఒంట్లో నలతగా ఉన్నా. నీరసంగా అనిపించినా త్వరిత శక్తికి అంజీరను తినమని వైద్యులు సలహా ఇస్తారు. ఎండు వాటిని నానబెట్టుకుని తింటే రెట్టింపు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు పోషకాహార నిపుణులు.**

**బరువు తగ్గడానికి:** అంజీరను రాత్రి నానబెట్టుకుని ఉదయం తింటే దానిలోని పీచు నిదానంగా జీర్ణమై కడుపును నిండుగా ఉంచుతుంది. వేరే పదార్థాలు తినాలనే ధ్యాస లేకుండా చేసి బరువును అదుపు చేస్తుంది.



**చక్కెర స్థాయులను నియంత్రించి..** మధుమేహం ఉన్నవారు నిద్రపోయే ముందు రెండు అంజీరాలను నీటిలో నానబెట్టుకుని పొద్దునే తింటే మంచిది. వీటిలో మేలు చేసే ఒమేగా 3 కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడంలో సాయపడతాయి.

**ఎముకల కోసం :** చాలా మంది మహిళలు క్యాల్షియం లోపంతో బాధపడుతుంటారు. నానబెట్టిన అంజీర తరచూ తింటే దీనిలోని పొటాషియం, క్యాల్షియం ఎముకలను దృఢంగా ఉంచుతాయి.

**గర్భిణులకు :** అజంరాల్లోని విటమిన్ బి6, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి బిడ్డ ఎదుగుదలకు సాయపడతాయి. అయితే అంజీరాలను మితంగానే తీసుకోవడం మంచిది. ❑

# డబుల్ చిన్ తగ్గాలా ?

**థైరాయిడ్, ఆ ప్రాంతంలో కొవ్వు చేరడం.. ఇలా డబుల్ చిన్ రావడానికి కారణాలెన్నో! అది వస్తేనేమో ముఖం అందంగా కనిపించదు. తగ్గించుకోవాలా.. ఈ వ్యాయామాలు ప్రయత్నించేయండి.**

- నిటారుగా నిలబడి తలను కొద్దిగా వెనక్కి వంచి, సీలింగును చూడాలి. తర్వాత దాన్ని ముద్దాడినట్లు చేయాలి. ఇలా పదిహేను సార్లు చేసి నెమ్మదిగా యథాస్థితికి రావాలి. మళ్లీ తలను వెనక్కి వంచి ఇంటి పైకప్పును చూస్తూ నోరు వీలైనంత పెద్దగా తెరిచి ఒకటి నుంచి అయిదు లెక్క పెడుతూ నాలుకను బయట పెట్టాలి. తిరిగి ఐదు లెక్కపెడుతూ లోపలికి తీసుకోవాలి. ఇలా పదిసార్లు చేయాలి.
- నిటారుగా నిలబడి గడ్డాన్ని ఛాతీకి తగిలేలా తల వంచాలి. ఆపై మెల్లగా తలను కుడివైపునకు తిప్పాలి. ఈ స్థితిలో ఐదు సెకను ఉండాలి. యథాస్థితికి వచ్చి రెండో వైపై చేయాలి. ఇలా రోజూ పదిసెట్లు చేయాలి.
- నిటారుగా నిలబడి గడ్డాన్ని ఛాతీకి తగిలేలా తల వంచాలి. ఆపై మెల్లగా తలను కుడివైపునకు తిప్పాలి. ఈ స్థితిలో ఐదు సెకన్లు ఉండాలి. యథాస్థితికి వచ్చి రెండో వైపూ చేయాలి. ఇలా రోజూ పదిసెట్లు చేస్తే సరి.



- నిటారుగా నిలబడి గడ్డాన్ని ఛాతీకి తగిలేలా తల వంచాలి. ఆపై మెల్లగా తలను కుడివైనునకు తిప్పాలి. ఈ స్థితిలో ఐదు సెకన్లు ఉండాలి. యథాస్థితికి వచ్చి రెండో వైపూ చేయాలి. ఇలా రోజూ పదిసెట్లు చేస్తే సరి.
- మెడను నెమ్మదిగా అన్నివైపులూ కలిసేలా గుండ్రంగా నిమిషంపాటు తిప్పాలి. తర్వాత పూర్తిగా పైకీ, కిందకీ వెంటవెంటనే నిమిషంపాటు చేసిన గడ్డం కింద కొవ్వు కరుగుతుంది. తరచూ నవ్వడం లాంటివి చేసినా ముఖానికి వ్యాయామమేనట. గుర్తుంచుకొని నవ్వితే సరి. ❑

# ఎమ్మెల్యే అశోక్ జన్మదిన ఫ్లెక్సీలు ధ్వంసం

**కవ్వింపు చర్యలు సహించం : దేశం నేతలు -పోలీసులకు పిర్యాదుచేసిన ఎమ్మెల్యే అశోక్**



కవిటి,ఆగస్టు11ప్రభాతవార్త

ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్ జన్మదినం సందర్భముగా కవిటి,కొజ్జిరియా,కవిటి-కొత్తూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పూర్తిస్థాయిలో ధ్వంసం చేసిన సంఘటన కవిటిమండలంలో పలు దుమారం రేపింది.ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్ జన్మదిన వేడుకలు కవిటిపంచాయితీ రామయ్యపుట్టుగ గ్రామముల్లోగల ఎమ్మెల్యే అశోక్ స్వగృహం ప్రదేశంలో గురువారంనాడు ఎంతో ఘనంగా వేలాదిమంది అభిమానుల మధ్య జరిగిన సంఘటన పాఠకులకు విదితమే.అయితే జన్మదిన వేడుకలు జరిగిన గురువారంనాడు రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఎమ్మెల్యే ఎదుగుదలను ఓర్వలేక ఫ్లెక్సీలను ధ్వంసం చేసారు.



శుక్రవారం ఉదయం ఈ సమాచారం ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్ తమ అభిమానుల ద్వారా తెలియడంతో వెంటనే కవిటి పోలీసులకు పిర్యాదు చేస్తూ ఈ విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

## కవ్వింపు చర్యలు సహించం : తెలుగు దేశం నేతలు

ఎమ్మెల్యే అశోక్ ఎదుగుదలను ప్రజల్లో ఆయనకు మరింత పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు వ్యక్తులు ఇటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇటువంటి చర్యలు చేపడితే సహించేది లేదంటూ కవిటిమండల తెలుదేశంనేతలు మాజీ జెడ్పిటిసి బెందాళం రమేష్,మండలపార్టీ అధ్యక్షులు మణిచంద్రప్రకాష్,జిల్లా దేశంపార్టీ రైతుసంఘం కార్యదర్శి పుట్టుక అశోక్,మాజీ మండల కోప్షన్ బాసుదేవరౌళోలతోపాటు మండలానికి చెందిన పలువురు తెలుగుదేశంనేతలు మండిపడ్డారు. నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి అలానే ఎమ్మెల్యే అశోక్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దుశ్చ చర్యలు పాల్పడుతున్నారని ఇటువంటి చర్యలు చేపడితే భవిష్యత్తులో ప్రతికారం తీర్చుకోవల్సి వస్తుందని ఘంటాపథం చెప్పారు.ఇది ముమ్మాటికి తెలుగుదేశంపార్టీ పెరుగుతున్న ఆదరణ,ఎమ్మెల్యే అశోక్‌కు ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చేసి పనేనంటూ వారంతా దుయ్యబట్టారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : తహశీల్దార్ పి.శేఖర్

కవిటి,ఆగస్టు11ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కావాలంటూ కవిటి తహాశీల్ధార్ పి శేఖర్ అన్నారు. ఈమేరకు మన భూమి-మన దేశం కార్యక్రమములో బాగంగా శుక్రవారంనాడు స్ధానిక ఉషోదయ యువజనసంఘం అద్వర్యంలో కవిటి శ్రీచింతామణి దేవస్థానం మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమము జరిగింది.ఈ కార్యక్రమములో తహాశీల్ధార్ పి శేఖర్,డిటి రామచంద్రరరావులు ముఖ్యఅతిధులుగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్బముగా తహాశీల్ధార్ పి శేఖర్ మాట్లాడుతూ బావితరాలకు చక 2ని ఆరోగ్యసౌకర్యాలు అందించాలంటే పర్యావరణం కాపాడాలంటే ప్రతి వ్యక్తి మొక్కను నాటి పరిరక్షించి బావితరాలకు మార్గదర్శికం కావాలని తెలిపారు. ఉషోదయ అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు ఆరంగి మధు,పొల్లాయి లక్ష్మణమూర్తి,కార్యదర్శి పులకల వెంకటరావు, ఉపాధ్యక్షులు బెం దాళం హరి,సహకార్యదర్శి తెప్పల మోహనరావు,ప్రతినిధులు పొల్లాయి ఉమామహేశ్వరరావు, ఆరంగి క్రిష్ణారావు,సభ్యులు తంగుడు వెంకటరమణ,కొత్తపల్లి జ్ఞానానందం,జన్ని లోకనాథం,విఆర్ఒ నారాయణరావు,బావన రవి,బచ్చు పాపయ్యరెడ్డి,దాశరధి రౌళోలతోపాటు ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగం మరువలేనిది



గార, ఆగస్టు 11 ప్రభాతవార్త

అమరవీరుల త్యాగం మరువలేనిదని ఎంపిడిఓ రమణ మూర్తి అన్నారు. శుక్రవారం బోరవానిపేట, సాలిహుండం, పూసర్లపాడులో జరిగిన నా భూమి నా దేశం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలమే ఈ స్వతంత్ర్యం అన్నారు. ఆ తర్వాత అమర వీరులకు నివాళులు అర్పించారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎన్ఆర్ఈజీసి సిబ్బంది, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# నందిగాంలో వైఎస్సార్ సున్నా వడ్డీ



నందిగాం, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి చిత్రపటానికి నందిగాం సర్పంచ్ జెసిఎస్ మండల ఇన్‌చార్జ్ జడ్యాడ జయరాం పాలాభిషేకం చేశారు. మహిళలు వైఎస్సార్ సున్నా వడ్డీ వరుసగా నాలుగో ఏడాది పేద అక్క చెల్లెమ్మలకు సాధికారత కల్పిస్తూ వారు చేస్తున్న వ్యాపారాలకు ఊతమిచ్చేలా సున్నా వడ్డీకేరుణాలు అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తూ బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించిన పొదుపు సంఘాల్లోని పేదింటి అక్క చెల్లెమ్మల మీద వడ్డీ భారం పడకుండా వారి తరపున ఆ వడ్డీ భారాన్ని చిరునవ్వుతో స్వీకరించి వైఎస్సార్ సున్నా వడ్డీ క్రింద నేరుగా పొదుపు సంఘాల బ్యాంక్ ఖాతాల్లో రియంబర్స్ చేస్తున్న జగనన్న ప్రభుత్వం.

# ఈ క్రాప్ బుకింగ్ త్వరితగతిన చేపట్టండి : ఎంపీపీ

నందిగాం, ఆగస్టు 11 ప్రభాతవార్త



ఖరీఫ్ సీజన్‌లో ఈక్రాప్ బుకింగ్ త్వరితగతిన చేపట్టాలని నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. నందిగాం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నందిగాం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ మండలి చైర్మన్ శ్యామసుందర రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో ఈక్రాప్ బుకింగ్ సకాలంలో చేపట్టాలని సూచించారు. వంశధార నీరు శివారు ప్రాంతాలకు అందే విధంగా వంశధార అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులందరికీ ప్రతి ఎకరానికి సాగునీరు, ఎరువులు పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశించిన దృష్ట్యా ఆర్‌బికెల ద్వారా డిఎపి, యూరియా అందుబాటులో ఉంచి రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్‌వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివప్రసాద్, తహశీల్దార్ పద్మావతి, వంశధార జెఈ అభిషేక్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# సైకో చంద్రబాబు మతిభ్రమించిన మాటలు మానుకో

**విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



పాతపట్నం, ఆగస్టు 11 ప్రభాతవార్త

ప్రతిపక్ష నేత నారాచంద్రబాబునాయుడు మతి భ్రమించిన మాటలు మానుకోవాలని పాత పట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి చంద్రబాబుకు హితవు పలికారు. చంద్రబాబు పర్యటనలో ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డికి ఎమ్మెల్యే రెడ్డి శాంతికి దూషించిన సందర్భంగా పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉంటూ 40 ఏళ్ల రాజకీయ అనుభవం అంటూ ప్రజల వద్ద చెప్పుకుంటున్న మీకు ఇదేనా రాజకీయ అనుభవం, ఇవేనా నైతిక విలువలు రాజకీయాల్లో నైతిక విలువలు కోల్పోయి మాట్లాడితే రానున్న ఎన్నికల్లో ప్రజలు తుక్కు తుక్కుగా ఓడించి ఇంటికి పంపిస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకి ప్రత్యేక గౌరవం ఉంటుందని అటువంటి గౌరవాన్ని మీరు మీ కార్యకర్తలు విస్మరించి వ్యవహరిస్తున్నారని ఇకనైన ఇటువంటి ధోరణి మానుకోకపోతే ప్రజాకోర్టులో మీకు అవమానం తప్పదని ఖబద్దార్ చంద్రబాబు అంటూ ఆవేశపూరితంగా విమర్శించారు. పిల్లకి ఇచ్చిన మామ ఎన్టీరామారావునే మోసం చేసి వెన్నుపోటు పొడిచిన మీ మోసపూరిత వెన్నుపోటు రాజకీయాలు ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసునని అన్నారు. మీరు మోసం మీ ప్రక్కనే ఉన్న పిరాయింపుల జంపింగ్‌ల కలమట వెంకటరమణ అంతకంటే మోసగాడని అన్నారు. మీ ప్రభుత్వ కాలంలో వంశధార రిజర్వాయర్ లబ్ధిదారుల భూములను తారుమారు చేసి వందల కోట్లు స్వాహా చేసిన ఘనత మీది, మీ ఫిరాయింపుల వెంకటరమణది. మాజీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుది, ఎంపి రామ్మోహన్‌నాయుడుది కాదా అని ప్రశ్నించారు. అసలు ఎంపి రామ్మోహన్‌నాయుడు ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, మెళియాపుట్టి పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు మాస్టర్, ఐదు మండలాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా అన్నా క్యాంటీన్‌కు రూ.10వేలు విరాళం

కోటబొమ్మాళి,ఆగస్టు 11 ప్రభాతవార్త



స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు మండలం దంత గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త మండవెల్లి మోహనరావు జన్మదినం సందర్భంగా క్యాంటీన్‌కు కావల్సిన సామాగ్రి నిమిత్తం 10వేల రూపాయలు విరాళం అందజేశారు. ముందుగా ఆవరణలో ఉన్న దివంగత ఎన్‌టిఆర్, ఎ న్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. మండవెల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లక్ష్మణరావు, కోరాడ చిన్న గోవిందరావు, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, నక్క కృష్ణారావు, సిమ్మ వెంకటరావు, ధర్మాన నాగరాజు, లాడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# మనిషి మనుగడకు మొక్క ఎంతో అవసరం



కోటబొమ్మాళి, ఆగస్టు 11 ప్రభాతవార్త

మనిషి జీవన మనుగడకు మొక్క ఎంతో అవసరమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వర రావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకట రావులు అన్నారు. శుక్రవారం స్థానిక శాటిలైట్ జీవితబీమా సంస్థ బ్రాంచ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఆవరణలో మొక్కలు నాటారు. మొక్క నాటడం ఎంత ప్రాధాన్యతతో దానిని పరిరక్షించడం కూడా అంత ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మాజీ సర్పంచ్ ఎస్.వినోద్,ఇఓపిఆర్‌డి పి.రాజారావు, బ్రాంచ్ మేనేజర్ ఎన్.వెంకటరావు, జూనియర్ సహాయకులు ఎల్.షన్ముఖరావు, క్లస్టర్ జెఇ జి.హరిప్రసాద్, ఏజెంట్లు పి.చంద్రశేఖర్, ఎల్.వి.రమణమూర్తి, చంద్రరావు, ముత్యాలు, తదితరులు ఉన్నారు.

# ప్రజల్లో దేశభక్తిని నింపాలి



కోటబొమ్మాళి,ఆగస్టు 11 ప్రభాతవార్త

ప్రజల్లో దేశభక్తిని నింపాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. నాభూమి నాదేశం నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాంతీయ పశువైద్యశాల ఆవరణలో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా జాతీయత, సమక్యైత భావాన్ని పది మందిలో స్ఫూర్తి కలిగించాలని స్వాతంత్ర్య సమరయోధులు, రక్షణరంగం కేంద్ర సాయుధ దళాలు, పోలీస్‌శాఖలో పని చేసి పదవీవిరమణ పొందిన వారికి దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబ సభ్యులకు గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సత్కరించాలని అన్నారు. జాతీయపతాకాన్ని ఎగురవేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మాజీ సర్పంచ్ ఎస్.వినోద్, బోయిన కృష్ణారావు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఇఓపిఆర్‌డి టి.రాజారావు, క్లస్టర్ జెఇ జి.హరిప్రసాద్, సాంకేతిక సహాయకులు గోపాలకృష్ణ, కుమార్, రమేష్‌తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన గొండు శంకర్



శ్రీకాకుళం, ఆగస్టు 11 ప్రభాతవార్త

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. వంశధార-నాగావళి అనుంధాన హైలెవల్ కాలువను, హిరమండలం వద్ద వంశధార ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం ఛలో ఢిల్లీ కార్యక్రమంపై చంద్రబాబునాయుడుకు శంకర్ వివరించారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# వైఎస్సార్ సీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన లోతుగెడ్డ



మెళియాపుట్టి, ఆగస్టు 11 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గంలో మెళియాపుట్టి మండలంలో ఇటీవల వైఎస్సార్‌సీపీ కార్యకర్త మరణించిన పిలక లచ్చయ్య కుటుంబాన్ని పాతపట్నం వైఎస్సార్‌సీపీ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నిద్రబంగి విజయ్‌రెడ్డి, రతన్‌రెడ్డి, మాదుగుల వెంకటేష్, చాపల నాయకులు పాడి వెంకటేష్, గండేటి చిన్నారావు, జడ్డేటి కృష్ణారావు, కురుమోజు జానకిరాం, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి రేగటి కన్నయ్య స్వామి, జిల్లా వ్యవసాయ సంఘ సలహా సభ్యులు కోయిలాపు సంజీవరావు, అగతముడి నాగేశ్వరరావు, కలమట తిరుపతిరావు, గంట్యాడ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలపై స్పందించడం లేదు

సారవకోట, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఆగస్టు 9 బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సారవకోటలో గిరిజన నాయకులు సభ ఏర్పాటుచేసి కొన్ని సమస్యలు గురించి తీర్మానాలుచేసి ప్రెస్ నోట్ ఇచ్చారు. వీరి ఆచార సాంస్కృతి సంప్రదాయాలు తప్పకుండా పాటించాలని వాటి వలనే గిరిజనులను గుర్తింపునిస్తాయన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఈ దినోత్సవం నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. సీతంపేట పీఓ ఈ విషయంపై గిరిజన నాయకులు చర్చించినా స్పందించలేదన్నారు. జెఎసి తీర్మానంలో బహిష్కరించారు. ఈ విషయంపై త్రి నియోజకవర్గం ఎమ్మెల్యేకు తెలియజేసినా స్పందించలేదన్నారు. శ్రీకాకుళం ఐటిడిఎ ఏర్పాటుచేయాలన్నారు. వీళ్లలో అన్ని యూనియన్లు ఒక్కటేనని సబ్‌ప్లాన్ మండలాలకు ట్రైకార్ యూనిట్లు అందలేదన్నారు. సంవత్సరానికి 12 వేల కోట్లు 5 సంవత్సరాలకు 60వేల కోట్లు ఢిల్లీ నుంచి వచ్చింది ఏమైందో తెలియదన్నారు. ఉమ్మడి పిఓ అయినందున గిరిజన సమస్యలపై సీతంపేట వెళ్లినా పరిష్కారం జరగలేదని ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కడ అవుట్ సోర్సింగ్ పోస్టులు కబంద హస్తాలలో నగిపిఓతుందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గిరిజనుల కోసం పట్టించుకోక రాజకీయ నాయకులు చెప్పుచేతుల్లో ఐఎఎస్ అధికారులు, ఇతర అధికారులు పని చేస్తున్నారని తీర్మానించారు. రాష్ట్ర గిరిజన ఐక్యవేదిక సభ్యులు జి.సోమేశ్వరరావు, జిల్లా నాయకులు శాంతారావు, మహిళా అధ్యక్షురాలు హేమలత, గౌరవ అధ్యక్షులు శ్రీరాములు ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎస్.నాగేశ్వరరావు, మండలస్థాయి నాయకులు, అధ్యక్షులు జె.రామారావు, బిదందాసి గిరిజనులు పాల్గొన్నారు. గిరిజనులపై బ్రిటిష్‌వారు చేసిన సంఘటనలపై నాగేశ్వరరావు (నందిగాం) 1784 నుంచి 1924 సంవత్సర వరకు పోరాడిన ఘట్టాలు సంఘటనలు గురించి వివరించారు.

# ఎంపీవీ విభాగంలో టీకెఎం రూమియన్ ఆవిష్కరణ

సరుబుజ్జిలి, ఆగస్టు 11 ప్రభాతవార్త

బిఎంపివి సెగ్మెంట్‌లోకి తాము నూతనంగా విడుదల చేసిన రూమియన్ నిలుస్తుందని టీకెఎం ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. టొయోటా కిర్లోస్కర్ మోటార్ రూమియన్ ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ విభిన్నమైన వినియోగదారు ప్రధాన్యతలు అనుగుణంగా పెట్రోల్ వేరియెంట్‌కు 20.51 కిమీ/లీటర్, దాని సిఎన్‌జీ వేరియంట్‌కు 26.11 కిమీ/కేజీ అద్భుతమైన ఇంధన సామర్థ్యాన్ని నిర్ధారిస్తుందన్నారు. మాన్యువల్ ఆటోమేటిక్ ఔత్సాహికులిరువురికీ అందుబాటులో ఉందని, పూర్తి సరికొత్త టయోటా రూమియన్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మృదువైన 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికతో సౌకర్యవంతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.

# కుంటిభద్రలో నాభూమి-నాదేశం కార్యక్రమంలో పాల్గొన్న లోతుగెడ్డ




కొత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామం హైస్కూల్ ప్రాం గణంలో శుక్రవారం నా భూమి-నా దేశం ప్రారంభోత్సవ కార్య క్రమంలో కొత్తూరు వైస్ ఎంపీపీ పాతపట్నం వైఎస్సార్ సీపీ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరియు ఎపి ముఖ్యమంత్రి పిలుపు మేరకు దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలను సన్మానించి వారి యొక్క వీరోచితమైన జ్ఞాపకాలను స్మరించుకోవాలని ప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రతి ఒక్క పౌరులు దేశభక్తి కలిగి ఉండాలని అలాగే మన ముఖ్యమంత్రి పిలుపు మేరకు ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడాలని లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు అన్నారు. అనంతరం పాతపట్నం వైఎస్సార్‌సీపీ నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు చేతుల మీదుగా మొక్కలు నాటిన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే నాడునేడు పనుల నాణ్యత ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్‌కుమార్, ఎంపీటీసీ ప్రతినిధి అగతముడి నాగేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ అగతముడి రమేష్, ఎపిఓ ప్రేమలత, స్కూల్ హెచ్ఎం కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగడి కన్నయ్యస్వామి, చల్ల ధర్మారావు, కలిగాం సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు పడాల వెంకటకృష్ణ, కూన అర్జున, పళ్ల రామకృష్ణ, గ్రామపెద్దలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

**పురపరిపాలన శాఖ**
**పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం**
**టెండరు నోటీసు**

రేఖా నం. 382/2023/E1/ BOQ No.865, 866 (1st Call) తే 12/08/2023 దీ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో పురపాలక సంఘ సాధారణ నిధులతో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 2 అంచనా విలువ సుమారు రూ.61.04 లక్షలు

| | | |
|---|---|---|
| Bid Document Down load start Date & Time- | 12.08.2023 | 11.00 AM |
| Bid Document Down load End Date & Time- | 28.08.2023 | 03.00 PM |
| Bid Submission Closing Date & Time- | 28.08.2023 | 03.30 PM |
| Bid Document Open Date & Time- | 28.08.2023 | 04.30 PM |

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో https://tender.apeprocurement.gov.in

సం/- నాగేంద్రకుమార్. టి, కమీషనరు,
పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

12-8Pg10exHNWMJQE:Layout 1 1/1/02 6:39 AM Page 1



# నేడు ఫ్లోరిడాలో విండీస్ వర్సెస్ భారత్



## టి20 సిరీస్ సమంచేయాలని టీమిండియా తహతహ!

**ఫ్లోరిడా:** వెస్టిండీస్‌తో ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా చివరి రెండుమ్యాచ్‌లకోసం అగ్రరాజ్యం అమెరికాకు చేరిన టీమిండియా మరో ఆసక్తికర పోటీకి సిద్ధం అయింది. శనివారం ఫ్లోరిడా వేదికగా జరిగే నాలుగో టి20లో వెస్టిండీస్‌తో పోటీ పడుతోంది. రెండు వరుస పరాజయాలతర్వాత మూడోసారి విజయం అందుకున్న టీమిఇండియా అదేజోరులో మరో గెలుపును సాధించి సిరీస్‌ను సమంచేయాలనిచూస్తోంది. నాలుగో టి20లోనే విజయం సాధించి మరోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకోవాలని భావిస్తోంది. ఇపుడు నాలుగో టి20 ఇరుజట్లకు కీలకం అయింది. మూడో టి20లో ఒకే మార్పుతో బరిలోకి దిగిన టీమిండియా నాలుగో టి20లోనూ మార్పులు చేస్తుందని అంచనా.

ఓపెనర్ శుభ్‌మన్‌గిల్‌పై వేటువేసి ఇషాన్‌కిషన్‌ను జట్టులోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. మూడో టి20లో తొలి అవకాశాన్ని అందుకున్న యశస్విజైస్వాల్ తీవ్రంగా నిరాశపరిచినా మరో అవకాశం ఇస్తారు. ఓపెనర్లు లెఫ్ట్ హ్యాండర్లు అయితే శుభ్‌మన్‌గిల్ తుదిజట్టులో ఉంటాడు. లదంటే సూర్యనోపెనర్‌గా పంపిస్తారు. బౌలింగ్ విభాగంలో పిచ్ కండిషన్స్ బట్టి యుజ్వేంద్రచాహల్‌ను తీసుకుంటారు. స్పిన్‌కు అనుకూలంగా లేకుండా చాహల్‌స్థానంలో ఉమ్రాన్ మాలిక్, ఆవేశ్‌ఖాన్‌లో ఒకరికి ఛాన్స్ వస్తుంది. సూర్యకుమార్, తిలక్ వర్మలు మంచి ఫామ్‌లో ఉండగా హార్థిక్ పాండ్యా, సంజుశాంసన్, అక్షర్‌పటేల్‌లు సత్తా చాటాల్సి ఉంది. ముకేష్‌కుమార్, అర్షదీప్‌సింగ్‌నుకూడా కొనసాగిస్తారు. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలయితే సిరీస్ అవకాశాలు గల్లంతవ్వనున్నాయి. ఇప్పటికే యువ ఆటగాళ్లప్రదర్శనపై విమర్శలు పెరిగాయి. తుదిజట్టులో ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, హార్థిక్ పాండ్యా, సంజుశాంసన్, అక్షర్ పటేల్; కుల్దీప్‌యాదవ్, ముకేశ్‌కుమార్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారని ఫ్యాన్స్ అంచనా.



## జట్టులో లేకపోవడంపై షాక్ అయ్యా! టీమిండియా క్రికెటర్ శిఖర్‌ధావన్

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడల్లో పాల్గొంటున్న జట్టుకు తొలుత శిఖర్‌ధావన్‌నే కెప్టెన్‌గా నియమిస్తారని అంచనాలు జోరుగా సాగాయి. అయితే రుతురాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా నియమించిన సెలక్షన్‌కమిటీ శిఖర్‌ధావన్‌ను పూర్తిగా విస్మరించింది. సెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వవరకూ చైనాలోని హాంగ్జౌ నగరంలో ఆసియా క్రీడలు జరుగుతాయి. గతంలో పలుసార్లు భారత ప్రధానజట్టు విదేశాల్లో ఉన్నపుడు యంగ్‌క్రికెటర్లతో ఉన్న ద్వితీయ జట్టును ముందుండి నడిపించాడు ధావన్. ప్రస్తుతం టీమిండియా వన్డే వరల్డ్‌కోసం ఎంపికచేసే జట్టుకు ఎంపికచేసే ఆటగాళ్ల జాబితాలోలేని శిఖర్‌ధావన్‌ను ఏసియన్‌గేమ్స్‌కు కెప్టెన్‌గా నియమిస్తారని భావించారు. కానీ కెప్టెన్సీ మాట అటుంచి అసలు జట్టులోకే తీసుకోలేదు. 37 ఏళ్ల శిఖర్‌ధావన్ తొలిసారి స్పందిస్తూ తనను ఎంపికచేయకపోవడం పట్ల విస్తుపోయానని అన్నారు. లిస్టులో తనపేరు లేకపోవడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానని అన్నాడు.

చైనా గేమ్స్‌కు నాపేరు లేకపోవడం చూసి షాక్ అయ్యా. కానీ సెలెక్టర్లు భిన్నమైన ఆలోచనతో ఈనిర్ణయం తీసుకున్నట్లు భావించానన్నాడు. సెలెక్టర్ల నిర్ణయాన్ని గౌరవించాలని, రుతురాజ్‌ను ఎంపికచేసినందుకు సంతోషంగా ఉందని ధావన్ అన్నాడు. గతంలో రోహిత్‌శర్మతో కలిసి శిఖర్‌ధావన్ఎన్నోసార్లు జట్టుకు శుభారంభం అందించాడు. కొన్నేళ్లపాటు ఈ జోడి అద్భుతంగా రాణించింది. అయితే ఫామ్ కోల్పోవడం శుభ్‌మన్‌గిల్ వంటి కుర్రాళ్లరాకతో ధావన్‌కు అవకాశాలు తగ్గిపోయాయి. అయినా అప్పుడప్పుడూ ద్వితీయ శ్రేణి జట్టుకు నాయకత్వబాధ్యతలు నిర్వహించాడు. ఇపుడు ధావన్ మళ్లీ జాతీయ జట్టుకు ఎంపికవుతాడా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.



## భవిష్యత్తులో ఉమ్రాన్ భారత్ క్రికెట్‌ను శాసిస్తాడు!

### సన్‌రైజర్స్ మాజీ హెడ్‌కోచ్ బ్రియాన్ లారా

**ముంబయి:** టీమిండియా యువపేసర్ కశ్మీర్ సెన్సేషన్ ఉమ్రాన్ మాలిక్‌పై వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా ప్రశంసలు కురిపించాడు. సమీపభవిష్యత్తులో ఉమ్రాన్ భారత క్రికెట్‌ను ఏలుతాడని జోస్యం చెప్పాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్‌కోచ్,మ ఎంటార్‌గా ఉమ్రాన్ మాలిక్ ఆటను దగ్గరనుంచి చూసిన లారా ఆతనిపై ప్రశంసలు జల్లు కురిపించాడు. ఐపిఎల్ వైఫల్యంతోబ్రియాన్ లారా హెడ్‌కోచ్ బాధ్యతలనుంచి తప్పుకున్నాడు. ఆతనిస్థానంలో కివీస్ వెటరన్ డేనియల్ వెటోరిని నియమించుకుంది. ప్రస్తుతం వెస్టిండీస్‌పర్యటనలో ఉన్న టీమిండబియాలో మూడు టి20ల్లోను కూడా ఉమ్రాన్‌కు చోటు దక్కలేదు. తాజాగా బ్రియాన్ లారా మాట్లాడుతూ ఉమ్రాన్‌కు మంచి భవిష్యత్తు ఉన్నదని ఆతడు పేస్‌నుమాత్రమే నమ్ముకోకుండా బౌలింగ్‌లో వేరియేషన్స్ నేర్చుకోవాలన్నాడు. టీమిండియాలో మాలిక్ సెన్సేషనల్ బౌలర్ అన్నాడు. అయితే ఆతడిపేస్‌బౌలింగ్ బ్యాటర్లను ఇబ్బందిపెట్టడంలేదని గ్రహించాలని సూచించాడు. కొన్ని ట్రిక్స్‌నేర్చుకెఓవాలని, వసీం అక్రమ్, మాల్కొలమ్ మార్షల్; మిచెల్ హోల్డింగ్ లాంటి దిగ్గజాలు పేస్‌తోపాటు కొన్ని ట్రిక్స్‌తో బ్యాటర్లను ఇబ్బందిపెట్టేవారు. అలాంటిమెళుకువలు మాలిక్ అందిపుచ్చుకోవాలనిసూచించాడు.

## రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు మరోసారి వాయిదా



**న్యూఢిల్లీ:** భారత రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. పంజాబ్ హరియానా హైకోర్టు వాటిని తాత్కాలికంగా నిలిపివేసింది. వాస్తవంగా శనివారం ఈ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌ప్రకారం మొదట జులై ఆరునుంచి జులై 11మధ్య ఎన్నికలు జరగాలి. తర్వాత ఆగస్టు 12న జరుగుతాయనిప్రకటించారు. తాజాగా హైకోర్టు ఉత్తర్వులతో మరోసారి ఆప్రక్రియ వాయిదాపడింది. సమాఖ్య మాజీ అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌పై కొద్దినెలలక్రితం దేశ అగ్రశ్రేణి మహిళా రెజ్లర్లు లైంగిక ఆరోపణలుచేసిన సంగతి తెలిసిందే. ఆ ఆరోపణలనేపథ్యంలో భారత సమాఖ్య ప్యానెల్‌ను ఒలింపిక్ అసోసియేషన్ రద్దుచేసింది. కార్యవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఐఓఏ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం అయింది. లైంగిక ఆరోపణలపై ప్రస్తుతంబ్రిజ్‌భూషణ్ విచారణ ఎదుర్కొంటున్నారు. తన కుటుంబంనుంచి ఎవ్వరూ ఈఎన్నికల్లో పోటీచేయరని తెలిపాడు.కానీ ఎంపి మద్దతుదారులు 18 మంది నామినేషన్లు వేసారు. తన అనుచరులద్వారా సమాఖ్యను నియంత్రించేందుకు కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అలాగేతనగ్రూపునకు 25 రాష్ట్ర సంఘాల మద్దతు ఉందని ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే.

## బంగ్లా టీమ్ కెప్టెన్‌గా షకీబ్ అల్‌హాసన్

**ఢాకా:** బంగ్లాదేశ్ వన్డే కెప్టెన్సీ నుంచి జట్టు స్టార్ ఆటగాడు తమీమ్ ఇక్బాల్‌తప్పుకున్న సంగతి తెలిసిందేజ. ఈ క్రమంలో త్వరలో జరిగే ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌లో బంగ్లాజట్టు సారధిగా స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్‌హసన్ వ్యవహరిస్తాడు. బంగ్లాదేశ్‌క్రికెట్‌బోర్డు అధికారికంగాప్రకటించింది. ఈ రెండుమెగా ఈవెంట్లకు 17 మంది సభ్యులతోకూడిన జట్టును సెలక్షన్ కమిటీ ఎంపికచేసిందని బంగ్లా బోర్డు ఛైర్మన్‌నజ్ముల్ హసన్ తెలిపారు. ఆసియాకప్, ప్రపంచకప్‌లో మాజట్టు కెప్టెన్‌గా షకీబ్‌ను నియమించామని, 12న ఈ రెండు ఈవెంట్లకు జట్టునుప్రకటిస్తామన్నాడు. షకీబ్‌ప్రస్తుతం టి20ల్లో బంగ్లాజట్టుకు సారధిగా ఉన్నాడు. అంతకుముందు 2011లో కూడా భారత్‌లోజరిగిన వన్డేప్రపంచకప్‌లో బంగ్లా కెప్టెన్‌గా షకీబ్ వ్యవహరించాడు. ఇక ఆసియాకప్ 2023లో బంగ్లాదేశ్ తమ తొలిమ్యాచ్‌లో ఈనెల 31న శ్రీలంకతో తలపడుతుంది. అక్టోబరు ఏడున ఆఫ్ఘనిస్థాన్‌తో తమ వరల్డ్‌కప్‌ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది.



## కోహ్లీ ఇన్‌స్టాలో ఒక్కపోస్టుకు రూ.11కోట్లు!

**ముంబయి:** ఆటలోనే కాదు వ్యాపారంలోనూ కోహ్లీ దిట్ట అని ఎప్పుడో రుజువుచేసుకున్నాడు. ఫ్యాన్ ఫాలోయింగ్‌లోకూడా ఎక్కువే. కోహ్లీకి ఎవ్వరికీ లేనంతగా ఫ్యాన్స్ ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆతడు ఒక్క పోస్టుకు వసూలుచేసే మొత్తం కొందరు క్రికెటర్ల వార్షిక ఆదాయం కంటే ఎక్కువే. హ్యాపర్ హెచ్‌క్యూ జాబితా గణాంకాలప్రకారంచూస్తే ఇన్‌స్టాలో అత్యధిక మొత్తం ఛార్జి వసూలుచేసే తొలి 20 పేర్లలో కోహ్లీ 14వ స్థానంలో ఉన్నాడు. కోహ్లీ సింగిల్ స్పాన్సర్డ్ పోస్టుకు రూ.11 కోట్లు తీసుకుంటాడు. ఆతడికి 25.5 కోట్లమంది ఫాలోవర్లు ఉన్నారు. ఈ 20 మంది జాబితాలో భారత్‌నుంచి ఆతడొక్కడే స్థానం దక్కించుకోవడం విశేషం. ప్రియాంక చోప్రా ఈ జాబితాలో 29వ స్థానంలో ఉంది. ఆమె ఒక పోస్టుకు రూ.4.4 కోట్లు వసూలుచేస్తోంది. అందరికంటే ఎక్కువగాక్రిస్టియానో రొనాల్డో 32.34 లక్షలడాలర్లు ఒక్కోపోస్టుకు వసూలుచేస్తాడు. ఆ తర్వాత లియోనల్ మెస్సీ 25.97 లక్షలు ఛార్జిచేస్తాడు. సెలినీ గోమెజ్ 22.58 లక్షలు, కైల్‌జెన్నర్ 23.86 లక్షలు చొప్పున వసూలుచేస్తున్నారు. సెలబ్రిటీ డ్వేయల్ జాన్సన్ 23.26 లక్షలు వసూలుచేస్తారు. విరాట్‌కోహ్లీ ఆసియా ప్రాంతంనుంచి 13.84 లక్షల డాలర్లు వసూలుచేస్తాడని తేలింది. హూపర్ హెచ్‌క్యూ సహవ్యవస్థాపకుడుమైక్‌బాండర్ స్పందిస్తూసూపర్‌స్టార్లు ఇన్‌స్టానుంచి రాబడులుచూస్తే ఆశ్చర్యంగా ఉందన్నాడు.

# జనాభా పెరుగుదల ఆందోళనకరం: నారాయణ మూర్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రజాస్వామ్యంపై ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతోపాటు జనాభా పెరుగుదల పట్ల ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. కోల్‌కతాలోని టెక్నో ఇండియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు. ప్రతి పౌరుడు తన విశ్వాస్వాలను పాటించే స్వేచ్ఛను కలిగి ఉండడం, ఇతరులపై ఆ విశ్వాసాలను రుద్దకుండా ఉండే బహుళత్వ వాతావరణంలో ప్రజాస్వామ్యం ఉత్తమంగా ఉంటుందని నారాయణ మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యం గురించి అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డీ రూజ్‌వెల్ట్ చెప్పిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. 'నిజమైన ప్రజాస్వామ్యానికి నాలుగు స్వేచ్ఛలు, భావప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాలపై స్వేచ్ఛ, భయం నుంచి స్వేచ్ఛ, కోరిక నుంచి స్వేచ్ఛ' అని రూజ్‌వెల్ట్ చెప్పారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తికితన అభిప్రాయాన్ని బాధ్యతగా, మర్యాద పూర్వకంగా, నిర్భయంగా వ్యక్తీకరించే స్వేచ్ఛ ఉంటుందన్నారు. అలాగే మెరుగైన జీవితాన్ని కోరుకునే స్వేచ్ఛ కూడా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంలోనే భారత దేశ జనాభా గురించి ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జనాభా నియంత్రణకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. జనాభా పెరుగుదల రేటును తగ్గించడం అత్యంత అవసరంఅన్నారు. అయితే కొన్ని ప్రాంతాలు జనాభా నియంత్రణలో మంచి పురోగతి సాధించినప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం ఈ అంశం పట్ల శ్రద్ధ వహించడం లేదని పేర్కొన్నారు.



## దివాలా దిశగా 'కంట్రీ గార్డెన్'

**చైనా, ఆగస్టు 11:** చైనాలో స్థిరాస్తి రంగం ఏమాత్రం కోలుకోలేదు. ఇప్పటికే ఆ దేశ దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థ 'ఎవర్‌గ్రాండే' దాదాపు రూ.6 లక్షల కోట్లకు పైగా నష్టాలను ప్రకటించగా, తాజాగా మరో దిగ్గజ ప్రాపర్టీ డెవలపర్ 'కంట్రీ గార్డెన్' తొలి ఆరు నెలల్లో 7.6 బిలియన్ డాలర్లు అంటే రూ.57వేల కోట్లు నష్టాన్ని చూడవచ్చని ప్రకటించింది. చైనాలో అంతర్గతంగా వేళ్లూనుకొన్న ఆర్థిక కష్టాలను కంట్రీ గార్డెన్ పరిస్థితి చెబుతోంది. ఈ వార్త బయటకు వచ్చిన వెంటనే హాంకాంగ్ మార్కెట్లో కంట్రీ గార్డన్ షేర్ల ధరలు 10శాతం పతనం అయ్యాయి. వాస్తవానికి ఈ జూన్ 30తో ముగిసిన తొలి ఆరునెలల కాలానికి నష్టం రాగా, గతేడాది ఇదే కాలంలో సంస్థ 265 మిలియన్ డాలర్ల లాభంలో ఉంది. ఈ నేపథ్యంలో కంపెనీని నష్టాల భారీ నుంచి బయటపడేయడానికి చైర్మన్ యాంగ్ హుయాన్ నేతృత్వంలో ఓ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించిందిద. మరోవైపు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఈ సంస్థ రేటింగ్‌ను తగ్గించింది. నగదు కోసం కంట్రీ గార్డెన్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొంది. ఈ సంస్థ డాలర్ బాండ్ల చెల్లింపుల్లో కూడా సమస్యలను ఎదుర్కొంటోంది. గతేడాది చివరి నాటికి దాదాపు 199 బిలియన్ డాలర్ల రుణ భారం ఉంది. ఈ సంస్థ చైనాలోని చిన్న పట్టణాల్లో దాదాపు 3వేల హౌసింగ్ ప్రాజెక్టుల్లో పని చేస్తోంది. దీని కింద 70వేల మంది ఉద్యోగులు ఉన్నారు. చైనాలో ప్రతి ద్రవ్యోల్బణం కారణంగా తాజాగా ధరల పత నం కొనసాగుతోందని ఇటీవల ప్రకటించిన సమయంలో ఈ ఫలితాలు వెలువడడం విశేషం. ఆ దేశంలో ఎగుమతులు గణనీయంగా పడిపోవడంతో నిరుద్యోగం రికార్డుస్థాయికి చేరింది.




## హెచ్‌సిఎల్‌కు బిలియన్ డాలర్ల డీల్

**ముంబై, ఆగస్టు 11:** ప్రస్తుతం టెక్ కంపెనీలు ప్రాజెక్టులు మందగించడంతో ఇబ్బందులు పడుతున్నాయి. ఎక్కువ శాతం చిన్న ప్రాజెక్టులురావడంతో ఇటీవల ఆదాయాలు, మార్జిన్లపై ఒత్తిడి పెరిగిన విషయం విదితమే. దీంతో లాభాల్లో కూడా మందగిస్తున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అతిపెద్ద డీల్ సొంతం చేసుకుంది. తన గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కస్టమర్లకు మేనేజ్ నెట్‌వర్క్ సేవలను అందించడం కోసం వెరిజోన్ బిజినెస్‌తో 2.1 బిలియన్ డాలర్ల ఒప్పందంపై సంతకం చేసినట్లు ప్రకటించింది. దేశంలో మూడో అతిపెద్ద ఐటి సేవల కంపెనీగా ఉన్న దిగ్గజం ప్రకటన తర్వాత షేర్లు భారీగా లాభపడ్డాయి. కొత్త ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ మొత్తం వ్యాపార డీల్స్ విలువ 1.56 బిలియన్ డాలర్లుగా నమోదు చేసింది. ఇది గతంలో కంటే తక్కువని కంపెనీ వెల్లడించింది. ఒప్పందం నవంబరు 2023 నుంచి ప్రారంభమయ్యే తదుపరి ఆరు సంవత్సరాల్లో సానుకూల రాబడి ప్రభావాన్ని కలిగి ఉంటుందని ఆశిస్తున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు డీల్ గురించి వెల్లడించింది. ఈ సహకారం కింద వెరిజోన్ నెట్‌వర్కింగ్ పవర్, సొల్యూషనింగ్ అండ్ స్కేల్, ఎంటర్‌ప్రైజ్ కస్టమర్ల కోసం పెద్ద స్థాయి వైర్‌లైన్ సర్వీస్ డెలివరీని అందించడానికి హెచ్‌సిఎల్ టెక్ మేనేజ్డ్ సర్వీస్ సామర్థ్యాలను కలిపి ఉంటాయి. దీనిని మొత్తంగా వెరిజోన్ సంస్థ నాయకత్వం వహిస్తుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సంస్థ షేరు ఎన్‌ఎస్‌ఇలో 3.76శాతం పెరిగి 1,177 రూపాయల వద్ద కొనసాగింది.




## వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. నగదు లభ్యతను తగ్గించేందుకు ఆర్‌బిఐ ఇంక్రిమెంటల్ సిఆర్ఆర్‌ను 10 శాతానికి చేర్చడం, ద్రవ్యోల్బణ అంచనాలు పెంచడం వంటి చర్యలు నష్టానికి కారణమయ్యాయి. ప్రధానంగా ఫైనాన్షియల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణం మళ్లీ పెరగడంతో శుక్రవారం ఆసియా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. మళ్లీ ఈ వారాంతంలో మార్కెట్ సూచీలు నష్టపోయాయి. ఉదయం 65,727.80 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 65,274.61 కనిష్టాన్ని చేరిన సూచీ, చివరికి 365.53 పాయింట్లు క్షీణించి 65,322.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 114.80 పాయింట్లు కోల్పోయి 19,428.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.87గా ఉంది. సెన్సెక్స్ 30లో 9 షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు క్షీణించాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, రిలయన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. తొలి త్రైమాసిక ఫలితాల్లో రూ.9.,544 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన నేపథ్యంలో ఎల్ఐసి షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. ఉదయం ఓ దశలో 6శాతం మేర లాభపడిన షేర్లు, చివరికి 2.85శాతం పెరిగి రూ.660 వద్ద ముగిశాయి. అపోలో హాస్పిటల్స్ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 47శాతం క్షీణించి రూ.167 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.317 కోట్లు ప్రకటించడం విశేషం. ఆదాయం 16శాతం మేర వృద్ధి చెంది 4,418 కోట్లుగా నమోదైంది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో అపోలో హాస్పిటల్స్ షేర్లు బిఎస్ఇలో 0.32 శాతం పడిపోయి రూ.4,905.05 వద్ద నిలిచాయి. పిఎస్‌యూ బ్యాంకు షేర్లు రాణించగా, ఫార్మా, ఎఫ్ఎంసిజి బ్యాంకు, ఆటో, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల సూచీలు క్షీణించాయి.




## మూడేళ్ల తర్వాత హానర్ రీ ఎంట్రీ..



**చైనా, ఆగస్టు 11:** చైనాకు చెందిన మొబైల్ కంపెనీ హానర్ గురించి టెక్ ప్రియులకు సుపరితమే. హువావే అనుబంధ సంస్థగా హానర్ బ్రాండ్‌పై ఎన్నో ఫోన్లను గతంలో ఈ సంస్థ తీసుకొచ్చింది. కానీ దాదాపు మూడేళ్లుగా ఆ కంపెనీ ఒక్క స్మార్ట్‌ఫోన్‌నూ దేశంలో లాంచ్ చేయలేదు. అలాంటి కంపెనీ ఇప్పుడు రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. త్వరలోనే ఓ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఆ కంపెనీ ఓ పోస్ట్ పెట్టింది. 'హెలో ఇండియా' అంటూ ఓ పోస్టర్‌ను తాజాగా సామాజిక మాధ్యమాల్లోఉంచింది. ఈ పోస్ట్‌ను రియల్‌మీ మాజీ సిఇఒ మాధవ్ సేత్ రీట్వీట్ చేయడం విశేషం. జూన్‌లో రియల్‌మీని మాధవ్ సేత్ వీడారు. ఆ తర్వాత హానర్‌లో కీలక బాధ్యతలు చేపట్టారంటూ వార్తలు వచ్చినప్పటికీ, వాటిని ఎవరూ ధ్రువీకరించలేదు. తాజాగా హానర్ పోస్ట్‌ను రీట్వీట్‌చేయడం ద్వారా ఆ వార్తలకు బలం చేకూరింది. హానర్‌ఇండియాను ఆయనే ముందుండి నడిపించబోతున్నారని స్పష్టమైంది. త్వరలో మరిన్ని అప్‌డేట్స్ రాబోతు న్నాయంటూ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. చైనాలో ఈ యేడాది హానర్ 90 సిరీస్‌లో ఫోన్లను విడుదల చేసింది. హానర్ 90, 90ప్రో మోడళ్లను విడుదల చేసింది.

## కరూర్ వైశ్యా బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, ఆగస్టు 11:** ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంకు రుణ గ్రహీతలకు షాక్ఇచ్చింది. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను యధాతథంగా ఉంచినప్పటికీ, కరూర్ వైశ్యా బ్యాంకు తన కీలక బెంచ్‌మార్క్ లెండింగ్ రేటును 0.15 శాతం పెంచి 7.75శాతానికి చేర్చింది. పెంచిన రేట్లు ఆగస్టు 14 నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్‌లో రేటు, రెపో లింక్డ్ లెండింగ్ రేటును 9.60శాతం నుంచి 9.75శాతానికి సవరించింది. కరూర్ వైశ్యా బ్యాంకు తాజా నిర్ణయంతో రుణాలు తీసుకున్న వారికి ఇఎంఐలు భారం కానున్నాయి. వడ్డీరేట్లలో పారదర్శకత కోసం 2016లో ఆర్‌బిఐ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును ప్రామాణికంగా నిర్ణయించింది. బ్యాంకులు డిపాజిట్ల కోసం చేసిన వ్యయం ఆధారంగా ఈ ఎంసిఎల్ఆర్‌ను నిర్ణయిస్తాయి. ఒక రోజు నుంచి మూడేళ్ల వ్యవధికి ఈ వడ్డీరేటును నిర్ణయిస్తుంటాయి.




## ట్రూకాలర్‌కు కొత్త ఫీచర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కాలర్ ఐడెంటిఫికేషన్ యాప్ ట్రూ కాలర్ మరో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ట్రూకాలర్ అసిస్టెంట్ పేరుతో తీసుకొచ్చిన ఈ ఫీచర్ కృత్రిమ మేధ, క్లౌడ్ ఆధారిత సాంకేతికత సాయంతో పనిచేస్తుంది. యూజర్లు అందుబాటులో లేనప్పుడు వారికి బదులుగా ఏఐ అసిస్టెంట్ ఫోన్‌కాల్స్ మాట్లాడుతుంది. హిందీ, ఆంగ్ల భాషలతో పాటు ఈ రెండు భాషలు కలిపి మాట్లాడే వారి కోసం 'హింగ్లీష్'లో కూడా అందుబాటులో ఉన్నట్లు ట్రూకాలర్ తెలిపింది. భవిష్యత్తులో అన్ని భారతీయ భాషల్లో ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని కంపెనీ వెల్లడించింది. స్మార్ట్‌ఫోన్‌లలో ఇంటరాక్టివ్ ఆన్సరింగ్ మెషీన్‌లా ఇది పనిచేస్తుంది. ట్రూకాలర్ అసిస్టెంట్ ఎనేబుల్ చేసిన తర్వాత ఏఐ మాట్లాడే ఫోన్స్‌కాల్స్‌కు సంబంధించిన టెక్ట్స్‌ను యూజర్ యాప్‌లో చూడొచ్చు. దీని వల్ల స్పామ్ కాల్స్‌ను ఆన్సర్ చేయాల్సిన అవసరం ఉందని కంపెనీ చెబుతోంది. అలాగే ఏఐ కాల్ లిఫ్ట్‌చేసిన తర్వాత అది ముఖ్యమైనదని యూజర్‌భావిస్తే, మధ్యలో మాట్లాడొచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.